Published from Vijayawada PRGI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.
వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపశకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

విజయవాడ Vijayawada

సంపుటి:14 | సంచిక:182 | సోమవారం | నవంబరు 24, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

Vol.No.14 | Issue No.182 | Monday | 24, November 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages:12 | Rs 3\-

published from Vijayawada, Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at AndhraPradesh & Telangana



## భద్రతా మండలి సంస్కరణలు ఇకపై ఆప్షన్ కాదు అవసరం

### IBSA నేతల శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ

**- దక్షిణాఫ్రికా అధ్యక్షుడితో సమావేశమైన ప్రధాని నరేంద్ర మోదీ**

జోహన్నెస్‌బర్గ్:ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సంస్కరణలు ఇకపై ఒక ఎంపిక కాదని అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన భారత్-బ్రెజిల్-దక్షిణాఫ్రికా-IBSA నేతల శిఖరాగ్ర సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రపంచం విచ్ఛిన్నమై విభజనలతో కనిపిస్తున్న ఈ సమయంలో ఐక్యత, సహకారం, మానవత్వం అనే సందేశాన్ని IBSA అందించగలదని మోదీ చెప్పారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా, బ్రెజిల్ అధ్యక్షుడు లూలా-డ-సిల్వాలకు ఈ సమావేశంలో పలు ప్రతిపాదనలు చేశారు.

మిగతా 2లో..



## దైవం మానుష రూపేణ అన్నట్టుగా సత్యసాయి సేవలందించారు

●సత్యసాయి బాబా స్థాపించిన ట్రస్ట్‌తో సేవలకు రూపం
●భారతీయుల మూలం... వసుధైక కుటుంబం దాన్ని నిలబెట్టుకుందాం
●సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
●వేడుకలకు హాజరైన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, మంత్రి నారా లోకేష్, పలువురు ప్రముఖులు

ప్రజాభూమిప్రతినిధి,పుట్టపర్తి :-
సమాజ సేవ, సమస్యకు పరిష్కారం, ఆధ్యాత్మిక భావన, ప్రశాంత జీవనం, ముక్తిమార్గంతో కోట్ల మంది జీవితాలను శ్రీ సత్యసాయి బాబా ప్రభావితం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 86 ఏళ్ల పాటు ఈ పవిత్ర నేలపై తన జీవన ప్రయాణాన్ని సాగించి ఆయన సిద్ధాంతాన్ని ప్రపంచానికి అందించి జ్ఞానాన్ని బోధించి సన్మార్గం చూపించారని తెలిపారు. సత్యసాయి బాబా జయంతిని పురస్కరించుకుని ఆదివారం పుట్టపర్తిలో శతజయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో కలిసి సత్యసాయి మహా సమాధిని దర్శిం చు కున్నారు. అనంతరం ఉత్సవాల్లో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సంద ర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ....'1926 నవంబర్ 23వ తేదీన భగవాన్ శ్రీ సత్యసాయి ఈ పుణ్యభూమిలో ఒకలక్ష్యం కోసం అవతరించారు. 8 ఏళ్ల వయసు నుంచే ప్రార్థనలు, కీర్తనలు, భజనలతో దైవ చింతన కలిగిన వ్యక్తిగా వ్యవహరించేవారు. 14 ఏళ్ల వయసులోనే సత్యనారాయణరాజుగా ఉన్న పూర్వపు నామాన్ని వదలుకుని సత్యసాయిగా సాక్షాత్కరించారు. దేవుళ్లు ఎక్కడో ఒకచోట అవతరిస్తారు.

మిగతా 2లో..



## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన మంత్రి కందుల దుర్గేష్

**సేవకు ప్రతిరూపంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను అభివర్ణించిన మంత్రి కందుల దుర్గేష్**

2లో

## భారత్ ఒక హిందూ దేశం



దండయాత్రల రోజులు పోయాయి
రామాలయంపై జెండా ఎగిరింది
భౌతిక సంపద పెరిగినా సమాజంలో నైతికత లోపించింది
సమస్యలకు భగవద్గీతలోనే పరిష్కారం ఉంది
యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ హాజరు

ఆర్ఎస్ ఎస్ చీఫ్ మోహన్ భగవత్



## అంధ మహిళల టీ20 వరల్డ్ కప్ విజేతగా నిలిచిన భారత్

### చరిత్ర సృష్టించిన భారత అంధ మహిళల జట్టు

కొలంబో:భారత అంధ మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. టీమ్ఇండియా జట్టు తొలి టీ20 వరల్డ్‌కప్ ఛాంపియన్‌గా నిలిచింది. ఆదివారం జరిగిన ఫైనల్‌లో నేపాల్‌ను ఢీ కొట్టిన భారత మహిళల జట్టు ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 115 పరుగుల లక్ష్యాన్ని టీమ్ండియా 12 ఓవర్లలోనే మూడే వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఫూలా సరెన్ (44 పరుగులు, 27 బంతుల్లో) అదరగొట్టింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన నేపాల్ మహిళల జట్టు 5 వికెట్ల నష్టానికి 114 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని భారత్ సునాయసంగానే ఛేదించిట ఛాంపియన్‌గా నిలిచింది. కాగా, ఈ టోర్నమెంట్‌ను తొలిసారి నిర్వహించారు. ఇందులో భారత్‌తోపాటు పాకిస్థాన్, శ్రీలంక, ఆస్ట్రేలియా, యూఏఈ జట్లు పాల్గొన్నాయి.



## ఆదివారం దుర్గ గుడికి పోటెత్తిన భక్తులు

భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసిన దుర్గగుడి ఈవో శీనా నాయక్

2

## టీమిండియా అంధుల మహిళల జట్టుకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు

తొలి అంధ మహిళల టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు
చారిత్రక విజయంపై అభినందనలు తెలిపిన నారా లోకేశ్
భారత క్రీడాకారిణుల ధైర్యం, పట్టుదలను కొనియాడిన మంత్రి
పోరాటపటిమ చూపిన నేపాల్ జట్టుకు కూడా ప్రశంసలు





బాబూ..ఈ18 నెలల పాలనలో రైతుల కోసం ఎప్పుడు నిలబడ్డారు?
వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆగ్రహం

## డైవర్షన్ పబ్లిసిటీ స్టంటే.. "రైతన్నా.. మీకోసం"

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:
రైతుల కష్టాలు, బాధలు కనిపించనీయకుండా, దీనిమీద చర్చజరగకుండా వాటికి ముసుగు వేసి చంద్రబాబు చేస్తున్న డైవర్షన్ పబ్లిసిటీ స్టంటే.. "రైతన్నా.. మీకోసం'' అంటూ వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఈ 18 నెలల కాలంలో రైతులకోసం ఎప్పుడు నిలబడ్డారు?ఎక్కడ నిలబడ్డారని ఆయన సూటిగా ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వ తీరును ఎండగడుతూ వైయస్ జగన్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు.
జగన్ మాట్లాడుతూ..చంద్రబాబు గారూ... రికార్డు స్థాయిలో పంటల ధరలు దారుణంగా పతనమైనా మీరు రైతులవైపు కన్నెత్తిచూడ్డంలేదు. మీ కారణంగా నెలకొన్న దారుణమైన పరిస్థితులను తట్టుకోలేక, ప్రభుత్వం నుంచి ఏమాత్రం ఆసరాలేక రైతులు తాము వేసిన పంటలను తామే ట్రాక్టర్లతో దున్నివేసే పరిస్థితులు తీసుకు వచ్చారు.

మిగతా 2లో..



## అంతరిక్ష విజ్ఞాన వీచిక.. స్పేస్ ఆన్ వీల్స్

### విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
అంతరిక్ష విజ్ఞానం, సాంకేతికతపై విదార్థులు, యువతలో ఉత్సుకతను పెంపొందించేందుకు ఆధునిక అంతరిక్ష పరిజ్ఞానంపై సానుకూల దృక్పథాన్ని కల్పించేందుకు స్పేస్ ఆన్ వీల్స్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ఆదివారం విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన స్పేస్ ఆన్ వీల్స్ ను కలెక్టర్ సందర్శించారు.

మిగతా 2లో..

ప్రజాభూమి

సోమవారం ,నవంబరు 24, 2025



# భద్రతా మండలి సంస్కరణలు ఇకపై ఆప్షన్ కాదు- అవసరం: మోదీ

మొదటిపేజీ తరువాయి

భారత్-బ్రెజిల్-దక్షిణాఫ్రికా దేశాల మధ్య భద్రతా సహకారాన్ని బలోపేతం చేయడానికి NSA-స్థాయి సమావేశాన్ని సంస్థాగతీకరించాలని మో దీ ప్రతిపాదించారు. ఉగ్రవాదంపై పోరా టంలో సమన్వయంతో ముందుకు సాగాలని, ఈ అంశంలో ఎలాంటి ద్వంద్వ ప్రమాణాలకు చో టు లేదని చెప్పారు. మానవ కేంద్రీకృత అభి వృద్ధిలో సాంకేతికతకు కీలక పాత్ర ఉందని ప్రధాని అన్నారు. మూడు దేశాల మధ్య యూపీ ఐ, కొవిన్ వంటి సాంకేతిక చొరవలను పంచుకోవడానికి వీలుగా I.B.S.A డిజిటల్ ఇన్నోవేషన్ అలయన్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రధాని ప్రతిపాదించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ దుర్వినియోగం కాకుండా అరికట్టేందుకు ప్రపంచ దేశాలన్ని ఒప్పందానికి ముందుకు రావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇలాంటి కీలకమైన సాంకేతికతను ఆర్థికంగా కాకుండా మానవ కేంద్రీకృతంగా తీర్చిదిద్దాలని



అభిప్రాయపడ్డారు. జీ20 శిఖరాగ్ర సమావేశంలో మూడో సెషన్‌లో మాట్లాడిన మోదీ, ఈ వ్యా ఖ్యలు చేశారు. టెక్నాలజీ అప్లికేషన్లు జాతీ యంగా కంటే అంతర్జాతీ యంగా ఉండాలని సూ చించారు. "ప్రపంచ శ్రేయస్సు కోసం AIని ఉపయోగించుకోవాలి. అయితే దీని దుర్వినియోగాన్ని నిరోధించాలని మనమం దరం ఒప్పందం చేసుకోవాలి. డీప్‌ఫేక్‌లు, నేరాలుకు ముఖ్యంగా ఉగ్రవాద కార్యకలాపాల్లో AI వాడకంపై కఠినమైన పరిమితులు విధించాలి. ఇందుకోసం ప్రభావవంతమైన మానవ పర్యవేక్షణ, పారదర్శకతతో భద్రతా చర్యలు చేపట్టాలి. కొన్ని ప్రధాన సూత్రాల ఆధారంగా AIపై ప్రపంచ ఒప్పందం సృష్టించాలి. AI మానవ సామర్థ్యాలను పెంచాలి. కానీ నిర్ణయం తీసుకునే అంతిమ బాధ్యత ఎల్లప్పుడూ మానవులతోనే ఉంటుంది." అని మోదీ అన్నారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడితో సమావేశమైన ప్రధాని అంతకుముందు జీ20 శిఖరాగ్ర సదస్సులో భాగంగా దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసాతో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబ డులు, ఆహార భద్రత, ఏఐ వంటి రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై ఇరు దేశాధినేతలు చర్చించారు. మోదీ-రామఫోసా మధ్య ఫలప్రదమైన సమావేశం జరిగిందని భారత్ విదేశాంగశాఖ వెల్లడించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. నూతన సాంకేతికత, ప్రజల మధ్య సంబంధాలు పెంచేందుకు ఇరు దేశాధినేతల మధ్య చర్చ జరిగినట్లు భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. దక్షిణాఫ్రికాలో భారత్ కంపెనీల కార్యకలాపాలు పెరుగుతుండటాన్ని ఇరువురు నాయకులు స్వాగతించారని చెప్పారు. స్టార్టప్ రంగంలో పెట్టుబడులను సులభతరం చేసేందుకు ఇరు దేశాధినేతలు ఓ అంగీకారానికి వచ్చారని స్పష్టం చేశారు. ఈ ఏడాది జీ20 సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు ప్రధాని మోదీ దక్షిణాఫ్రికా అధ్యక్షుడికి అభినందనలు తెలిపినట్లు పేర్కొన్నారు. అటు రామఫోసాతో అద్భుతమైన సమావేశం జరిగిందని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.

# సంపాదకీయం

## రంగంలోకి జనసేనాని.. పార్టీపై ఫోకస్



స్థానిక ఎన్నికలు సమీపిస్తుండటంతో జనసేనాని పవన్ కల్యాణ్ పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర తర్వాత పార్టీ కమిటీల పునర్నిర్మాణంపై ఆయన పూర్తిస్థాయిలో ఫోకస్ చేశారు. స్థానిక ఎన్నికల్లో గణనీయమైన సంఖ్యలో స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ నేతలకు పవన్ దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మండల, నియోజకవర్గ స్థాయి నేతల మనోభావాలను తెలుసుకుని పార్టీ కమిటీలను ఎంపిక చేయాలని పవన్ సూచించారు.దాదాపు 18 నెలలుగా అధికారిక విధుల్లో పూర్తిగా లీనమైన పవన్.. పార్టీపైనా ఫోకస్ చేయాలని కొంతకాలంగా పార్టీ శ్రేణులు కోరుతున్నాయి. పొత్తు ధర్మంలో భాగంగా నామినేటెడ్ పదవుల్లో జనసేన వాటాగా పదవులు ఇస్తున్నా, పార్టీ పదవులను భర్తీ చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. పార్టీని విస్తరించాలంటే గ్రామ, మండల, జిల్లా కమిటీల భాగస్వామ్యమే ప్రధానమని జనసేన హైకమాండ్ కూడా భావిస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి జనసేన ప్రాతినిధ్యం పెరగడానికి క్షేత్రస్థాయిలో పనితీరు మెరుగుపడాలని కేడర్ కు అధిష్టానం నిర్దేశిస్తుంది. ఇక అధిష్టానం కార్యకర్తల మధ్య వారధిగా పనిచేసే పార్టీ కమిటీలు ఇందులో క్రియాశీలంగా పనిచేయాల్సివుంటుందని పవన్ భావిస్తున్నారు.దీంతో శనివారం సడన్ గా పార్టీ శ్రేణులతో పవన్ అత్యావసర సమావేశం నిర్వహించారు. జనవరి తర్వాత ఏ క్షణమైనా స్థానిక నగారా మోగే అవకాశం ఉండటంతో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలను నియమించే కసరత్తు చేయాలని సీనియర్ నేతలకు పవన్ దిశానిర్దేశం చేశారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణ, ప్రభుత్వ పనితీరుపై క్షేత్రస్థాయిలో ప్రచారం చేయడంలో కార్యకర్తలను భాగం చేయాలని సూచించారు. జనసేనకు ప్రస్తుతం ఉమ్మడి విశాఖ, ఉభయ గోదావరి జిల్లాల్లో బలమైన నాయకత్వం ఉందని, ఆ స్థాయిలోనే నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోనూ నాయకత్వాన్ని పటిష్టం చేయాలని పవన్ భావిస్తున్నారు.

ఈ విషయమై శనివారం పార్టీ ముఖ్యులతో ఆయన చర్చించారు. నెల్లూరు నుంచి శ్రీకాకుళం వరకు పార్టీకి గ్రామస్థాయిలో బలమైన పునాదులు ఉన్నా, సరైన నాయకత్వం తయారు చేయలేకపోయామనే అభిప్రాయం వ్యక్తమైనట్లు చెబుతున్నారు. రానున్న కాలంలో పార్టీని నడిపించే నాయకులను ఎంపిక చేయాలని వారి స్థాయిని బట్టి పార్టీ కమిటీల్లో బాధ్యతలు అప్పగించాలని పవన్ నిర్ణయించారని అంటున్నారు. దీంతో వైసీపీ నుంచి బయటపడాలని చూస్తున్న క్షేత్రస్థాయి నేతలకు పవన్ డోర్లు ఓపెన్ చేశారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## టీమిండియా అంధుల మహిళల జట్టుకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

తొలిసారిగా జరిగిన అంధ మహిళల టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించిన భారత జట్టుపై ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ చారిత్రక విజయం పట్ల ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా లోకేశ్ స్పందిస్తూ, "భారత జట్టు ధైర్యం, పట్టుదల ప్రపంచ వేదికపై ప్రకాశించడం ఎంతో ఆనందంగా ఉంది. వారు దేశానికి గొప్ప కీర్తిని తీసుకువచ్చారు" అని కొనియాడారు. భారత క్రీడాకారిణుల అద్భుత ప్రదర్శన ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు.అదే సమయంలో, ఫైనల్‌లో చివరి వరకు పోరాడిన నేపాల్ జట్టును కూడా లోకేశ్ అభినందించారు. వారి పోరాట పటిమ ప్రశంసనీయమని తెలిపారు. ఈ మేరకు తన సందేశానికి #WomensBlindCricket అనే హ్యాష్‌ట్యాగ్‌ను జోడించారు. అసాధారణ ప్రతిభతో దేశం గర్వపడేలా చేసిన భారత జట్టుకు పలువురు ప్రముఖుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## దైవం మానుష రూపేణ అన్నట్టుగా సత్యసాయి సేవలందించారు

మొదటిపేజీ తరువాయి

శ్రీ సతస్యాయి ఈ పుణ్యభూమిని ఎంచుకున్నారు. చిత్రావతి నది ఒడ్డున పుట్టపర్తిని ఆధ్యాత్మికతకు, దైవత్యానికి నిలయంగా మార్చారు. మావన రూపంలో మనం చూసిన దైవమే సత్యసాయి బాబా. సత్యసాయి శత జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకోవడం అందరి అదృష్టం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### ప్రశాంతి నిలయానికి 75 ఏళ్లు

లవ్ ఆల్, సర్వ్ ఆల్వ్.. హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్ అని సత్యసాయి బోధించారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా సిద్ధాంతాలతో నూతన అధ్యాయం ప్రారంభించారని అన్నారు. '1960లో బాబా స్థాపించిన సత్యసాయి సంస్థలతో సేవలకు రూపం వచ్చింది. విశ్వశాంతి, విశ్వ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని కోరుకున్నారు. భగవాన్ మనోదర్శనం ద్వారా దేశ విదేశాల నుంచి సంపన్నులు, ప్రముఖులు వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారు. ఎవరూ పిలవకున్నా వారంతట వారే వచ్చి బాబా సిద్ధాంతాన్ని పాటించారు. డబ్బు, పేరు, పదవి ఉన్నా ఎక్కడా లేని ప్రశాంతత పుట్టపర్తిలో లభిస్తుందని సీఎం చెప్పారు. సత్యసాయి బాబా లేకపోయినా ఆయన నింపిన స్ఫూర్తి ఉంది. ప్రశాంతి నిలయం ఒక ఎనర్జీ సెంటర్. శతజయంతితో పాటు ఈ రోజు మరో విశిష్టత ఉంది. ఈ ప్రశాంతి నిలయం నిర్మించి నేటికి 75 ఏళ్లు. ఆధ్యాత్మిక సంబరాలకు ఈ నిలయం వేదికైంది. భక్తుల బాధలకు, కష్టాలకు పరిష్కారం చూపే నిలయంగా మారింది. మానవ సేవే మాధవ సేవగా భావించే బాబా... సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా సేవలు మరింత విస్తరించారు. విద్య నుంచి వైద్యం వరకూ, తాగునీటి నుంచి మానసిక సంతృప్తి వరకూ అందరికీ దక్కేలా చేశారు. దేశ విదేశాల్లో ట్రస్టు ద్వారా సేవలందించారు. 102 సత్యాసాయి పాఠశాలల్లో 60 వేలమంది విద్యార్థులు చదవుకుంటున్నారు.. వారికి ఉచిత విద్య అందిస్తున్నారు. ట్రస్ట్ ఆస్పత్రుల ద్వారా 3 వేల మందికి ప్రతిరోజూ వైద్య సేవలు అందిస్తున్నారు. దాహార్తిని తీర్చడానికి రూ.550 కోట్లతో ఏపీ, తెలంగాణ, తమిళనాడులో 16 వందల గ్రామాల్లో 30 లక్షల మందికి పైగా నీరు అందిస్తున్నారు. చెన్నై డ్రికింగ్ మోడరేజేషన్‌కు రూ.250 కోట్లు ఖర్చు పెట్టారు. సత్యసాయి ట్రస్ట్ 140 దేశాలు, 2 వేల కేంద్రాల్లో విస్తరించింది. సత్యసాయి ఇంటర్నేషన్ ఆర్గనేజేషన్ 10 జోన్లుగా ప్రపంచ దేశాల్లో సాయి సిద్ధాంతాన్ని, సేవలను ముందుకు తీసుకెళ్తోంది. చాలా గర్వపడుతున్నా... సత్యసాయికి ఈ రోజు 7.50 లక్షల మంది సేవా సభ్యులు ఉన్నారు. బాబా సేవలను వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ఆ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నా. సత్యసాయి సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు బాబా అందరినీ ఇక్కడికి రప్పించారు. వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నా. వసుధైక కుటుంబం భారతీయులకు మూలం. సత్యసాయి బోధనల ద్వారా దాన్ని నిలబెట్టుకుందాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన మంత్రి కందుల దుర్గేష్

పుట్టపర్తి, ప్రజాభూమి ప్రతినిధి

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా పుట్టపర్తి విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి మంత్రి కందుల దుర్గేష్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరువురూ ఆత్మీయంగా పలకరించుకున్నారు అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవోపేతంగా పుట్టపర్తి లోని హిల్ వ్యూ ఆడిటోరియంలో నిర్వహించిన బాబా శతజయంతి వేడుకల్లో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా ప్రపంచ మానవాళికి సత్య సాయి బాబా బోధించిన ప్రవచనాలను, ఆయన గత స్మృతులను స్మరించుకున్నారు. బాబా సూచించిన ఆధ్యాత్మికత, శాంతి సందేశాలను, సామాజిక సేవలను గుర్తు చేసుకున్నారు. తాను ఈ శతజయంతి ఉత్సవంలో భాగస్వామిని కావడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. సేవకు ప్రతిరూపంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబాను అభివర్ణించారు. ప్రపంచ శాంతికి పాటు పడదామని పిలుపునిచ్చారు.ఈ శతజయంతి వేడుకలకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీలో సభ్యుడైన మంత్రి కందుల దుర్గేష్ గత నాలుగు రోజులుగా ఉత్సవ ఏర్పాట్లను దగ్గరుండి స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలువురు అతిథులకు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వం తనకు కేటాయించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించారు.

## భారత్ ఒక హిందూ దేశం

లక్నో: భారత్ ఒక హిందూ సమాజమని, ఇది ఒక హిందూ దేశమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. ఆదివారం లక్నోలో జరిగిన 'దివ్య గీతా ప్రేరణ ఉత్సవ్' కార్యక్రమంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరయ్యారు.మోహన్ భగవత్ మాట్లాడుతూ.. భగవద్గీత బోధనలు ప్రతీ యుగానికి, ప్రతీ పరిస్థితికి మార్గనిర్దేశం చేస్తాయని అన్నారు. "ప్రస్తుతం సమాజంలో భౌతిక సంపద పెరుగుతున్నప్పటికీ, శాంతి, నైతికత, సంతృప్తి కొరవడుతున్నాయి. దీనికి పరిష్కారం మన సనాతన జీవన విలువలలోనే ఉంది," అని ఆయన అభిప్రాయపడ్డారు. సమస్యల నుం చి పారిపోకుండా, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని శ్రీకృష్ణుడు గీతలో బోధించారని గుర్తు చేశా రు. భారతదేశ చరిత్రను ప్రస్తావిస్తూ, ఒకప్పుడు విశ్వగురువుగా వెలుగొందిన మన దేశంపై శతాబ్దాల పాటు దండయాత్రలు జరిగాయని, ఆలయాలను ధ్వంసం చేసి బలవంతపు మతమార్పిడులకు పాల్ప డ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. "అయితే, ఆ దండయాత్రల రోజులు ఇప్పుడు పోయాయి. మనం అయోధ్య రామ మందిరంపై కాషాయ పతాకాన్ని ఎగురవేశాం," అని ఆయన అన్నారు. ఎన్ని అణచి వేత లు ఎదురైనా దేశ సాంస్కృతిక గుర్తింపు చెక్కుచెదరలేదని తెలిపారు.పౌరులందరూ ధర్మం, కర్త వ్యం, సేవ, త్యాగం వంటి విలువలను అలవరచుకోవాలని భగవత్ పిలుపునిచ్చారు. 1857 సిపా యిల తిరుగుబాటు అమర వీరులు, చంద్రశేఖర్ ఆజాద్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితకాలంలో విజయాన్ని చూడకపోయినా, వారి త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని కొనియాడారు.

## అంతరిక్ష విజ్ఞాన వీచిక.. స్పేస్ ఆన్ వీల్స్

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) ఆధ్వర్యంలో స్పేస్ ఆన్ వీల్స్ విజయవంతంగా ముందుకు సాగుతోందని.. నగర విద్యార్థులకు కూడా ఉపయోగపడేలా ఆదివారం, సోమవారం రెండురోజుల పాటు ఈ ప్రదర్శనను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. భారతదేశ తొలి ఉపగ్రహ వాహక నౌక నుంచి తాజాగా ఇస్రో ప్రయోగాల వరకు, లాంచ్వ్యాడ్లు, చంద్రయాన్, మంగళయాన్, రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్, శాటిలైట్ కమ్యూనికేషన్ టెక్నాలజీ తదితర విషయాలపై పరిజ్ఞానాన్ని పెంచేలా ప్రదర్శనలు ఉన్నాయన్నారు. వివిధ నమూనాలను చూడటం, వాటి విషయాలను తెలుసుకోవడం ద్వారా అంతరిక్ష విజ్ఞాన వికాసానికి వీలవుతుందన్నారు. సంక్లిష్టమైన అంతరిక్ష సాంకేతికతను వివరించడంతో పాటు అంతరిక్ష రంగంపై విద్యార్థులకు ఆసక్తిని కలిగించేందుకు ఈ ప్రదర్శన ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కార్యక్రమంలో షార్ టెక్నికల్ అధికారి కిరణ్ పాల్గొన్నారు. స్పేస్ ఆన్ వీల్స్ సందర్శనకు వస్తున్న విద్యార్థులకు కిరణ్.. భారత అంతరిక్ష విజయయాత్ర గురించి క్షుణ్నంగా వివరిస్తున్నారు.



## ఆదివారం దుర్గ గుడికి పోటెత్తిన భక్తులు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

వారాంతపు సెలవు ఆదివారం కావడంతో విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసిన దుర్గ గుడికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్ మహా మండపం దిగువ ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయంలో భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు ప్రధానంగా ఈవో శీనా నాయక్ ఆలయ ఉద్యోగులతో సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తగు చర్యలు చేపట్టారు. క్షేత్రస్థాయి పర్యవేక్షణ ఈ.వో శీ నా నాయక్ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, రద్దీ అత్యధికంగా ఉన్న సమయంలో, స్వయంగా భక్తుల మధ్య ఉండి, మైక్ ద్వారా సిబ్బందికి నేరుగా ఆదేశాలు జారీ చేస్తూ, దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. క్రమబద్ధీకరించిన రవాణా కొండపైకి వచ్చే అన్ని వి.ఐ.పి. వాహనాలను ఓం టర్నింగ్ వద్ద నిలిపివేసి, అక్కడి నుండి వృద్ధులు వి.ఐ.పి. భక్తుల కోసం ప్రత్యేకంగా బ్యాటరీ వాహనాలను ఏర్పాటు చేసి కొండపైకి తీసుకువచ్చారు.

ప్రత్యేక విధులు ఆలయ ప్రాంగణం, ఘాట్ రోడ్ కనకదుర్గ నగర్ ప్రాంతాలలో సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించి, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.ఈ.వో. సమర్థవంతమైన ప్రణాళిక కారణంగా, భక్తులు అంతరాలయ దర్శనాన్ని నిలిపివేయకుండానే, అమ్మవారిని సాఫీగా దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు సిబ్బంది సమష్టి కృషితో, ఆదివారం సెలవుదినం రోజున అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు సంతృప్తికరమైన దర్శనం కల్పించడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. దేవస్థానం భక్తుల సౌకర్యార్థం నిరంతరం కృషి, సిబ్బంది సహకారం భక్తులకు మంచి చేసేలా చేస్తోందని ఈ.వో. తెలిపారు.

## డైవర్షన్ పబ్లిసిటీ స్టంటే.. "రైతన్నా.. మీకోసం"

మొదటిపేజీ తరువాయి

చంద్రబాబుగారూ.. ఇలా మీ దుర్మార్గ పాలనతో రైతుల ఒంటిమీద ఉన్న చొక్కానుకూడా తీసివేసి వారిని రోడ్డుమీద నిలబెట్టి, ఇప్పుడు మళ్లీ వారి కాలర్ ఎగరేసుకునేలా చేస్తామంటూ ప్రగల్భాలు పలుకుతూ వారికి ఎండమావులు చూపిస్తారా? రైతుల కష్టాలు, బాధలు కనిపించనీయకుండా, దీనిమీద చర్చజరగకుండా వాటికి ముసుగు వేసి మీరు చేస్తున్న డైవర్షన్ పబ్లిసిటీ స్టంటే.. "రైతన్నా.. మీకోసం''. అసలు ఈ 18 నెలల కాలంలో రైతులకోసం మీరు ఎప్పుడు నిలబడ్డారు?ఎక్కడ నిలబడ్డారు? ఈ సంక్షోభానికి రైతులే కారణమన్నట్టుగా వారి మెడళ్లపై దాడిచేయడానికే మీరు ఎంచుకున్న ఎత్తుగడ కాదా ఇది. మూడు విమానాలు, ఆరు హెలికాప్టర్లు, విదేశీ పర్యటనలు, వీకెండ్ హైదరాబాద్ యాత్రలతో మీ దుబారాలకు, రాజకీయ కక్షలతో తప్పుడు కేసులు నడపడానికి మీరు ఎంచుకున్న మీ లాయర్లకు, మీ పబ్లిసిటీ పిచ్చికి, మీకు డప్పుకొట్టే మీ ఎల్లోమీడియా మీ తొట్టి గ్యాంగ్‌కి, ఇలా వీరందరికీ కోట్లాదిరూపాయలు తగలేస్తున్నారు కాని, రైతులను ఆదుకోవడానికి మాత్రం మీకు మనసు రాదా? వ్యవసాయరంగాన్ని ఉద్ధరిస్తున్నామన్నట్టుగా 10వేలమందితో టెలికాన్ఫరెన్స్ పెట్టామని గొప్పగా మీ మీడియాలో రాయించుకుంటున్నారు. కాని, అదే నోటితో 10 మంది కలెక్టర్లకు ఫోన్ చేసి వారికి నిధులు కేటాయించి రైతులకు మంచి రేట్లు వచ్చేలా చేయమని ఎందుకు చెప్పలేకపోయారు?ధరలు పతనమై, దీన స్థితిలో ఉన్న రైతన్నను ఆదుకుంటూ ధరల స్థిరీకరణకు వెంటనే డబ్బులు మంజూరుచేసి, రైతుల్ని ఆదుకునే చర్యలను ఎందుకు చేపట్టడంలేదు?

ఇప్పుడు కూడా ధాన్యం, మొక్కజొన్న, అరటి, కొబ్బరి, పత్తి ధరలు దారుణంగా పడిపోయినా, మీరు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ధాన్యం, కందులు, మినుములు, పెసలు, సజ్జలు, మిర్చి, పొగాకు, ఉల్లి, టమోటా, కోకో, చీనీ, మామిడి ధరలు పడిపోయినా మీకు పట్టనట్టే వ్యవహరించారు. ఈ 18 నెలల కాలంలో దాదాపు 16 సార్లు ప్రకృతి విపత్తుల వల్ల రైతులు నష్టపోతే కనీసం ఒక్కసారైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నారా? రైతులకు ఏ కష్టం వచ్చినా, ఒక ముఖ్యమంత్రిగా మీరు స్పందించి ఆదుకున్న సందర్భం ఏమీ లేదు.రైతులు, వారి తరపున మేం పోరాటాలు చేస్తే, దాన్ని డైవర్ట్ చేయడానికి ఎదురుదాడి చేస్తారు.

రైతుల పరామర్శకు వెళ్తే అన్యాయంగా కేసులు పెడతారు. రైతులను ఆదుకోవడానికి హడావిడి ప్రకటనలు చేస్తారు. తీరా ఆచరణలో చూస్తే, ఏమీ చేయరు, ఏమీ ఉండదు. మిర్చి, పొగాకు, మామిడి, ఉల్లి పంటల విషయంలో మీరు చేసింది ఇదే. మీ దుర్మార్గ పాలనతో, మా ప్రభుత్వ హయాంలో రైతులకు కల్పించిన భద్రత, భరోసా, గ్యారంటీలను పూర్తిగా తొలగించడమో నిర్వీర్యం చేయడమో చేశారు. ఉచిత పంటల బీమాను రద్దుచేశారు, తుపాను సహా ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన, బీమా పరిధిలో లేని లక్షల మంది రైతులకు ఏంచేస్తారో చెప్పడంలేదు. పోనీ వారికి ఇన్సూరెన్స్ లేకపోయినా మీరే పంట నష్టరిహారం ఎప్పుడు చెల్లిస్తారో మాటమాత్రమైనా చెప్పలేకపోతున్నారు. రైతులకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు ఎప్పుడిస్తారు? పోనీ నిన్నటి తుపాను కారణంగా నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పడంలేదు. ఎన్నికల్లో రైతులకు అరచేతిలో వైకుంఠం చూపించారు. పీఎం కిసాన్‌కాకుండా ఏడాదికి రూ.2౦వేలు అన్నదాతా సుఖీభవ కింద ఇస్తామన్నారు. ఈ 2 ఏళ్లకు రూ.40వేలకు గాను ఇచ్చింది కేవలం రూ.10వేలు. ఆర్బీకేలు, ఇ-క్రాప్, CMAPP, పొలంవద్దే పంట కొనుగోలు ఇలా అన్నీ నిర్వీర్యం. చివరకు ఎరువులకోసం కూడా రైతులు బ్లాక్‌లో కొనుగోలు చేసుకునే దుస్థితికి తీసుకువచ్చారు. రైతుల బ్రతుకులు దళారీల పాలు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో మీ మోసాలను, మీ వంచనను ప్రశ్నిస్తూ, మీ నిర్లక్ష్యాన్ని కడిగేస్తూ మీ కాలర్, మీ పార్టీ వాళ్ల కాలర్ పట్టుకునేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారన్న విషయాన్ని మరిచిపోవద్దు చంద్రబాబుగారూ.



# పుట్టపర్తిలో ఆకట్టుకున్న శ్రీ లలిత నాట్య కళానికేతన్ నాట్య ప్రదర్శన

ప్రజాభూమి, ధర్మవరం

శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి సందర్భంగా పుట్టపర్తి లోని శిల్పారామంలో నాట్య ప్రదర్శన నిర్వహించారు. ధర్మవరం పట్టణానికి చెందిన శ్రీ లలితా నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలా జీ, రామ లాలిత్య, శిష్య బృందం 20 మంది పాల్గొని చేసిన నాట్య ప్రదర్శన అందరినీ ఆకట్టు కుంది.



ఈ సందర్భంగా గురువు బాబు బాలాజీ మాట్లాడుతూ..శ్రీ సత్య సాయి బాబా మీద ప్రత్యే కంగా రూపొందించిన సాయి చరితం, పుట్టపర్తి మహత్యం, మొదలైన పాటలకు భరతనాట్యం, కూచి పూడి సాంప్రదాయంలో నాట్యములను చేసి అందరినీ ఆకట్టుకున్నా యని తెలిపారు. అనంతరం శిల్పా రా మం ఏవో ఖాదర్ బాషా నాట్యం చేసిన చిన్నారులకు, ప్రశంసా పత్రాలతో పాటు అభినందన శుభా కాంక్షలు తెలియజేశారు. గురువులు బాబు బాలాజీ, రామ లాలిత్యను ఘనంగా సత్కరించారు.

# ఐ బొమ్మ రవి మాత్రమే కాదు.. దోషి

- సినిమా ఇండస్ట్రీనే ప్రధాన దోషి
- జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:

కోట్లాది రూపాయలు వెచ్చించి సినిమాలు నిర్మించే ఫిలిం ఇండస్ట్రీ వారు వారి సినిమాలకు రక్షణ కల్పించుకోలేక.. ఐ బొమ్మ రవిని ఎన్ కౌంటరు చేయాలని పేర్కొనడం బాధాకరమని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కోట్లాది రూపాయల రెమ్యూనరేషన్ తీసుకుంటున్న సినీ నటులు.. వేల కోట్ల రూపాయల్లో సినిమాలకు లాభాలు వచ్చాయని ప్రచారం చేసుకుంటున్న నిర్మాతలు.. రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్ని కోట్ల రూపాయలు పన్ను చెల్లిస్తున్నారన్న విషయం బహిరంగ పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అధిక సినిమా టికెట్ల రేట్ల వల్ల దోపిడీగా గురవుతున్న ప్రేక్షకులకు రవి ఐ బొమ్మ ద్వారా ఫ్రీ బొమ్మ చూపించడమే తప్పా..? అని ప్రశ్నించారు.



# ఘనంగా ముగిసిన జిందేషా మదార్ షావలి ఉరుసు

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని బిడ్డాల మిట్టలోని పాపాఘ్ని నది ఒడ్డున వెలిసిన హజరత్ జిందేషా మదార్ షావలి ఉరుసు మహోత్సవం ఘనంగా ముగిసింది. రెండు రోజుల పాటు జిందేషా మదార్ షావలి ఉరుసును దర్గా కమిటి సభ్యులు నిర్వహించారు. శనివారం రాత్రి జరిగిన జిందేషా మదార్ షావలి ఉరుసు మహోత్సవంలో ఖవ్వాలీ పోటిలు తాబ్ రేజ్ ఖాదిరీ, తాహసీనా తాజ్ మధ్య రసవంతంగా, పోటాపోటీగా జరిగాయి. రెండు రోజుల పాటు జరిగిన ఉరుసు మహోత్సవంలో ఎక్కువ సంఖ్యలో మహిళాలు హజరై జిందేషా మదార్ షావలి దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. దర్గా ఆవరణం అంతా మహిళాలు, చిన్నారులు, యువతతో కిక్కిరిసింది. ఎడాదికి ఒక సారి జరిగే ఉరుసుకు వేంపల్లె మండలంలో ఉన్న చూట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అందరూ ఉరుసుకు రావడంతో కోళాహలంగా మారింది. ఒక ప్రక్క జడివాన కురుస్తున్న జాయింట్ వీల్ లకు చెందిన ఊయల్లో చిన్న, పెద్ద అనే తేడా లేకుండా కూర్చొని ఊగడం జరిగింది. ఉరుసు మహోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు సిఐ. నర్సింహులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అలాగే ఉరుసు మహోత్సవానికి విచ్చేసిన టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, బాలకృష్ణా రెడ్డి, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి లను దర్గా కమిటి సభ్యులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటి సభ్యులు పీరా సాహెబ్, ఫయాజ్ బాష, చాంద్ బాషా, మదార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన ఒంటిమిట్ట విద్యార్థిని రెడ్డి ప్రసన్న

ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట కల్లా వీధి ప్రాంతానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని కే. రెడ్డి ప్రసన్న ప్రతిభా ప్రదర్శనతో విద్యారంగంలో విశిష్ట గుర్తింపు సాధించింది. తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (CSE) విభాగంలో 2021–25 బ్యాచ్‌కు




చెందిన ఆమె, ఇటీవల విడుదలైన పరీక్ష ఫలితాలలో గోల్డ్ మెడల్ అందుకుని కళాశాల మొత్తంలో అత్యున్నత స్థానంలో నిలిచింది.మంచి లక్ష్యంతో కృషి చేస్తే ఏ రంగంలోనైనా ఎదగ వచ్చని నిరూపించిన ప్రసన్న సాధించిన ఈ ఘనతపై ఆమె కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, స్నేహితులు మరియు గ్రామస్థులు గర్వం వ్యక్తం చేస్తున్నారు. చేతివృత్తిపై ఆధారపడి కుటుంబాన్ని పోషించే ఆమె తండ్రి కిచ్చయ్య గారి శ్రీరాములు, తల్లి గృహిణి,తమ కుమార్తె సాధించిన విజయంతో హర్షం వ్యక్తం చేస్తూ, "ప్రసన్న కష్టపడి చదివిన ఫలితమే ఇది. మా కుటుంబానికి ఇది గర్వకారణం" అని తెలిపారు.కళాశాల అధ్యాపక వర్గం కూడా ప్రసన్న ప్రతిభను మెచ్చుతూ, విద్యార్థులకు అవలంబనీయ మైన ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించింది. నిరంతర శ్రమ, పట్టుదల, క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రసన్న విజయగాధ స్ఫూర్తినిచ్చేదిగా నిలుస్తోంది.ఒంటిమిట్ట ప్రాంతంలోనూ ఈ విజయవార్త సంచలనంగా మారి, గ్రామస్తులు, బంధుమిత్రులు ప్రసన్నకు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదిస్తున్నారు.





# స్త్రీ గౌరవమే కుటుంబ-సమాజ సుభిక్షానికి మూలం : వీణా రాఘువాచార్యులు

ప్రజాభూమి ఒంటిమిట్ట:

రెండవ అయోధ్యగా పేరుగాంచిన శ్రీ ఒంటిమిట్ట కోదండ రామస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వ్యాఖ్యాత శ్రీ వీణా రాఘువాచార్యులు స్త్రీలకు భారతీయ సంప్రదాయంలో ఉన్న విశిష్ట స్థానాన్ని ఉద్ఘాటించారు. "మాతృదేవోభవ" శాసనం స్త్రీకి దైవసమాన గౌరవం ఇచ్చే మన సంస్కృతి ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఇల్లంతా నవ్వులు విరబూసే స్త్రీలు ఉన్న చోటే శాంతి–సుభిక్షాలు వర్ధిల్లుతాయని, స్త్రీని మల్లెపువ్వులాగ సత్కరించాలన్నది రాఘువాచార్యుల సందేశం. లక్ష్మీనారాయణులు, పార్వతీపరమేశ్వరులు, రాధాకృష్ణులు వంటి దివ్యజంటల పేర్లలో స్త్రీపేరు ముందుండటం కూడా స్త్రీగౌరవానికి ప్రతీక అని ఆయన వివరించారు.విజయదశమి సందర్భాన మూడు దేవతలైన పార్వతి, లక్ష్మి, సరస్వతుల అనుగ్రహం ఎందుకు అవసరమో కూడా ఆయన స్పష్టం చేశారు.పార్వతీదేవి ధైర్యం ప్రసాదిస్తుందని,సరస్వతీదేవి జ్ఞానం, వివేకం, న్యాయపర మైన నైపుణ్యం ఇస్తుందని,లక్ష్మీదేవి ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి నిచ్చే శాశ్వత ధనాన్ని ప్రసాదిస్తుం దని వివరించారు.అగ్ని, వాయువు, విద్య వంటి తరగని సంపదలే నిజమైన లక్ష్మి అని, మనలోని చిరునవ్వు, సత్సంకల్పం, మానవీయతే దైవానుగ్రహానికి ప్రధాన సూచికలని రాఘువాచార్యులు అభిప్రాయపడ్డారు కార్యక్రమం ముగింపులో, సర్వమంగళం, లక్ష్మీస్తోత్రాలు పఠించబడగా, "స్త్రీ గౌరవమే కుటుంబ వికాసానికి, సమాజ శ్రేయస్సుకు పునాది" అని వ్యాఖ్యాత పునరుద్ఘాటించారు.

# జనసేనపార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్

- కమిటీల నిర్మాణం, మార్పులపై దాసరి రవిశంకర్ హర్షం వ్యక్తం



ప్రజాభూమి, వేంపల్లె

జనసేన పార్టీ నిర్మాణం కోసం కమిటీల నియామకం, మార్పుల పై ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పిఠాపురం సమన్వయ కర్త డా. దాసరి రవిశంకర్ హర్షం వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర, కమిటీ నుంచి జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కమిటీల నియామక ప్రక్రియను వేగవంతం చేసిన తమ పార్టీ అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అభినందనలు తెలిపారు. ఇందులో భాగంగా ముఖ్య నేతలకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారన్నారు. కార్యకర్తల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని అందుకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారని తెలిపారు. జిల్లాల్లో పార్టీ బలోపేతం పైన పలు సూచనలు చేశారన్నారు. రాయలసీమ, మరీ ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి జిల్లా అయిన కడప జిల్లాలో కూడా పార్టీ బలోపేతానికి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం బృందం అన్ని నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణులు, వీర మహిళలతో చర్చించి వారి ద్వారా క్షేత్ర స్థాయిలో అభిప్రాయాలు, సూచనలు స్వీకరించి కమిటీలు వేయడం ద్వారా పార్టీ చాలా బలోపేతమై పటిష్టంగా ఉంటుందని దాసరి రవిశంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా జరిగిన వివాహ మహోత్సవం

హాజరైన మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు



ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించిన వివాహ మహోత్సవానికి ప్రముఖ రాజకీయ, సామాజిక నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. స్థానికంగా విశేష ప్రాధాన్యం సంతరించుకున్న ఈ వేడుక ఒంటిమిట్టలోని టిటిడి కళ్యాణ మండపం ప్రాంగణంలో అత్యంత వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవ శ్రీ బత్యాల చంగల్ రాయుడు ప్రత్యేక అతిథిగా విచ్చేసి, ప్రముఖ న్యాయవాది, ఏ.జి.పీ గాదె ఆదినారాయణ రావు, డాక్టర్ శివకుమార్ గారి కుమార్తె టీడీపీ నాయకుడు, వాణిజ్య విభాగం పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఉన్నం కిరణ్ కుమార్ (కిరణ్ స్వామి) గారి మేనకోడలు అయిన వధువు సాయి లావణ్య మరియు వరుడు వెంకటసాయి వినీత్ దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆశీర్వదించారు వివాహ వేడుకకు ప్రాంతంలోని పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు హాజరై వేడుకకు ఆకర్షణగా నిలిచారు. ముఖ్యంగా టిడిపి సీనియర్ నాయకులు, మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, పాములూరు సుబ్రహ్మణ్యం, డాక్టర్ శివకుమార్, రిపోర్టర్ యనమదాల కిరణ్ కుమార్, డాక్టర్ శ్రీధర్ తదితరులతో పాటు కూటమి పార్టీలకు చెందిన పలువురు నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, మిత్రబంధువులు పాల్గొన్నారు.పెద్ద సంఖ్యలో హాజరైన అతిథులు నూతన దంపతులపై తమ ప్రేమాభిమానాలను కురిపించి వారి భవిష్యత్ జీవితం ఆనందమయం కావాలని ఆకాంక్షించారు. ఇతరత్రా వివాహ వేదిక సందడితో కళకళలాడగా, సంప్రదాయ రీతిలో జరిగిన కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.



# మాలే గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

ప్రజాభూమి తొండూరు:



తొండూరు మండలం మల్లేల గ్రామంలో ఆదివారం ఉదయం నుంచే భక్తి పర్వదినం అలుముకుంది. మల్లేల కొండలో వెలసిన మాలే గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా జరిగి, భక్తుల కనుల పండుగగా నిలిచాయి.అందమైన పూలతో, పండ్లతో, ఆకులతో అలంకరించిన అమ్మవారి విగ్రహం భక్త హృదయాలకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది. పూజారులు సంప్రదాయ మంత్రోచ్చార ణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, గ్రామస్తులు విశేషంగా పాల్గొన్నారు. అనంతరం మంగళహారతులతో గ్రామం మొత్తం భక్తి ఘోషలతో మార్మోగిపోయింది.అమ్మవారికి నైవేద్యంగా అన్నం, కొబ్బరి, పాలు, పండ్లు సమర్పించారు. గ్రామానికి మంచి జరగాలి, పంటలు పుష్కలంగా పండాలి, అన్ని ఇళ్లలో ఐశ్వర్యం నెలకొనాలని భక్తులు చేతులు జోడించి ప్రార్థనలు చేశారు. సంప్రదాయం, సంస్కృతి, భక్తి అన్ని కలబోసుకున్న ఈ వేడుక గ్రామ ఆధ్యాత్మికతను మరింతగా వెలిగించింది.

# మాంసం దుకాణాలపై ఆకస్మిక తనిఖీ

- పంచాయతీ ఈవో నాగభూషణం రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలో ఆదివారం తెల్లవారు జామున నాలుగున్నర గంటలకు పలు మాంసం దుకాణాలపై పంచాయతీ ఈఓ ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇందులో ప్రత్యక్షంగా 8 గొర్రెలను చనిపోయిన వాటిని, అలాగే ఫ్రిడ్జ్ లో నిలువ ఉంచిన మాంసాహారాన్ని కల్తీ చేసి అమ్ముతూ ఉండడం గమనించిన పంచాయతీ ఈవో నాగభూషణం రెడ్డి వాటిపై దాడి నిర్వహించి చెడిపోయిన మాంసాహారాన్ని కాల్చి దహనం చేశారు. ఈ సందర్భంగా మాంసం కొనుగోలు దారులు సమిష్టిగా ఏకమై తరచూ ఇలాంటి దాడులు నిర్వహించకపోతే ఆంత్రాక్స్ లాంటి వ్యాధి ప్రభలే అవకాశం ఉందని దయవుంచి ఇలాంటి దాడులు తరచూ నిర్వహిస్తూ ఉండాలని ప్రజలు పంచాయతీ ఈఓ ని కోరారు. ఈ దాడులపై ఈవో చేస్తున్న చర్యలను పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ఆమ్ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్ రావుని సన్మానించిన బిజెపి నాయకులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ళకు నూతనంగా వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్రావుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ భర్త నాగేంద్ర, బిజెపి ఓబీసీ రాష్ట్ర నాయకులు రమణాచారి, అసెంబ్లీ కో కన్వీనర్ పల్లెం శెట్టి పందరి, మండల ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసులరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పోకల బ్రహ్మయ్య. కందుకూరి చెన్నయ్య. మండల నాయకులు తమ్మిశెట్టి రమణయ్య. మాజీ మండల ప్రధాన కార్యదర్శి వంకదారి జయరాం. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సత్య సాయిబాబా శతవర్ష జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలో భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతవర్ష జన్మదినోత్సవ వేడుకలు 19వ తేదీ నుండి 23వ తేది వరకు 5 రోజుల పాటు ఘనంగా నిర్వహించామని వేంపల్లె సత్య సాయి సేవా సమితి కన్వీనర్ కుంచా సాయినాథ్ తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం వేంపల్లెలోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో స్వామివారి శతవర్ష జన్మదినం సందర్భంగా ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, అభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.

అనంతరం పట్టణ పురవీధుల్లో సాయిబాబా పాటలతో కోలాటం, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయంలో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా 19వ తేది అంతర్జాతీయ శ్రీ సత్యసాయి మహిళా దినోత్సవం, 20వ తేది ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం, 21వ తేది సత్యసాయి ప్రేమతురు (స్థానిక దేవాలయాల్లో చెట్లు నాటే కార్యక్రమం), 22వ తేది బీదలకు వస్త్రదానం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఊరేగింపులో పాల్గొన్న ఎంపీడీవో కుళాయమ్మ, పంచాయతీ ఈవో నాగభూషణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ఆర్యవైశ్యుల సేవా గుణం......

**ఘనంగా శ్రీ క్షీరపుర అన్నదాన సమాజ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం.**

**ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు**

ఆర్యవైశ్యుల్లో సేవా గుణం ఎక్కువగా ఉంటుందని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో శ్రీ క్షీరపుర అన్నదాన సమాజ నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాలకొల్లులో సేవా కార్యక్రమాలు నిర్వహించే సంస్థల్లో శ్రీ క్షీరపుర అన్నదాన సమాజం ఒకటని... అటువంటి సంస్థకు మంచి పేరు తీసుకువచ్చేలా నూతన ధర్మకర్తల మండలి కృషి చేయాలన్నారు. ధర్మకర్తల మండలి చైర్మన్ తెలనాకుల కోటేశ్వరరావు మరియు సభ్యులతో మంత్రి రామానాయుడు ప్రమాణస్వీకారం చేయించి అభినందించారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు గండేటి వెంకటేశ్వరరావు గాదిచిన వెంకన్న ధనాన్ని సూర్య ప్రకాష్ మండాది అవినాష్ అల్లం తాతాజీ మల్లుల వెంకట్ ముప్పిరి సత్యనారాయణ కొల్లు పవన్ కర్నేన గౌర్నాయుడు జగ్గురోత్ రాంబాబు పొట్లూరు వెంకటరమేష్ , పొట్నూరి శ్రీనివాస్ తులా రామలింగేశ్వరరావు ఉన్నమట్ల కపర్తి జక్కంపూడి కుమార్ కొల్లికొండ కుమార్ బిరుదుకోట సోమశేఖర్ మల్లంపల్లి పకీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ అండ్ డైనమిక్ లీడర్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిర్రి బాలరాజు

**ప్రజాభూమి ప్రతినిధి జంగారెడ్డిగూడెం**



జంగారెడ్డిగూడెం జడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ పుట్టినరోజు వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు
జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురంలో జడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బాబ్జీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా సాయి స్ఫూర్తి హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును ఎమ్మెల్యే బాలరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం శ్రీనివాసపురం గ్రామంలో ఏర్పాటు చేసిన పలు రహదారి అభివృద్ధి పనులను ఎమ్మెల్యే చేతుల మీదగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి కూటమి నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు

## పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే లు

**సొంగా రోషన్ కుమార్ చిర్రి బాలరాజు బోలిశెట్టి శ్రీనివాస్**

**ప్రజాభూమి ప్రతినిధి జంగారెడ్డిగూడెం**



జంగారెడ్డిగూడెం మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లు
శ్రీనివాసపురం మైసన్నగూడెం గ్రామాల్లో సిసి రోడ్లు పామాయిల్ ఫ్యాక్టరీ రోడ్డు కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు రూ. 3 కోట్లతో నిర్మాణం కానున్న సీసీ రోడ్లు ఇతర కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బోలిశెట్టి శ్రీనివాస్ చింతలపూడి నియోజకవర్గం లో ఇప్పటి వరకు రూ. 30 కోట్లతో సీసీ రోడ్లు రూ. 80 కోట్లతో బీటీ ఆర్ అండ్ బీ రోడ్లు నిర్మాణం ఎమ్మెల్యే సొంగా రోషన్ త్వరలో నాలుగు మండలాల్లో అన్ని రహదారులు పూర్తి చేస్తాం అని తెలిపిన చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ కూటమి ప్రభుత్వం అంటే మాటలు కాదు చేతలు ప్రభుత్వం అని వెల్లడి చింతలపూడి నియోజకవర్గంలో ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కారం చూపుతామని ఈ సందర్భంగా తెలియజేశారు

## ఏపీ లో నిరుద్యోగులకు భలే న్యూస్.. లక్ష ప్రభుత్వ ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్! శాఖల వారీగా ఖాళీలు ఇవే

**ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏ క్షణమైనా జాబ్ క్యాలెండర్ ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే విభాగాల వారీగా ఖాళీల సమాచారాన్ని సేకరించింది. ఆయా శాఖల్లో మంజూరైన పోస్టులు, ఖాళీలు, కాంట్రాక్టు ఉద్యోగుల పూర్తి వివరాలను సేకరించే పనిలో పడింది. ఇందుకు సంబంధించిన వివరాలను ఆర్థిక శాఖ ఆధ్వర్యంలోని నిధి హెచ్ఆర్ఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేయిస్తోంది. ఇప్పటికే కొన్ని విభాగాలు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసింది. మరికొన్ని ప్రాసెస్‌లో ఉన్నాయి. ఇందులో ఖాళీల వివరాలను ఆయా విభాగాధిపతులు నిర్ధారించాల్సి ఉంది. అందిన మాచారం మేరకు అన్ని శాఖల్లో దాదాపు 30 శాతం మేర ఖాళీలు ఉన్నట్లు తెలుస్తుంది. వీటిలో కొన్ని పోస్టుల్లో కాంట్రాక్టు ఉద్యోగులు పని చేస్తున్నారు. డీఆర్‌కు వచ్చే ఖాళీలు 99 వేల వరకు ఉండే అవకాశం ఉంది. మరో 24 విభాగాలు ఖాళీల వివరాలను నిర్ధారించలేదు. అలాగే ఇంకో 21 శాఖల వివరాల నమోదు ప్రాసెస్‌లో ఉంది. ఇవన్నీ పూర్తయితే మొత్తం ఖాళీల లెక్క ఓ కొలిక్కి వస్తుంది.విభాగాల వారీగా ఖాళీల వివరాలు ఇవే..రెవెన్యూ శాఖలో మొత్తం 13 వేల ఖాళీలు ఉన్నాయి. ఈ శాఖలోని 4,787 ఖాళీలను అధికారులు నిర్ధారించారు. ఇందులో నేరుగా నియామకాలకు వచ్చేవి 2,552 వరకు పోస్టులు ఉన్నాయి. ఉన్నత విద్యా శాఖలో 7 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విశ్వవిద్యాలయాల్లో 3 వేలకు పైగా ఉన్న ఖాళీలను కోర్టు కేసులు తొలగించి భర్తీ చేసేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టింది. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో ఉన్న 27 వేల ఖాళీల్లో 23 వేల పోస్టులను నియమించుకునే అవకాశం ఉంది. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగంలో 4 వేలకు పైగా ఖాళీలు ఉండగా.. వీటిల్లో 2,600 పోస్టులు నియామకాలకు సిద్ధంగా ఉన్నాయి. వ్యవసాయ శాఖలో 3 వేలకు పైగా ఖాళీలుండగా.. వీటిలో డీఆర్ పోస్టులు 2,400 వరకు ఉన్నాయి. పంచాయతీరాజ్ శాఖలో 26 వేల వరకు పోస్టులు భర్తీ చేసే అవకాశం ఉంది. మరో మూడు వేల పోస్టులను ఇన్‌సర్వీస్ పదోన్నతులతో భర్తీ చేస్తారు. మహిళ, శిశు, విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్స్ విభాగంలో 2,400 ఖాళీలు ఉన్నాయి. వీటిలో 1,820 పోస్టులు భర్తీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి.పాఠశాల విద్యలో బోధన, బోధనేతర అన్ని రకాల ఖాళీలు కలిపి 30 వేల వరకు ఉండొచ్చని అంచనా. ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖలో 10 వేల వరకు పోస్టులు ఉండే అవకాశం ఉంది. ఇక పాఠశాల విద్య శాఖతో సహా దాదాపు 24 విభాగాల్లో ఖాళీల వివరాలను ఇంకా నిర్ధారించలేదు. వీటన్నింటి లెక్కలు తేలితే నిరుద్యోగుల ఆశలు మళ్లీ చిగురించే అవకాశం ఉంది.




## హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు

**ప్రజాభూమి ప్రతినిధి జంగారెడ్డిగూడెం**

జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం జడ్పిటిసి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ తాడేపల్లిగూడెం శాసన సభ్యులు బొల్లిశెట్టి



శ్రీనివాస్ కూటమి నాయకులు శ్రీనివాసపురం గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయస్థాయి యు/17 బాస్కెట్బాల్ పోటీలకు కొవ్వలి విద్యార్థి ఎంపిక

**ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి**




21/11/25 నుండి 23/11/25 వరకు ఏలూరు జిల్లా నూజివీడు బిస్ స్కూల్ నందు రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ టోర్నమెంట్అండ్ సెలక్షన్స్ లో ఎస్ వి ఎస్ ఆర్ బి జడ్పీహెచ్ఎస్ కొవ్వలి స్కూల్ క్రీడాకారుడు ఈ.చార్లెస్ వెస్లీ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కాబడ్డారు.
ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జట్టు నుండి పాల్గొని మంచి క్రీడ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించినాడు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎల్ ఎన్ వి జి శర్మపి డిలు జే, .సురేష్ కుమార్ శ్రీగవ్వా శ్రీనివాసరావు అభినందించారు.

## దేవుని సేవ దీవెనకరం

**ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి:**



ఆధ్యాత్మిక చింతన నిబద్ధత సేవాభావంతో దేవుని సేవ దీవెనకరమని ఆర్ సి యం ఏలూరు పీఠం వికార్ జనరల్ డాక్టర్ ఫాదర్ పి బాల అన్నారు. ఆదివారం సోమవరప్పాడు సెంట్ జాన్స్ బిఈడి కళాశాలలో 15 మంది ఫాదర్ లతో కలిసి డాక్టర్ బాల దివ్యపూజ బలి అర్పించారు. ఫాదర్ తోట గాబ్రియేలు ఫాదర్ మోజెస్ ఫాదర్ బాబు జార్జి మాట్లాడుతూ దేవుని సేవలో ఆధ్యాత్మిక విద్య వైద్య మౌలిక వసతుల కల్పన సేవా రంగాల్లో 38 సంవత్సరాలు వివిధ హెూదాల్లో ఏలూరు పీఠంలో దేవుని సేవలు అందించిన డాక్టర్ బాల అభినందనలు అన్నారు. అనంతరం ఏలూరు పీఠం ప్రజలు వివిధ కారణాలవల్ల అనారోగ్యంతో ఉన్న బాధితుల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## జగన్నాధపురంలో మెగా ఉచిత వైద్య శిబిరం

**ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి**



బెయేర్షెబా మినిస్ట్రీస్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 26వ తారీకు నుంచి 30వ తారీకు వరకు సిల్వర్ జూబ్లీ వేడుకలు జరగబోతున్నయాని బెయేర్షెబా మినిస్ట్రీస్ సంస్థల అధినేత, ప్రముఖ దైవజనులు పాస్టర్ సాల్మన్ రాజు తెలిపారు.ఈ వేడుకలను పురస్కరించుకుని ఉచిత మెగా వైద్య శిబిరాన్ని దెందులూరు నియోజకవర్గం లోని పెదవేగి మండలం జగన్నాధపురం గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసామని బెయేర్షెబా మినిస్ట్రీస్ అధినేత సాల్మన్ రాజు తెలిపారు. ఈ శిబిరాన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేదలందరూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని దైవజనులు పాస్టర్ సాల్మన్ రాజు తెలిపారు. ఈనెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు బెయెర్షెబా క్రిస్టియన్ సంస్థలను ఏర్పాటు చేసి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు పలు సేవా కార్యక్రమాలు విద్య వైద్య తదితర సేవా కార్యక్రమాలను సైతం నిర్వహిస్తున్నామని బెయెర్షెబా మినిస్ట్రీస్ సంస్థల అధినేత సాల్మన్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ను ఆహ్వానించారు. ఈ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రభాకర్ దైవజనులు సాల్మన్ రాజు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం లో ప్రముఖ వైద్యులు డాక్టర్ జి నవీన్ కుమార్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ హేమలత కంటి వైద్యం నిపుణులు డాక్టర్ లక్ష్మీ కిరణ్ గైనకాలజిస్టు 2000 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళజోళ్లను అందజేశారు .గుండె ఈసీజీ బ్లడ్ షుగర్ తదితర పరీక్షలో నిర్వహించి వారికి ఉచితంగా మందులు అందజేశారు ఈ వైద్య శిబిరంలో సత్యజోని ప్రివెంటివ్ కార్డియాక్ సెంటర్ రవి కిరణ్ కంటి ఆసుపత్రుల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రముఖ దైవజనులు ఫాదర్ సల్మాన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## అట్టహాసంగా ఎలమంచిలి మండలం టిడిపి అనుబంధ కమిటీల ప్రమాణస్వీకారం

**భారీ ర్యాలీలో పాల్గొన్న మంత్రి నిమ్మల రామానాయుడు**

**ప్రజాభూమి ప్రతి నిధి,పాలకొల్లు**



పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం టిడిపి అనుబంధ కమిటీల ప్రమాణస్వీకారం ఆదివారం సాయంత్రం యలమంచిలి లో అట్టహాసంగా సాగింది. ముందుగా మేడపాడు గ్రామం నుంచి ఎలమంచిలి వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పాల్గొని స్వయంగా మోటార్ సైకిల్ నడుపుకుంటూ ఎలమంచిలిగ్రామం వరకు వెళ్లారు. ఆయన వెంట ఎలమంచిలి మండలం టిడిపి అధ్యక్షుడు మామిడి శెట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, కడలి గోపి, మేడపాడు గ్రామ టిడిపి అధ్యక్షుడు చల్లా కిరణ్ కుమార్, అధిక సంఖ్యలో మోటార్ సైకిల్ నడుపుకుంటూ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వదేశీ మంత్రంతో దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరుద్దాం...

**పోలవరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ.**

**ప్రజాభూమి, బుట్టాయగూడెం.**



దేశ సరిహద్దులను దాటి ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత సైన్యం శత్రువులపై విజయం సాధిస్తే, స్వదేశీ మంత్రంతో దేశంలోపల ప్రజలందరూ దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరిచి, దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిర్మాణం చేయాలని పోలవరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ పిలుపునిచ్చారు. మండలంలోని సీతప్పగూడెంలో ఆదివారం ఇంటింటా ప్రచారంలో భాగంగా స్వదేశీ స్వాభిమానం - స్వావలంబన అంశాలతో ప్రతి కుటుంబాన్ని చైతన్యపరిచే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కొండేపాటి మాట్లాడుతూ స్వదేశీ వస్తు వినియోగాన్ని ప్రోత్సహించి, ముందుకు పయనిస్తే మనదేశంలో నూతన పరిశ్రమలను స్థాపించి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవచ్చని అన్నారు. దేశంలో ఆర్థిక స్వయం సమృద్ధి సాధించినప్పుడు మాత్రమే ఏ దేశమైనా అంతర్జాతీయ వేదికలపై తన వాణిని బలంగా వినిపించగలరు అని వివరించారు. ఇతరులపై ఆధారపడటం తగ్గించి, స్వయం సమృద్ధి సాధించినప్పుడే ఏ దేశమైనా ఆర్థికంగా అభివృద్ధి సాధించగలరని చెప్పారు. జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షురాలు వంకా కాంచనమాల మాట్లాడుతూ స్వదేశీ స్వాభిమానం అంటే దేశ ఉత్పత్తులను ప్రోత్సహించడం మాత్రమే కాదు, మన దేశ భవిష్యత్తుకు మార్గ నిర్దేశం చేసే ఒక ఆర్థిక, దౌత్యపరమైన ప్రస్థానానికి ప్రారంభమవుతుందని అన్నారు. పండుగ, వేడుక ఏదైనా స్వదేశీ వస్త్రాలు, అలంకరణ వస్తువులు, బహుమతులు, ఈ దేశంలో తయారయ్యే వాటికే ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. స్వదేశీ స్వాభిమానం అంటే అంతర్జాతీయ వాణిజ్యాన్ని పూర్తిగా నిలిపివేయడం కాదని, అంతర్జాతీయంగా పోటీ పడగలిగే విధంగా మన దేశీయ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యురాలు పులపర్తి స్వరాజ్యలక్ష్మి, ఓ బి సి మోర్చా సభ్యుడు పిల్లి అరవాల రాజు, ఎస్సీ మోర్చా సభ్యుడు జాలపర్తి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు రాజు మహెూత్సవం ర్యాలీ

**ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి**



దెందులూరు లో ఆదివారం క్రీస్తు రాజు మహెూత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆర్ సి ఎం దెందులూరు ప్యారిస్ ప్రీస్ట్ ఫాదర్ గోడి అమ్మన్ రాజా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. అన్ని వీధుల మీదుగా ర్యాలీ నిర్వహించారు. తొలుత చర్చిలో క్రీస్తు రాజు మహెూత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రామారావు గూడెంలో రామారావు గూడెం లో క్రీస్తు రాజు మహెూత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు .ఆర్.సి.యం ఉపదేశి తానికొండ లాజరు క్రీస్తు రాజు ప్రతిమకు పూలమాలలు వేసి ఘనపరిచారు .అనంతరం సంఘస్తులు కలిసి ర్యాలీ చేశారు.

## మనుషుల్లో ప్రేమా, సేవాభావం ఉన్నంత వరకు శ్రీసత్యసాయి బాబా మనమధ్యే ఉంటారు

**ప్రతి ఒక్కరూ తమకు తోచిన సేవలు చేసినప్పుడే జీవితం సార్థకత చేకూరుతుంది.**

**శ్రీ సత్యసాయి ట్రస్టులో విద్యా, వైద్యం, సేవా కార్యక్రమాలు ప్రపంచస్థాయి ప్రమాణాలతో అందించడం చారిత్రాత్మకం.**

**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**

**ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా**



జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో ఆదివారం శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వ పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. శ్రీసత్యసాయి బాబా జయంతి మహెూత్సవాలకు జ్యోతి ప్రజ్వలన చేసి, శ్రీ సత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాలలను వేసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, జిల్లా సత్యసాయి సేవా సంస్థ ప్రతినిధులతో కలిసి శ్రీ సత్యసాయిబాబా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు జిల్లాలో శ్రీసత్యసాయి బాబా 100వ పుట్టినరోజు సందర్భంగా శత జయంతి ఉత్సవాలను జిల్లాలో వాడవాడాలా ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. సాయిబాబా జన్మించి వంద సంవత్సరాలు అయినా ఈరోజు కూడా జన్మదిన వేడుకలు ఇంత ఘనంగా జరుపుకుంటున్నామంటే ఆయన చేసిన సేవా కార్యక్రమాలు నిదర్శనమన్నారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన సేవ చెయ్యాలని, అప్పుడే జీవితం సార్థకత చేకూరుతుందని బాబా చెప్పిన సందేశం ప్రతి ఒక్కరికి ఆలోచన కలుగుతాయని అన్నారు. విశ్వ వ్యాప్తమైన, ఏకమైన ఆధ్యాత్మిక సూత్రం ప్రేమ అని, ప్రపంచవ్యాప్తంగా భక్తులను తన ప్రేమ మార్గం వైపునకు నడిపించిన గొప్ప ఆధ్యాత్మిక వేత్త శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి సందర్భంగా వారికి ఇవే మా నమస్సుమాంజలి అని అన్నారు. మనుషుల్లో ప్రేమ ఉన్నంతవరకు సత్యసాయి బాబా మనమధ్యే ఉంటారని, బాబా చూపిన బాటలో మనమంతా పయనించాలని అన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో సత్యసాయి ట్రస్టులో విద్య, వైద్యం, సేవా కార్యక్రమాలు వేలకట్టలేనివి అని అన్నారు. పుట్టపర్తి ప్రశాంతతకు ఆలయం అని, భగవాన్ సత్యసాయి బాబాకే సాధ్యం అన్నారు. ఈరోజు కేవలం వేడుకలే కాదు, ఇది లోతైన, దైవిక కృతజ్ఞతా క్షణం మని, ప్రేమా, సేవా కార్యక్రమాలు, శాశ్వతమైన విలువలు ద్వారా మానవాళిని మార్చిన వందేళ్ల పవిత్ర చరిత్ర ప్రయాణం అన్నారు. మనం నిజం మాట్లాడితే, సత్యసాయి బాబా మనతోనే ఉంటారని, సేవే కులం, సమానత్వమే మతం, ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు పవిత్రమైనవి అని బోధనలు పవిత్రమైనవి అన్నారు. సత్యసాయి చూపించిన మార్గం అందరిని ప్రేమించు, అందరికి సేవచెయ్యి, ఎవరినీ బాధించకు ఆయన చూపిన బాటలు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. బాబా జీవితం సందేశం లోకానికి పాఠంగా నేర్పారని, నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఒక మారుమూల గ్రామంలో పుట్టిన ఒక దైవిక లక్ష్యం, నేడు ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మికత, సేవకు ప్రతి రూపంగా విరాజిల్లు తోందని అన్నారు. బాబాగారి జీవితం ఖండాలు, సంస్కృతులు, విశ్వాసాలు, వయసుతో సంబంధం లేకుండా లక్షలాది మందికి ప్రేరణగా నిలుస్తోందని అన్నారు. బాబా గారి బోధనలు ప్రపంచ ప్రేమ, సమానత్వం, స్వార్థరహిత సేవను నిర్వచిస్తూ ప్రతి మనిషికి సందేశం అందిస్తుందని అన్నారు. భగవాన్ చూపిన పవిత్ర మార్గాన్ని అనుసరిస్తూ శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్, శ్రీ సత్య సాయి సేవా సంస్థలు సమాజానికి విశేషమైన సేవలు అందించడం, బాబా చూపిన కరుణను మార్గదర్శకంగా తీసుకుని ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఆరోగ్య సంరక్షణను అందిస్తున్నారని తెలిపారు. సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ ద్వారా కీలకమైన శస్త్రచికిత్సలు చేస్తూ లక్షలాదిమందికి పునర్జన్మ నిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, ఏవో యన్.వి.నాంచారయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, శ్రీ సత్యసాయి సేవా సమితి ఏలూరు జిల్లా ఇంచార్జి సోడిశెట్టి శాంత కుమార్, ఏలూరు సమితి కన్వీనరు పైడేటి రామారావు, స్పిరిట్యువల్ కో- ఆర్డినేటరు డి.శ్రీనివాసాచార్యులు, సత్యసాయి సేవాసంస్థ కార్యకర్తలు, స్థానిక భక్తజనం, తదితర ప్రభృతులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా గణపతి హెూమం

**ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు**



పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం మేడపాడు గ్రామంలో అయ్యప్ప దీక్షా శిబిరం మందిరంలో ఆదివారం ఉదయం జరిగిన గణపతి హెూమం కన్నుల పండుగగా జరిగింది. ఆ గ్రామానికి చెందిన గుర్రాల వెంకట్రావు స్వామి ఆధ్వర్యంలో గణపతి హెూమం, భజన కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. పిండి శ్రీనివాస్ స్వామి, చల్లా నరేందర్ స్వామి, గంధం బాలాజీ స్వామి, అడబాల సుబ్రహ్మణ్యం స్వామి, మేకా వెంకట సూర్యనారాయణ స్వామి(సూరిబాబు ) స్వామి,42 మంది స్వాములు పాల్గొని పడి పూజలు , గణపతి హెూమంలు ఘనంగా నిర్వహించారు.

## నేడు ఉప ముఖ్యమంత్రి ద్వారకా తిరుమల పర్యటన

**సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తున్న జిల్లా అదునపు ఎస్పి సూర్య చంద్రరావు**

**ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా**




నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారకా తిరుమల మండలం ఐ యస్ జగన్నాధపురం రానున్న నేపథ్యంలో ముందస్తుగా భద్రతా ఏర్పాట్లను జిల్లా పోలీస్ అధికారులు పరిశీలించారు. ఆనంతరం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఐ. యాస్.జగన్నాధపురం గ్రామంలో జరిగే మీటింగ్ కు సంబంధించిన సభా వేదిక, కాన్వాయ్ రూట్, వీఐపీ ఎంట్రన్స్ మార్గం, పార్కింగ్ ప్రదేశాలు మరియు చుట్టు ఉన్న ప్రాంతములను జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ క్షుణ్ణంగా పరిశీలించారు. బందోబస్తు విధులలో పాల్గొనబోయే పోలీసు అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, బందోబస్తు విధులపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసింతవరకు బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అదనపు ఎస్పీ అడ్మిన్ ఆదేశించారు.



బందోబస్తు గూర్చి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ బందోబస్తు విధులలో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన స్థలానికి, నిర్దేశించిన సమయానికి విధులకు హాజరై ఉండాలని, వి.ఐ.పి రూట్ బందోబస్త్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాలలో భద్రతాపరమైన అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు తెలియచేసారు. ఎక్కడ అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సిబ్బంది అందరూ తమకు కేటాయించిన పాయింట్ల వద్ద అప్రమత్తంగా మెలగాలని సూచించారు. బయట నుండి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాలలోనే పార్కింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలోఏలూరు డీఎస్పీ డి శ్రావణ్ కుమార్ పోలవరం డీఎస్పీ ఎం వెంకటేశ్వరరావు సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## అక్రమ కనెక్షన్.. వదిలేసిన వైర్లు...ప్రాణం కోల్పోయిన పాడి ఆవు

**రైతు కుటుంబాన్ని కుదిపేసిన విద్యుత్ శాఖ నిర్లక్ష్యం**

**ప్రజాభూమి, ముదిగుబ్బ**



మండలంలోని కొడవండ్లపల్లి గ్రామంలో ట్రాన్స్కో అధికారుల నిర్లక్ష్యం మరోసారి ప్రాథమిక భద్రత ప్రమాణాలపై ప్రశ్నలను లేవనెత్తింది. నాలుగు నెలలుగా అక్రమంగా వేసిన తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ తొలగించకపోవడంతో పాడి ఆవు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందడం గ్రామంలో ఆగ్రహానికి దారితీసింది. చిత్రావతి పై బ్రిడ్జి నిర్మాణానికి ఉపయోగించిన విద్యుత్ కనెక్షన్ గుత్తేదారు పనులు ముగించి వెళ్లిపోయినా, విద్యుత్ వైర్లు మాత్రం అలాగే వేలాడుతూ ఉండటం గ్రామస్థులు ఎన్నిసార్లు గుర్తు చేసినా అధికారులు పట్టించుకోలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. అదే నిర్లక్ష్యం ఆదివారం ప్రమాదంగా మారింది. ఆవును మేపుతున్న పద్మావతమ్మ, నిర్లక్ష్యంగా వదిలిన వైర్లు తాకడంతో ఆవు క్షణాల్లోనే కుప్పకూలడం గ్రామంలో విషాదాన్ని నింపింది. ఆవు చనిపోతుండటాన్ని చూశిన రైతు కుటుంబం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఆవును రక్షించేందుకు ప్రయత్నించిన పద్మావతమ్మ కూడా షాక్‌కు గురవడం తో గ్రామస్తులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. పాడి ఆవు మృతితో రూ.1.10 లక్షల మేర నష్టం వాటిల్లిందని పద్మావతమ్మ భర్త కుల్లాయప్ప వాపోయాడు. "బ్రిడ్జి పనులు పూర్తయ్యాక గుత్తేదారు వెళ్లిపోయినా, ఎవరూ విద్యుత్ కనెక్షన్ తీసివేయలేదు. వైర్లు మా ప్రాణాల మీదే వేలాడుతున్నాయి" అని గ్రామస్థులు వాపోతున్నారు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసిన తర్వాత క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ పరిస్థితిని తెలుసుకొని పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి రైతు కుటుంబానికి న్యాయం జరిగేలా బాధ్యులపై చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తామని భరోసా ఇచ్చారు. గ్రామస్తులు ఈ ఘటన గ్రామానికి హెచ్చరికగా మారాలని, భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యానికి చోటువ్వకుండా ట్రాన్స్కో అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## .నేటి నుండి ఇంటింటా సర్వే

**–మండల వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



"రైతన్న మీకోసం" అనే కార్యక్రమంలో భాగంగా సోమవారం నుండి రైతుల ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్ తెలిపారు. ఈ రైతుల సర్వే డిసెంబర్ 2వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో రైతును రాజును చేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రస్తుతం ఏం చేస్తోంది, రానున్న 5 ఏళ్లలో ఏం చేయబోతుందో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారుల ద్వారా వివరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వారం రోజుల పాటూ ప్రతి రైతు సేవా కేంద్రంలో గ్రామాలలో ప్రతిరోజూ రైతుల ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుంది, మండలంలోని మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొని మీ కోసం వారోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు.

## కూటమి ప్రభుత్వ మెడల వంచుతాం

**–32వ వార్డులో కోటి సంతకాల సేకరణ**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చర్యలను ఉపసంహరించే వరకు వైకాపా పోరాటాలు సాగిస్తుందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి పేర్కొన్నారు. ఆదివారం హిందూపురం పట్టణంలోని 32వ వార్డు అహ్మద్ నగర్ లో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైకాపా నాయకులు దీపికాకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, 2029లో వైఎస్సార్సీపీ కార్యకర్తల పాలన ప్రారంభమవుతుందన్నారు. జగన్ 2.0 కి రథసారథులు కార్యకర్తలే అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాలతో కూటమి మెడలు వంచుతామని తెలిపారు. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలకు పునాది రాళ్లు వేయగా అందులో 5 మెడికల్ కళాశాలలు ప్రారంభమయ్యాయన్నారు. పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని అందని ద్రాక్షగా మార్చడమే చంద్రబాబు ధ్యేయంగా పెట్టుకున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వ మెడలు వంచేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పీపీపీ విధానం రద్దుకు కోటి సంతకాల సేకరణ కార్యాచరణ చేపట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమ పనులు అంతంత మాత్రమేనని, కూటమిని కూకటి వేళ్లతో పీకేందుకు రాష్ట్ర ప్రజానీకం సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం వార్డులలో కమిటీలను ఏర్పాటు చేసి, రచ్చబండ కార్యక్రమంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని, హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా దీపికను అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు ఇన్చార్జ్ హుమాయున్, టౌన్ కన్వీనర్ మున్సూర్, కౌన్సిలర్ ఆసిఫ్, రాష్ట్ర మైనార్టీ సెల్ సహాయ కార్యదర్శి ఫరూక్, నియోజకవర్గ యువజన నాయకులు మనోజ్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ సలాం, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు కదీర్, నియోజకవర్గ గ్రీవెన్స్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ రహమత్, వార్డు ఇన్చార్జ్ అయూబ్ బేగ్, స్థానిక నాయకులు నూరు, జుబైర్, హరూన్, దాదు, బాబా, సుహైల్, గౌస్, సల్మాన్, అమర్, ముజామిల్, నద్దు, ఉమా, అల్తాజ్, ఇమ్రాన్, ఆఫ్రిద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ హండ్రడ్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం పట్టణంలోని గ్లోబల్ హండ్రడ్ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం ఫుడ్ ఫెస్టివల్ జరిగింది. ప్రధానోపాధ్యాయులు మౌలానా ఇస్మాయిల్ అధ్వర్యంలో జమాత్ ఏ అహలే హదీస్ జిల్లా అధ్యక్షుడు మౌలానా ఉస్మాన్ ఘనీ ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభించారు. పలువురు మంది విద్యార్థులు శాఖాహార, మాంసాహార, దేశ విదేశీ రుచికరమైన వంటలను తయారు చేసి ప్రదర్శించారు. ఆయా వంటకాల ప్రాముఖ్యత, లాభాలు ఆరోగ్య ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్, రామచంద్ర నాయక్, మౌలానా ఇర్ఫాన్ హాఫీజ్ అలీ, మెడికల్ రూహెల్, అల్ అమీన్ రియాజ్, ముతవల్లి ఫయాజ్, డాక్టర్ ఉజేర్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం రైల్వే స్టేషన్ పరిధిలో రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ శశి కుమార్ తెలిపారు. మృతుడి వయసు సుమారు 60 సంవత్సరాలు ఉంటుందన్నారు. మక్కాజి పల్లి నుండి నాగసముద్రం వైపు వెళ్లే రైలు పట్టాలపై తలపై ఎడమవైపు దెబ్బ తగిలి ట్రాక్ మధ్యలో చనిపోయి పడి ఉన్నట్లు తెలిపారు. రైల్వే కీ మాన్ గమనించి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని చేరుకుని పరిశీలించినట్లు తెలిపారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడి షర్టు జేబులో రెడ్డిపల్లి గ్రామం, రొద్దం మండలం కె. వెంకటేష్, లక్ష్మన్న, ఆనందమ్మ అని పేర్లు రాసి ఉన్న కాగితం లభ్యమైనట్లు తెలిపారు. మృతుడిని గుర్తించగలిగిన వ్యక్తులు పెనుకొండ ప్రభుత్వాసుపత్రిలో సంప్రదించాలని ఆయన సూచించారు.

## "అనంత"లో ఘనంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

**సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, సేవ భగవాన్ శ్రీ సత్య సాయి మార్గదర్శనం.. ఆదర్శనీయం.. అనుసరణీయం**

**జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**ప్రజాభూమి, ప్రత్యేక ప్రతినిధి అనంతపురము**



భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆంధ్రప్రదేశ్ లోని పుట్టపర్తి నందు జన్మించారనీ, ఆయన ఆధ్యాత్మిక బోధనలు, మానవతా సేవలకు ప్రసిద్ధి చెందారని, చిన్నతనంలోనే తన ఆధ్యాత్మిక మిషన్‌ను ప్రకటించి సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, సేవ అనే సూత్రాల ద్వారా మానవాళిని ఆధ్యాత్మికంగా పునరుజ్జీవింపజేయాలనే సంకల్పంతో విశ్వ వ్యాప్తంగా తన బోధనలు, సేవలను విస్తరింపచేశారని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర వేడుకగా అధికారికంగా నిర్వహించాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం అనంతపురము నగరములోని జిల్లా కలెక్టరేట్ లో ఉన్న రెవెన్యూ భవన్ నందు అనంతపురము జిల్లా యంత్రాంగం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, శ్రీ సత్య సాయి సేవా సమితి సభ్యులు, జిల్లా అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి, సత్యసాయి బాబా గారి చిత్రపటానికి పుష్పమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించుకోవడం ఎంతగానో సంతోషంగా ఉందన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనలు విశ్వ ప్రేమ, సేవ, శాంతి అనే భావాలను విస్తరింపచేశాయని "లవ్ ఆల్.. సర్వ్ ఆల్, హెల్ప్ ఎవర్.. హర్ట్ నెవర్.., మై లైఫ్ ఈజ్ మై మెసేజ్ అనే సందేశం అందించారని, ఆయన జీవితం మనందరికీ ఒక సందేశం అని అన్నారు. అనంతపురం జిల్లాకు త్రాగు నీరు అందించడం వంటి అనేక కార్యక్రమాలు వారి సేవా తత్పరతకు గొప్ప నిదర్శనం, అనేక మందికి ప్రేరణ అని తెలిపారు. శ్రీ సత్యసాయి బాబా సేవలను, స్ఫూర్తిని కొనసాగిద్దామని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. డిఆర్ఓ ఎ.మాలోల, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్, ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్ సంక్షేమ కార్పొరేషన్ చైర్ పర్సన్ స్వప్న, వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా లక్ష్మి నరసింహ మూర్తి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవి కుమార్, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీ నరసింహులు, రజక సంక్షేమ కార్పొరేషన్ నుండి పరమేశ్వర్, ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ కమలమ్మ, వెంకటప్ప ఏపీ స్టేట్ ఆర్యవైశ్య సంక్షేమ కార్పొరేషన్ తదితరులు మాట్లాడారు. జిల్లా సత్య సాయి సేవా సమితి నుండి పలువురు మాట్లాడుతూ, వారి భావాలను వ్యక్తం చేస్తూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సాక్షాత్తు దైవ స్వరూపులు అని పేర్కొన్నారు. వారు ఎన్నో మహిమలు చూపించారనీ, వారి ప్రబోధనలు విశ్వ వ్యాప్తంగా ప్రసిద్ధి అని కొనియాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సత్య సాయి జయంతిని రాష్ట్ర వేడుకగా నిర్వహించడం హర్షణీయమని అన్నారు. ఈ సందర్భంగా సత్య సాయి బాబా భజనలు, కీర్తనలు పలువురు సాయి సేవా బృందం చేశారు. మహా మంగళ హారతితో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు డా.ఆర్.రామచంద్ర మూర్తి, కన్వీనర్ నరసింహప్ప, సత్యసాయి జిల్లా బాల వికాస్ సమన్వయ కర్త గీతా సుకుమార్, ఆధ్యాత్మిక కో ఆర్డినేటర్ గంగాధర్ పలువురు జిల్లా అధికారులు జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిని ఖుష్బూ కొఠారి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాలకొండయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బీసీ కార్పొరేషన్ ఈడి, డివిఇఓ, కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, సత్య సాయి సేవా సమితి సభ్యులు, పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు

**పాల్గొన్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ముఖ్యులు..**

**సాయిబాబా సేవలు ఎనలేనివి.. సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఈ సేవలు కొనసాగుతాయన్న ప్రముఖులు**

**ప్రజాభూమి, ప్రత్యేక ప్రతినిధి, అనంతపురము**



భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి మహోత్సవాలు పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయం హిల్ వ్యూ స్టేడియంలో ఆదివారం అత్యంత వైభవంగా, కనువిందుగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ ఉత్సవాల్లో భారతఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, త్రిపుర గవర్నర్ ఇంద్రసేన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్, తమిళనాడు మంత్రి శేగరబాబు, హైకోర్టు చీఫ్ జస్టిస్‌లు, శ్రీ సత్య సాయి సంస్థకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి తో పాటు ముఖ్యమంత్రులు, ముఖ్యులు సాయిబాబా సేవలను కొనియాడారు. భగవాన్ సత్య సాయి బాబాను శాంతి, ప్రేమ, నిస్వార్థ సేవల ప్రతిరూపంగా అభివర్ణిస్తూ, "లవ్ ఆల్.. సర్వ్ ఆల్, హెల్ప్ ఎవర్.. హర్ట్ నెవర్" వంటి బోధనలు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేస్తున్నాయన్నారు. శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ దేశవ్యాప్తంగా అందిస్తున్న మహత్తర సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. సత్య సాయి బాబా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మారుమూల గ్రామంలో జన్మించి సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసలను ఈ భూగోళం పైన, విశ్వవ్యాప్తం చేశారన్నారు. సూర్యచంద్రులు ఉన్నంతకాలం శ్రీ సత్య సాయి బాబా సేవలు కొనసాగుతాయని, ప్రతి మనిషి సాయిబాబా చూపిన మార్గంలో పయనించి శాంతిని నెలకొల్పాలని ఆకాంక్షించారు.

## ముదిగుబ్బ మండలంలోఘనంగా సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు

**ప్రజాభూమి, ముదిగుబ్బ**



ముదిగుబ్బ మండల వ్యాప్తంగా ఆదివారం శ్రీ భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ముదిగుబ్బ, మలకవేమల, గాండ్లవారిపల్లి, సంకేపల్లి, మర్తాడు, దొరిగల్లు, మల్లేపల్లి, యనుములవారి పల్లి, ఎస్ బ్రాహ్మణపల్లి గ్రామాల్లో భక్తులు సత్యసాయి బాబా చిత్రపటానికి ప్రత్యేక పూజలు అందించారు. గ్రామాల వారీగా భజన కార్యక్రమాలు నిర్వహించగా, పలుచోట్ల పల్లకి ఊరేగింపులు కూడా జరిగాయి. కొన్ని గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో వాసు మెడికల్స్ ప్రతినిధులు, బండి మల్లికార్జున, ఆర్యవైశ్య సంఘం నాయకులు కృష్ణం మహేష్ కుమార్, జె. సూర్యనారాయణ, రాధా, వసుంధర, కొత్త శ్రీనివాసులు, గుత్తా సురేంద్ర నాయుడు, మదాసు గంగాద్రి, శేఖర్, వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో ఘనంగా సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు.

**ప్రజాభూమి, ధర్మవరం**




శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి బాబా చేసిన సేవలు అనన్యమైన మని మరుపురాని మరి సాంస్కృతిక మండలి అధ్యక్షులు సత్రశాల ప్రసన్నకుమార్ కార్యదర్శి సోలిగాళ్ళ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పుట్టపర్తి బాబా శత జయంతి ఉత్సవాల్లో సందర్భంగా ధర్మవరం పట్టణంలోని సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో 2.500 మంది భక్తాదులకు ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. తొలుత బాబా చిత్రపటానికి పూలు వేసి ప్రత్యేక పూజలతో పాటు ఘనంగా నివాళులర్పించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా బాబా జయంతి వేడుకలను నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. పట్టణంలో ఎటు చూసినా బాబా జయంతి వేడుకలు నిర్వహించడం వారి ప్రేమకు నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి అంబటి సతీష్ కుమార్, సభ్యులు రామకృష్ణ, సత్రశాల అశ్వత్ నారాయణ, మాగులూరు అరవింద్, కలవల సాయిరాం, సోలిగాళ్ళ భార్గవ మణికంఠ, సత్రశాల వినయ్ కుమార్, సత్రశాల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రులను బలోపేతం చేయాలి

**–మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఉపసంహరించాలి**

**–సిపిఎం రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్**

**–పిపిపికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలకు పిలుపు**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**




రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన మెడికల్ కళాశాలల పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ (పిపిపి) విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని రాయలసీమ అభివృద్ధి వేదిక అధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య, ప్రజారోగ్యం కొనసాగించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వైద్య విద్యను పిపిపి పద్ధతిలో నిర్వహించాలని కూటమి ప్రభుత్వం తీసుకుందని సమావేశం పేర్కొంది. ఈ నిర్ణయం పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని అందోళన వ్యక్తం చేసిందని తెలిపారు. విలువైన ప్రజాధనాన్ని ప్రైవేట్ వ్యక్తులకు అతి చౌకగా కట్టబెట్టే పిపిపి విధానం వైద్యరంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరించడంలో భాగమని విమర్శించింది. దీనికి వ్యతిరేకంగా విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు చేస్తున్న ఐక్య ఉద్యవ నాలకు రాజకీయ పార్టీలు, మేధావులు అందగా నిలవాలని పిలుపునిచ్చింది. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ రాయలసీమ అభివృద్ధి వేదిక అధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని అదివారం పట్టణంలోని అల్ హిలాల్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తులుగా జెవివి కార్యదర్శి డాక్టర్ ఈటీ రామ్మూర్తి, సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి, ఆర్సిపి కార్యదర్శి ఏ.శ్రీనివాసులు ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ, పెనుకొండలోని వైద్య కళాశాలకు గత ప్రభుత్వం రూ.30 కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. ఇప్పుడు ప్రైవేటుకు ఇవ్వాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలన్నారు. కోవిడ్ సమయంలో ప్రభుత్వ అసుపత్రులు, వైద్య కళాశాలలే ప్రజలను ఆదుకున్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి మెడికల్ కళాశాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో ఫీజులు నామ మాత్రంగా ఉంటాయని, ప్రైవేటు పరమైతే లక్షలాది రూపాయల ఫీజులు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సంపద సృష్టిస్తాననే నినాదంతో ముందుకొచ్చిన చంద్రబాబు ప్రభుత్వం పిపిపి పేరుతో ప్రభుత్వ, ప్రజల సంపదను ప్రైవేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. గుజరాత్ లోని పిపిపి పద్ధతిలో ఏ కేటగిరిలో కనీస ఫీజు రూ.8 లక్షలు, బి కేటగిరీలో రూ.16 లక్షలు, సి కేటగిరీలో రూ.30 లక్షలు చొప్పున ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇలా అయితే డబ్బు ఉంటేనే చదువుకునే పరిస్థితి ఉంటుందన్నారు. ఆర్థిక భారంతో పాటు ప్రతిభ కూడా దెబ్బతింటుందని అందోళన వ్యక్తం చేశారు. వైద్య సీట్ల కోసం ప్రైవేట్ కళాశాలలు జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసి)కి తప్పుడు లెక్కలు చూపుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం దీనిపై పునరాలోచించి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి మాట్లాడుతూ, ప్రభుత్వ రంగంలో ప్రారంభమైన కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం దారుణమన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం పిపిపి విధానానికి కొత్త భాష్యం చెబుతూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రైవేట్ వారికి అప్పగించడం లేదని, ప్రభుత్వ రంగంలోనే ఉంటుందని, కేవలం నిర్మాణాలు మాత్రమే ప్రైవేట్ చేస్తోందని చెప్పి సమర్ధించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.

గత ప్రభుత్వం మెడికల్ కళాశాలల భవనాల నిర్మాణాలను కొంతవరకు పూర్తి చేసిందని, వాటిని చూపకుండా ఖాళీ స్థలాలను చూపిస్తూ తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. ప్రైవేట్ పరం చేయాలనుకున్న కళాశాలలు 30 నుంచి 50శాతం నిర్మాణం పూర్తయ్యాయని వివరించారు. ప్రజాధనంతో సేకరించిన స్థలాలను, నిర్మాణాలను కారుచౌకగా ప్రైవేట్ వారికి అప్పగించే ఈ విధానం ప్రభుత్వ సొమ్మును పెట్టుబడిదారుల పరం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60, 40 శాతం వాటాతో నిర్మించిన ఈ భవనాలను ప్రైవేట్ వారికి 60 ఏళ్లకు లీజుకు ఇవ్వాలనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఐదు వేల కోట్లు ఒకేసారి గాని లేదా రాష్ట్ర బడ్జెట్ లో ఏడాదికి రూ.600 కోట్లు కేటాయిస్తే ఐదే ళ్లలో ఈ భవనాలు పూర్తవుతాయని సూచించారు. విద్య, వైద్యం ప్రభుత్వ అధీనంలో ఉంటేనే మానవ అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రభుత్వ పిపిపి విధానానికి వ్యతిరేకంగా ప్రజలు, విద్యార్థులు, యువత ముందుకొస్తున్నారని చెప్పారు. స్థానికంగా ఎక్కడిక్కడ ప్రజా ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఆస్తిని కాపాడుకోవాలని కోరారు. ముఖ్య వక్తగా పాల్గొన్న డాక్టర్ ఈటీ రామ్మూర్తి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం పీపీపీ పద్ధతి ద్వారా వైద్య విద్యని పూర్తిగా ప్రైవేటు శక్తులకు ఇవ్వాలి అన్న నిర్ణయం మంచిది కాదన్నారు. పెనుకొండ పట్టణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలను కూడా 2023 లో గత ప్రభుత్వం ప్రారంభించి, సుమారు రూ.30 కోట్ల వరకు ఖర్చు పెట్టిందని, ఇంత ఖర్చు పెట్టి ప్రైవేట్ వ్యక్తలకు ఇవ్వాల్సిన అవసరం ఏముందని, తక్షణమే కూటమి ప్రభుత్వం, ప్రైవేటీకరణను విరమించు కోవాలని కోరారు. ప్రస్తుతం ప్రభుత్వ మెడికల్ కాలేజీల అవసరం చాలా వుందని, 500కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసి, వెనుకబడిన ప్రాంతం, కొత్త జిల్లా, పెనుకొండలో సత్వరం మెడికల్ కళాశాల నిర్మాణం ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఫీజులు వుండవు, ప్రభుత్వం బాధ్యత వహించి వైద్య సేవలు అందిస్తుందన్నారు. ఇక్కడ మెడికల్ కాలేజీ వస్తే సూపర్ స్పెషల్టిస్ గుండె, మూత్రపిండం, మెదడుకు, నాడి వ్యవస్థకు సంబంధించిన విభాగాలు వస్తాయని, పేద,మధ్య తరగతి ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీ వస్తే ఫీజుల భారం పడుతుందని, అరోగ్యం అత్యంత ఖరీదై పోతుందని, పిపిపి పరం చేయడం అంటే ఓట్లు వేసిన ప్రజలను మోసం చేయడమేనని, ప్రభుత్వం భాధ్యతల నుండి తప్పు కోవడం దుర్మార్గమని తెలిపారు. కార్పొరేట్ లకు వేలకోట్లు అప్పులు మాఫీ చేస్తారు కాని, మెడికల్ కాలేజీల నిర్మాణానికి 3వేల కోట్లు ఖర్చు చేయకపోవడం దివాలా కోరుతనానికి నిదర్శనమన్నారు. అదేవిధంగా పిపిపి మోడల్ సక్సెస్ కాలేదన్నారు.

ప్రపంచవ్యాప్తంగా కరోనా క్లిష్ట సమయాల్లో ఆదుకున్నది ప్రభుత్వ వైద్యమేనని. ప్రైవేట్ పరం చేస్తే పేదలకు, మధ్య తరగతికి విద్య, వైద్యం దూరం అవుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలను పిపిపి విధానం చేయకుండా నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అర్సిపి కార్యదర్శి ఏ.శ్రీనివాసులు, చైతన్య గంగిరెడ్డి ఇతర ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ, వైద్య కళాశాలల ప్రభుత్వ రంగంలో ఉంటే సేవా దృక్పథం ఉంటుందని, ప్రైవేట్ చేతుల్లో ఉంటే వ్యాపార దృక్పథం ఉంటుందని చెప్పారు. ఇప్పటికే భారంగా ఉన్న వైద్య ఖర్చులు ప్రైవేటీకరణతో భవిష్యత్తులో మరింత భారమవుతాయని అందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల పేదరికం ఇంకా పెరుగుతుందన్నారు. ముఖ్యమంత్రిగా 15 ఏళ్లుగా ఉన్న చంద్రబాబు నాయుడు ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ తీసుకురాలేదన్నారు. ఇప్పుడు ప్రభుత్వ అస్పత్రులను ప్రైవేట్ చేతుల్లో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. పార్టీ అధ్యక్షులు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీటి రామారావు ప్రైవేట్ లో ఉన్న వైద్య ఆస్పత్రులను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొస్తే చంద్రబాబు ప్రభుత్వ రంగాన్ని ప్రైవేట్ కు కట్టబెడుతున్నారని తెలిపారు. పెనుకొండతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పిపిపి విధానాన్ని విరమించి 10 వైద్య కళాశాలలను ప్రభుత్వమే నడపాలని, ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలని, అందుకు అవసరమైన ఉద్యమాలను చేపట్టాలని రౌంట్ టేబుల్ సమావేశం నిర్ణయించింది. ప్ర భుత్వ రంగంలోనే వైద్య విద్య, వైద్యాన్ని కొనసాగించాలంటూ సభ అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా అమోదించింది. ఈ సమావేశంలో జెవివి నాయకులు రామకృష్ణ, ఆర్. ఎస్.పి నాయకులు మారుతీ ప్రసాద్, యూటీఎఫ్ నాయకులు మూర్తి, మున్సిపల్ యూనియన్ నాయకులు మల్లయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, ఎస్ఎఫ్ ఐజిల్లా అధ్యక్షులు ఈరేష్, సిఐటియూ నాయకులు నందీశ్వర, జెవివి నాయకులు నాగిరెడ్డి, ఎ ఐటియూసి నాయకులు అశోక్ తో పాటు ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తూర్పుగోదావరి 6

సోమవారం 24 ,నవంబర్ 2025

## సిఐ బి. సూర్య అప్పారావు నేతృత్వంలో కార్డెన్ సర్చ్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



దేశంలో జరుగుతున్న మావోయిస్టు ఉగ్రవాదుల పెచ్చు పెరగడంతో దేశమంతా పోలీసులు జల్లెడ పడుతున్నారు. ఈ నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతానికి ముఖద్వారమైన ఏలేశ్వరంలో ఆకస్మికంగా ఆదివారం ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు నేతృత్వంలో ప్రతిభ నియోజకవర్గంలో ఉన్న ప్రత్తిపాడు శంఖవరం రౌతులపూడి ఏలేశ్వరం అన్నవరం ప్రాంతాలకు చెందిన పోలీస్ సిబ్బందితో పాటు కార్డాన్ చర్చ్ నిర్వహించారు. మావోయిస్టులు ఉగ్రవాదులు,వారి కార్యకర్తలు కార్యకలాపములు ఎక్కువ అయినందున కాకినాడ జిల్లా ఎస్ పి. జి.బిందు మాధవ్ ఆదేశాల మేరకు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సూర్య అప్పారావు పర్యవేక్షణలో కార్డెన్ సర్చ్ ఆదివారం సాయంత్రం చేపట్టారు.ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలోని ఏలేశ్వరం పట్టణం లోని దిబ్బల పాలెం పరిసర ప్రాంతంలో సి ఏ ఎస్ ఓ (కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ) తనిఖీలు ఆకస్మికంగా నిర్వహించారు. ఏలేశ్వరం పట్టణంలో గత ఆరున్నర సంవత్సరాలుగా గంజాయి బ్రౌన్ షుగర్ వంటి వాడకం యువతలో ఎక్కువై ఉండి విచ్చలవిడిగా గ్రామంలో యువత ప్రక్కదారులు పట్టడంతో పోలీసులు చర్యలు చేపట్టడం జరుగుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. దీనిలోని భాగంగానే ప్రత్తిపాడు సిఐ బి సూర్య అప్పారావు నేతృత్వంలో ఏలేశ్వరం, ప్రత్తిపాడు, అన్నవరం సబ్ ఇన్స్పెక్టర్లు రామ లింగేశ్వరరావు, లక్ష్మీకాంతం, శ్రీహరి బాబు, శ్రీ ప్రసాద్ ల ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. పోలీస్ సిబ్బందితోఎస్సైలు బృందలుగా ఏర్పడి గ్రామంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో సరియైన పత్రములు లేని 45 మోటార్ సైకిల్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొత్త ప్రాంతాల నుండి వచ్చి నివాసము ఉంటున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అసాంఘిక అనైతిక కార్యక్రమాలు పాల్పడుతున్న వారి పైన ప్రత్యేక దృష్టి సారించారు. స్థానిక యువతకు హెల్మెట్స్ వాడకం, డ్రైవింగ్ లైసెన్సులు, మోటార్ వెహికల్ యాక్ట్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు సర్కిల్ పోలీసులను స్థానిక ప్రజలు భద్రత పట్ల జిల్లా ఎస్పీ తీసుకున్న చర్యలను పలువురు అభినందించారు. కూటమి ప్రభుత్వ యోచన పట్టణాలు పల్లెలు శాంతియుత వాతావరణంలో క్రమశిక్షణ అయిన జీవితాన్ని ప్రతి ఒక్కరూ అనుభవించాలనే దృక్పథంతో కార్డాన్ చర్చలను ఎప్పటికప్పుడు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాక ఇటీవల మావోయిస్టులు దండకారణ్యం నుండి జనారణ్యం లోనికి రావడం వారిని అరెస్టు చేయడం అంతేకాక చత్తిస్గడ్ ఆంధ్ర తెలంగాణ బోర్డర్ లో ఉన్న టైగర్ క్యాంప్ అడవుల్లో మావోయిస్టులనేతల ఎన్కౌంటర్ తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని తరచూ పోలీస్ కార్డాన్ చర్చలు జరుగుతాయని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం ఏలేశ్వరంలో కార్డాన్ చర్చ్ జరిగినట్లుగా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## నవంబర్ 26 రాజ్యాంగ పరిరక్షణ పోరాటాన్ని జయప్రదం చేయండి

రైతు, కార్మిక సంఘాల పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



నవంబర్ 26వ తేదీన రాజ్యాంగాన్ని రక్షించుకుందాం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని రైతు సంఘాలు, కేంద్ర కార్మిక సంఘాలు ఉమ్మడిగా ఇచ్చిన పిలుపును కాకినాడలో జయప్రదం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో రైతులకు, కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పారెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్, ఏఐసీసీటియు రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యనారాయణ, ఐఎన్టీయూసీ ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరి రాజు మాట్లాడుతూ,500 రైతు సంఘాలు 13 కేంద్ర కార్మిక సంఘాలు కలిసి నవంబర్ 26వ తేదీన అన్ని జిల్లా కేంద్రాలలో ఆందోళనలకు పిలుపునిచ్చిన సందర్భంగా కాకినాడ మెయిన్ రోడ్డు హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్దకు ఉదయం 10 గంటలకు కార్మికులు, రైతులు, పెద్ద సంఖ్యలో హాజరై రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, కార్మిక హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం బీహార్ ఎన్నికల అనంతరం అమలులోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమైనవని తెలిపారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగ పోరాటం ముగిసి ఐదేళ్ళ కావస్తున్న సందర్భంగా మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీ పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని నేటికీ తీసుకు రాలేదని విమర్శించారు. ప్రతి గంటకు 10 మంది రైతులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకోవడానికి మోడీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలే కారణమని ఎద్దేవా చేశారు. కేవైసి పేరుతో ఉపాధి హామీ కార్మికులను 23 లక్షల మందిని తొలగించారని, తక్షణం పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ అమలు నిలుపుదల చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజుకు 600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.సిఐటియు జిల్లా కోశాధికారి మల్లా రమణ ఐఎఫ్టియు జిల్లా నాయకులు గుబ్బల ఆదినారాయణ, రఘువులు, ఏఐఎఫ్టియు మడికి సత్యం, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పత్తి బ్రదర్స్ అభయ దుర్గ ఇరానీ ఫ్రాంచైజీని ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వయం ఉపాధి ఎంచుకొని వ్యాపార రంగంలోకి ప్రవేశించడం హర్షనీయమని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు.ఆదివారం ప్రత్తిపాడులో ప్రముఖ బిల్డర్,కార్మిక సంఘ నాయకులు పత్తి రమణ కుమారులు పత్తి వీర కుమార్,పత్తి దుర్గా ప్రసాద్ ఏర్పాటు చేసిన ఇరానీ టీ టైం షాప్ ని ఎమ్మెల్యే సత్యప్రభ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి ఎంచుకోవడం ద్వారా తమ సొంత కాళ్లపై తాము నిలబడడంతో పాటు మరికొంతమందికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు.పత్తి బ్రదర్స్ ప్రారంభించిన ఈ వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ బోర్డు,విలేజ్ ఇండస్ట్రీస్ వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జ్ యాళ్ల జగదీష్,నీ హెచ్ ని వర్కింగ్ కమిటీ చైర్మన్ నాని,కూటమి నాయకులు యాళ్ల విశ్వేశ్వరావు,యర్రంశెట్టి గోవింద్ నాయుడు, శెట్టిబత్తుల వీరబాబు,గాబు కృష్ణమూర్తి,ముత్యాల రాంబాబు,మెల్లిపాక నాగబాబు,రావూరి తాతాజీ ల్,సాదనాల లక్ష్మీబాబు,పత్తి రమణ కుటుంబ సభ్యులు గొరేసు,అచ్చారావు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రెండున్నర దశాబ్దాల రైతుల కలకు మోక్షం

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్ళపూడి



మండలంలోని తాడిపూడి గ్రామంలో ఉన్న పుంత రోడ్డు దయనీయ స్థితిలో ఉండడంతో అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ అధ్యక్షులు నామ వెంకట సుబ్బారావు (కొండబాబు) కృషితో జడ్పీ నిధులనుండి 10 లక్షల వ్యయంతో గ్రావెల్ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు.తాళ్ళపూడి మండలం తాడిపూడి గ్రామంలో ఉన్న గూటాల, తాడిపూడి గ్రామాల సరిహద్దు పుంత రోడ్డు గత 25 సంవత్సరాల నుండి పెద్ద పెద్ద గోతులతో దుర్భర స్థితిలో ఉండడంతో ఇరు గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారు..రైతులు పొలాలకు వెళ్లాలన్నా ఈ మార్గం ద్వారానే అనేక అవస్థలు పడుతూ వెళ్లవలసి వచ్చేది. రెండు జిల్లాల సరిహద్దు రోడ్డు కావడంతో.. ఎవరికివారే.. యమునాతీరే.. అన్నట్టు ఉండేది ఈ రోడ్డు పరిస్థితిఅయితే ఇరు గ్రామ రైతులు,ప్రజలు కష్టాన్ని చూసిన తాడిపూడి గ్రామనికి చెందిన నామవెంకట సుబ్బారావు (కొండబాబు) కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు సహకారంతో జిల్లా పరిషత్ నిధుల నుండి 10లక్షల వ్యయం తో గ్రావెల్ రోడ్డు పనులను ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు మాట్లాడుతూ..గూటాల గ్రామం వెళ్లాలన్నా, మా పొలంలోకి వెళ్లాలన్నా 25 సంవత్సరాల నుండి ఇదే దారి గుండా అనేక వ్యయప్రాయాలు పడుతూ వెళ్లే వాళ్ళమని కొండబాబుగారి కృషితో రోడ్డు పూర్తయితే ఆయనకు రుణపడి ఉంటామన్నారు ఇలాంటి నాయకుడు ప్రతి గ్రామంలో ఉండాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు సిద్దన రాధాకృష్ణ, నామ సురేంద్ర కుమార్, తిరుమల శెట్టి సత్యనారాయణ, చెన్నా శ్రీనివాస్, వీరిశెట్టి రాంబాబు, చింతపల్లి బుజ్జి, గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు తిరుమలశెట్టి శ్రీనివాస్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ వనపర్తి వీరభద్రరావు (బద్రి).

ప్రజాభూమి.ప్రతినిధి.జగ్గంపేట.



కాకినాడ జిల్లా జగ్గంపేట. నూతనంగా రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన వనపర్తి వీరభద్రరావు (బద్రి) ఆదివారం జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూను, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ బద్రిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బద్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆశీస్సులతో రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకుంటున్నాను వీరి సహకారంతో పెరిక కులాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తూ వారికి ప్రభుత్వం ద్వారా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ బద్రి పార్టీ కోసం కష్టపడి పనిచేసే వ్యక్తి అని ఆయనను పార్టీ గుర్తించి గౌరవించిందని గత ఎన్నికల్లో రాష్ట్రమంతా క్యాంపెయిన్ చేస్తూ జగ్గంపేట నియోజకవర్గం లో కూడా మూడు రోజుల కేటాయించి ఇ క్కడ పెరిక కులానంత ఐక్యమత్యంగా కూటమి ప్రభుత్వానికి పనిచేసే విధంగా కష్టపడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి సొసైటీ చైర్మన్ దిడ్డి వెంకట్ రాజు ( చిన్న శ్రీను) గండేపల్లి మాజీ జడ్పిటిసి య ర్రంశెట్టి బాబ్జి, కిర్లంపూడి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గోడే బాల, రామకృష్ణాపురం సర్పంచ్ కంత శ్రీను, వనపర్తి సాంబశివరావు, పల్లపు సుబ్బారావు, నడిశెట్టి రాంబాబు, బిజెపి జిల్లా కార్యదర్శి గొల్ల శ్రీనివాస్ జిల్లా పెరికకుల పెద్దలు, రాష్ట్ర, జిల్లా పెరిక సాధికారక సమితి కన్వీనర్లు, సభ్యులు పాల్గొన్నారు.

## ఘణంగా భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలు

అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.



మానవ సేవయే మాధవ సేవగా భావించి సమాజానికి సేవలందించిన మహానుభావులలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అగ్రభాగాన నిలిచారని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక మహిపాల్ వీధి సత్యసాయి సేవా మందిర నందు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి సందర్భంగా శత జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా అధికారికంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ జిల్లా కలెక్టర్ కు ఆశీర్వచనం పలికి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ యొక్క శతజయంతి ఉత్సవాలను అధికారికంగా కార్యాలయాలలో నిర్వహించాలని ఆదేశించిందన్నారు. ఈ సందర్భంగా ఆయన భగ వాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి సందర్భంగా భక్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.సత్యసాయిబాబా సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాల ద్వారా ప్రేరణ పొందాలన్నారు సత్యసాయిబాబా ట్రస్టు అందించే ఉచిత విద్య, వైద్యం, త్రాగునీటి సేవలు అద్భుతమని సత్యసాయి సిద్ధాంతాలను ఉద్యమంలా సమాజంలోనికి తీసుకుని వెళ్లాలని వసుదైక కుటుంబం అనేది శాశ్వత సిద్ధాంతమని తెలిపారు. సత్య సాయి బాబా సూచించిన నిస్వార్ధ సేవ, కరుణ నిజాయితీ అనే విలువలు గట్టిగా ఆచరించాలన్నారు గత 3 రోజులుగా అత్యున్నత స్థానంలో ఉన్నవారు సత్య సాయి బాబా శత జయంతి వేడుకలలో పాల్గొన్నారంటే సత్యసాయి సేవ ఎంత శక్తి మంతులో చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు. సత్య సాయి సిద్ధాంతాలను అందరికీ బోధిస్తూ బాబా భక్తు లుగా మారాలన్నారు సత్యం, మంచి వ్యక్తిత్వం శాంతి, ప్రేమ వంటివి పాటించాలని సత్య సాయి బాబా నిరంతరం బోధించి లోక కళ్యాణం కోసం పని చేశారన్నారు. సత్య సాయి సూత్రాలు పాటిస్తే ప్రపంచం శాంతిగా ఉంటుందన్నారు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా సేవా సంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని, సత్య సాయి బాబా బోధన విశ్వశాంతికి మార్గదర్శక మన్నారు.ప్రతి సాయి భక్తుడు విశ్వశాంతి సాధనకు కృషి చేయాల న్నారు. సత్య సాయి మానవ విలువలు విశ్వశాంతికి మార్గాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కొత్త మాధవి కలెక్టరేట్ పరి పాలన అధికారి కడలి కాశీ విశ్వేశ్వరరావు, తాసిల్దార్ దివాకర్ సత్యసాయి బాబా సేవ మందిరం కన్వీనర్ ఎన్ సుబ్బారావు సమితి సభ్యులు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను ఆదర్శంగా తీసుకుని సమాజంలో మంచి సేవ చేయాలి

కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్ముగన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను ఆదర్శంగా తీసుకొని ప్రతి వ్యక్తి సమాజంలో సేవ చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్న ఆదేశాల మేరకు ఆదివారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం, వివేకానంద సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం మరియు భగవాన్ శ్రీ సత్యసాయి సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ముఖ్య అధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను ఆదర్శంగా తీసుకొని సమాజంలో ప్రతి వ్యక్తి సేవ కార్యక్రమాలు చేయాలన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. బాబా ఆధ్యాత్మిక బోధనలు మరియు మానవతా దృక్పథంతో అందించిన సేవా కార్యక్రమాలతో ప్రతిరోజు ప్రసిద్ధి చెందారని, చిన్నతనంలోనే తన ఆధ్యాత్మిక మిషన్‌ను ప్రకటించి సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, సేవ అనే సూత్రాల ద్వారా మానవాళిని ఆధ్యాత్మికంగా పునరుజ్జీవింపజేయాలనే సంకల్పంతో విశ్వవ్యాప్తంగా తన బోధనలు, సేవలు చేయడం జరిగిందని కొనియాడారు.కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు ( కొండబాబు) మాట్లాడుతూ సత్య సాయి బాబా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, విద్యా, వైద్య ఆధ్యాత్మిక తదితర రంగాలలో వారు విస్తృతంగా చేపట్టిన సేవలు నేటికీ కొనసాగుతున్నాని తెలిపారు. అనంతపురం జిల్లాకు త్రాగు నీరు అందించడం వంటి గొప్ప కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. పుట్టపర్తి నందు బాబా ప్రశాంత నిలయము ఆశ్రమాన్ని స్థాపించారు. పాఠశాలలు, ఆసుపత్రులు నిర్మించడం, గ్రామాలకు తాగునీటి ప్రాజెక్టులు అందించడం వంటి అనేక సేవా కార్యక్రమాల ద్వారా ఆయన అనేక మందిని ప్రేరణగా నిలిచారని అన్నారు. సత్యసాయి సేవా సమితి సభ్యులు కె .అశోక్ కుమార్, డా.డి ఎన్ ఆర్ శ్యామల , సాయిబాబా జీవిత విశేషాలు ఆయన యొక్క విశిష్టతను సభికులకు తెలియజేశారు. తొలుత భగవాన్ శ్రీ సత్య సాయి బాబా చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి మంగళ హారతూలు ఇచ్చారు. సాయి బాబా భక్తులు భజనలు, భక్తి కీర్తనలు పలువురు సాయి సేవా బృందం గానం చేశారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జె.వెంకటరావు, డ్రామా పీడీ ఎ.వెంకట లక్ష్మీ, కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్. శ్రీధర్, సమాచారం పౌర సంబంధాల అధికారి డి. నాగార్జున, కలెక్టర్ పరిపాలన అధికారి రామ్మోహన్, సత్యసాయి సేవా సమితి సభ్యులు కె .అశోక్ కుమార్, డా.డి ఎన్ ఆర్ శ్యామల , పలువురు సత్యసాయి సేవా సమితి సభ్యులు, పలువురు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సేవ తత్వానికి నిదర్శనం సత్యసాయి బాబా

ప్రజాభూమి ప్రతినిధి,తాళ్లపూడి



శ్రీ సత్యసాయి శతజయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారిక కార్యక్రమంగా చేపట్టాలన్న ఆదేశాల మేరకు పలు పంచాయతి కార్యాలయాల్లో బాబా చిత్రపటం పెట్టి నివాళు అర్పించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ పంచాయతీల కార్యదర్శి సిబ్బందితో కలిసి సత్య సాయి బాబా చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డి.ఎస్.సి శ్రీనివాస్, ఎం.ఆర్.జి.ఎస్ ఏ.పి.ఓ రమాదేవి తది తరులు పాల్గొన్నారు.

## జీజీహెచ్ లో కాలం చెల్లిన మందుల" ఆరోపణపై జీజీహెచ్ కు ఎటువంటి సంబంధం లేదు

– పాత్రికేయుల సమావేశంలో వివరాలు వెల్లడించిన సూపరింటెండెంట్ డా పి.వి.వి.సత్యనారాయణ

ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం



జీజీహెచ్ లో కాలం చెల్లిన మందుల" అమ్మకాలు అంటూ సోషల్ మీడియాలో ప్రకటించిన పోస్ట్‌కు రాజమహేంద్రవరం జీజీహెచ్‌కు ఎటువంటి సంబంధం లేదని జి జి హెచ్ సూపరింటెండెంట్ డా పి.వి.వి.సత్యనారాయణ స్పష్టంచేశారు. సామాజిక మాధ్యమాల్లో “రాజమండ్రిలో ప్రభుత్వ ఆసుపత్రిలో కాలం చెల్లిన బీపీ మందులు ఇస్తున్నారనే ఆరోపణలు వ్యాప్తి చెందడంతో ఈ అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం కావడంతో, ఆదివారం ఉదయం రాజమహేంద్రవరం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఆసుపత్రి అధికారులు అత్యవసరంగా పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. పీవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ వైరల్ అయిన పోస్టులో చూపించిన రెండు అమ్లోడిపైన్(%ూమీూణ×ూ×చీజు%) మాత్రల బ్యాచ్ నంబర్లను దృష్టిలో ఉంచుకుని, ఆసుపత్రి డ్రగ్ స్టోర్, ఫార్మసీ రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, జారీ రిజిస్టర్లను సమగ్రంగా పరిశీలించిన తర్వాత, ఆ బ్యాచ్ మందులు జీజీహెచ్‌లో ఎప్పుడూ అందలేదని నిర్ధారించామని తెలిపారు. పోస్టు చేసిన వ్యక్తిని ఆసుపత్రి యంత్రాంగం సామాజిక మాధ్యమం ద్వారా సంప్రదించడానికి ప్రయత్నించినప్పటికీ, ఎటువంటి స్పందన రాలేదని అధికారులు వివరించారు. వైరల్ పోస్టులో పేర్కొన్న అనారోగ్యానికి సంబంధించి ఆ వ్యక్తి వివరాలు కూడా తెలియడం జరగలేదనీ సూపరింటెండెంట్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు అనుసరించి, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వారి ఆదేశాల మేరకు ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించబడిందని, మరింత నిశితంగా విచారణ దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అందులో భాగంగా సంబంధిత అన్ని ఔషధాలపై నిశితంగా శోధన చేపట్టినట్లు తెలిపారు. జీజీహెచ్ డ్రగ్ స్టోర్‌లో ఉన్న అన్ని మందులు గడువు తేదీలు పరిశీలించిన తర్వాతే రోగులకు అందజేస్తున్నామన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం కూడా దృష్టి పెట్టగా, సీఎం చంద్రబాబు సీరియస్‌గా పరిగణించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు విలేకరులు అడుగగా, ఈ అంశం పై సంపూర్ణ నివేదికను జిల్లా కలెక్టర్ ద్వారా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి పంపించామన్నారు. కాగా, విజయవాడ సెంట్రల్ డ్రగ్ స్టోర్ మేనేజింగ్ డైరెక్టర్ డా. బాలు శనివారం రాజమహేంద్రవరం వచ్చి ఈ అంశంపై ప్రత్యేకంగా విచారణ నిర్వహించినట్లు ఆసుపత్రి అధికారులు తెలిపారు. అయితే ఈ సందర్భంగా సదరు మందులు జీజీహెచ్ లో ప్రిస్క్రైబ్ చెయ్యడం జరగలేదని నిర్ధారణ చేసినట్లు తెలిపారు. పోస్టులో పేర్కొన్న టాబ్లెట్లు రాజమహేంద్రవరం లోని ఒక అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఇవ్వబడినవని ప్రాథమిక సమాచారం ఉన్నప్పటికీ, పోస్టు చేసిన వ్యక్తి పూర్తి వివరాలు ఇవ్వకపోవడంతో స్థలం ఖచ్చితంగా నిర్ధారించడానికి అవకాశం లేకపోయిందని తెలిపారు. ఈ సమావేశంలో చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ పి. శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ ఎస్కే నసీరుద్దీన్, ఆర్ఎంవో ఏవి సుబ్బారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

**విచారణ కమిటీ ఏర్పాటు....**

రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనా జనరల్ ఆసుపత్రిలో రోగులకు గడువు ముగిసిన మందులు ఇవ్వబడినట్లు వచ్చిన ఆరోపణలపై తక్షణం సమగ్ర విచారణ చేపట్టేందుకు జిల్లా పరిపాలన నాలుగురు అధికారులతో కమిటీని ఏర్పాటు చేసిందని, ఈ కమిటీ ఇన్‌చార్జ్ డెప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. కృష్ణం రాజు, ఇన్‌చార్జ్ సీఎఏఎస్%–%ఆర్ఎంఓ డాక్టర్ ఆర్. వి. సుబ్బారావు, ఇన్‌చార్జ్ మెడికల్ ఆఫీసర్ (మెయిన్ స్టోర్స్) డాక్టర్ షేక్ నసీరుద్దీన్, చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ (మెయిన్ స్టోర్స్) పీ. శ్రీనివాస్ సభ్యులుగా 24.11.2025న విచారణ నిర్వహించి, పూర్తి వివరాలతో 24 గంటల్లోపు నివేదికను కలెక్టర్‌కు సమర్పించాల్సిందిగా ఆదేశించడం జరిగిందన్నారు.

## ప్రతిఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

– కమిషనర్ రాహుల్ మీనాలి

– ఘనంగా సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం



సత్యసాయి బాబా సేవాతత్వం ప్రతిఒక్కరికీ మార్గదర్శకమని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు నగరపాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్ నందు ఆదివారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని.. బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ.. సత్యసాయి కీర్తిని కొనియాడారు. ప్రజల కోసం సత్యసాయి ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టారని.. తాగునీరు, విద్య, వైద్యం వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారన్నారు. తోటి వారికి అందించే సాయం ఎంతో సంతృప్తిని ఇస్తుందనడానికి బాబా జీవితమే చక్కని ఉదాహరణ అన్నారు. అలాగే బాబా బోధనలు ఎందరినో ఆలోచింపజేశాయని.. విశ్వశాంతి, సర్వమానవ సంక్షేమం సత్యసాయి మార్గమని కీర్తించారు. అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్ మాట్లాడుతూ.. మానవసేవే మాధవసేవ అని నమ్మి సత్యసాయి ఆచరించారని, ప్రపంచమంతా ప్రేమను పంచారన్నారు. సత్యసాయి సిద్ధాంతాలు లక్షల మంది భక్తులను ప్రభావితం చేసి.. సేవామార్గంలో నడిపించాయన్నారు. కనుకనే 130 కి పైగా దేశాలలో నేడు సత్యసాయి సేవలు విస్తరించాయని పేర్కొన్నారు. అందరినీ ప్రేమించు, అందరినీ సేవించు ఇదే బాబా నినాదమన్నారు. సత్యసాయి సిద్ధాంతాలను మనమంతా అర్థం చేసుకుని.. బాబా చూపిన మార్గంలో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు వక్తలు ప్రసంగించారు. కార్యక్రమంలో సెక్రటరీ జి.శైలజవల్లి, డిప్యూటీ డైరక్టర్(అమృత్) రామారావు, రెవిన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు, ఈఈ మదర్షా అలీ, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలి.

రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలలో పార్టీ ఐక్యమత్యంగా కృషి చేసి విజయం సాధించాలి.

ఏఐసీసీ పరిశీలకులు ఆలి మెది.

ఆలిమెది నీ మర్యాద పూర్వకంగా కలిసినధర్నాలకోట శ్రీను

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో బలుపేతం చేయాలని ఏఐసీసీ పరిశీలకులు ఆలి మెది కార్యకర్తలకు సూచించారు. కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా ఆదివారం హాజరయ్యారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ధర్నాలకోట శ్రీను ఆయన్ని మర్యాద పూర్వకంగా కలిశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకు లందరూ కలిసి కట్టుగా పార్టీ విజయానికి కృషిచేయాలని పిలుపు నిచ్చారు.కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలందరికి పదవులు వెతుక్కుంటూ వస్తాయని ఎవరు కూడా నిరుత్సాహం పడ వద్దని అలీ మేది తెలిపారు.ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మొయ్యేటి సూర్య ప్రకాష్ పార్టీ నాయకులు కొప్పన కోటేశ్వరరావు కొల్లు వీర గణేష్ అలీ మోది ను కలిసిన వారిలో ఉన్నారు.

## మానవతా విలువల మూర్తి భగవాన్ శ్రీ సత్యసాయి



**మానవసేవే మాధవసేవగా భావించి సేవలు.**

**మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం.**

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**

సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా ఆయుధాలుగా మానవ సేవయే మాధవ సేవగా భావించి సమాజానికి సేవలందించిన మహానుభావులలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అగ్రభాగాన నిలిచారని మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. ఆదివారం రామచంద్రపురం బ్రాడీపేటలోని శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీసత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సత్యం మాట్లాడుతూ సత్యసాయిబాబా సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాల ద్వారా ప్రేరణ పొందాలన్నారు. బాబా సూచించిన నిస్వార్థ సేవ,కరుణ, నిజాయితీ అనే విలువలు ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. ఆంధ్ర, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ప్రజలకు తాగునీరు సౌకర్యం కల్పించారని కొనియాడారు. ఎల్లప్పుడూ సేవ చేస్తూనే ఉండాలి ఎవరిని నొప్పించకూడదు అనే సిద్ధాంతంతో శ్రీ సత్య సాయి బాబా జీవించారన్నారు. అనంతరం సత్య సాయి సేవా సమితి సమకూర్చిన దుప్పట్లను వాసంశెట్టి సత్యం చేతులు మీదుగా పేదలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం తహసీల్దార్ బండి మృత్యుంజయరావు, ఆర్ ఐ సత్య ప్రసాద్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, వీఆర్వోల సంఘం అధ్యక్షులు మద్దాల బాపూజీ, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉండవిల్లి శివ, కంచుమర్తి బాబురావు, సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్ని తీసుకు వెళ్లకుండా అడ్డుకున్న గ్రామ ప్రజలు

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం**



మండలంలోని ములకనపల్లి పంచాయతీలో గల బంగారు గూడెం గ్రామంలో తాగునీరు కోసం అమర్చిన త్రీఫేస్ ట్రాన్స్ఫర్ ని తీసుక వెళ్తున్న విద్యుత్ ఇబ్బందిని గ్రామ ప్రజలు ఆదివారం అడ్డుకున్నారు. వారు వడ్డిగూడెం లైన్మెన్ వివరణ అడగగా ఏఈ తీసుకెళ్లమన్నారని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం గ్రామ శాఖ సెక్రెటరీ బంగారు ప్రసాద్ మాట్లాడుతూ త్రీఫేస్ ట్రాన్స్ఫర్ కావాలని ఎన్నో ధర్నాలు చేసి ఐటిడిఏ ఆఫీస్ కి మెమోరండంలను ఇచ్చామని దాని ఫలితంగా త్రీఫేస్ ట్రాన్స్ఫర్ తెప్పించుకున్నామని, అదే ఇప్పుడు రైతులు లభ్యం కోసం ఇక్కడ నుండి ఒడ్డుగూడెం తరలిస్తున్నారని విద్యుత్ అధికారులు కనీసం స్థానిక సర్పంచ్ గాని గ్రామ ప్రజలకు కానీ చెప్పకుండా తీసుకువెళ్లడం ఎంత వరకు సబబు అని గ్రామ ప్రజలు అన్నారు. ఎంతో కష్టపడి త్రీ పేస్ ట్రాన్స్ఫర్ని తెచ్చుకున్నామని మాకు ఇక్కడ మోటర్లు ఉన్నాయని ఈ త్రీఫేస్ లేకపోతే త్రాగటానికి త్రాగునీరు కూడా ఉండదని, మా గ్రామంలో రైతులు లేరా మేము మనుషులం కాదా ఒడ్డుగూడెం గ్రామస్తులే రైతులు మనుషుల ఇక్కడ నుండి ట్రాన్స్ఫర్ ని తీసుకువెళ్తే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. బంగారుగూడెం లైన్మెన్ వివరణ అడగక నాకు తెలియదని సమాధానం ఇచ్చారు, ప్రజలను మభ్యపెట్టి రైతులకు లబ్ధిచేకురేలా విద్యుత్ అధికారులు చేస్తున్నారని పేర్కొన్నారు.

## వలవల కృష్ణ కుటుంబ సభ్యులకు.సత్తి కుటుంబ సభ్యులు సంతాపం

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి**



బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మోరిపోడు.గ్రామంలో జన్మించారు. కీర్తిశేషులు వలవల నరసింహమూర్తి కుమారుడు వలవల రాధాకృష్ణ మురళీమోహనరావు సద్దాం హుస్సేన్ అను ముద్దుపేరుతో పిలుచుకొనేవారు ప్రస్తుతం తెలంగాణలో స్థిరపడ్డారు వ్యవసాయ రంగంలో అత్యున్నతమైన విద్యాభ్యాసం చేసి.వ్యవసాయరంగానికి రైతులకి అనేక సేవలు అందించారు అనేకమంది విద్యార్థులకు చదువుకొనుటకు అనేకవిధములుగా సహకరించి అదేవిధంగా అనేకమంది కి ఉద్యోగ అవకాశాలు కల్పించారు.వారికి బంధుమిత్రులు అంటే ఎంతో ఆప్యాయత అభిమానము వారి మరణం మాకెంతో తీరనిలోటు వారి పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ.సవరప్పాలెం సత్తి కుటుంబ సభ్యులు సంతాపం తెలియజేశారు.

## అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్

**అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి**




రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ప్రముఖ ఆలయం అయినవిల్లి శ్రీ శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవ స్థానంలో పురోహితులు మంత్రోచ్ఛారణల నడుమ పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు ప్రధాన కార్యదర్శికి ఆశీర్వచనం పలికారు. ఆదివారం ఉదయం అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జిల్లా కలెక్టర్లు ఆర్. మహేష్ కుమార్ (కోనసీమ జిల్లా) జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి (తూర్పు గోదావరి జిల్లా) కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనాలు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. దేవస్థానం పురోహితులు ఆలయ కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ రాజు తొలుత ముఖ్య అతిథులైన ప్రధాన కార్య దర్శి జిల్లా కలెక్టర్లు ఎస్పీ కు పూర్ణకుంభంతో ఘనంగా స్వా గతం పలికారు. అనంతరం సాంప్రదాయ బద్ధంగా ఆల యంలోకి ఆహ్వానించి స్థానిక ఆధ్యాత్మిక, సాంస్కృ తిక సాంప్రదాయ బద్దంగా ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆలయ కీర్తి మరియు విశిష్టత గురించి ముఖ్య అతిథులకు వివరించారు. ఈ ప్రత్యేక పూజలు శాంతి, అభివృద్ధి మరియు ప్రజల్లో ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించే అంకురాలుగా నిలవాలని వేద పండితులు ఆశీర్వచనం పలికారు. జిల్లా కలెక్టర్లు, సమన్వయం మరియు భక్తులు పాల్గొనడం మూలంగా ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది. వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ ప్రత్యేక పూజ యజ్ఞంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ దేవస్థాన నిర్వహణ, పూజా విధులకు సంబంధించి ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ పవిత్ర క్షేత్రం సందర్శించి పూజాధి కార్య క్రమాలు నిర్వహించుకున్న భక్తులు విఘ్నేశ్వరస్వామి వారి ఆశీస్సులు పొందాలని మన స్ఫూర్తిగా ఆకాంక్షించారు. అదేవిధంగా దివ్య ఆశీర్వాదాలు అందాలన్నారు. ఈ ప్రత్యేక పూజల ద్వారా విజ్ఞాన, సాంస్కృ తిక సంపదను ఆకర్షించి ప్రజలలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించాలని అభిలా షించారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న సంబంధిత అధికారులకు మరియు భక్తులకు ప్రధాన కార్యదర్శి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సుంకర మురళీమోహన్ తాసిల్దార్ సిహెచ్ విద్యాపతి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రీ మోడల్ తో వీర హనుమాన్ వ్యాయామ కళాశాల ప్రారంభం

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**



ఏలేశ్వరం కాలేజీ గ్రౌండ్కు చేరువలో ఉన్న వీర హనుమాన్ వ్యాయామ కళాశాల 2007 లో అప్పటి గ్రామ యువత పెద్దల ఆధ్వర్యంలో కొంతమంది కమిటీగా ఏర్పడి వ్యాయామ కళాశాల ప్రారంభించడం జరిగింది. అప్పటి నుండి వందలాది మంది యువత వ్యాయామం లో శిక్షణ పొందారు. అయితే కళాశాల బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకోవడంతో ఆర్గనైజింగ్ కమిటీగా ఏర్పడిన యువత శిడగం రాజేశ్వరరావు ఎస్.కె అలీషా శ్రీనివాస్ ఎస్పీ రాజు దొరబాబు ఫణి విజయ్ కుమార్ సతీష్ శివరామకృష్ణ సత్తిబాబు బాలు బాలు బన్నీ పలువురి దాతల సహాయంతో మరమ్మతులు చేయించి సరికొత్త వ్యాయామ సామాగ్రిని ఏర్పాటు చేశారు. దీనికి విరాళాల ఇచ్చిన వారి వివరాలను వ్యాయామ కళాశాలలో ఆవిష్కరించారు ఈ పున ఈ పునప్రారంభ కార్యక్రమానికి గ్రామంలోని పలువురు పెద్దలను ఆహ్వానించగా మున్సిపల్ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య కౌన్సిలర్లు ఎండగుండి నాగబాబురాయుడు చిన్న యువ నాయకులు శిడగం రాజేశ్వరరావు కర్రోతు గాంధీ కిలారి రామచంద్రరావు బంక కోదండ రాంబాబు కోరాడ రాజు బూర్ల సూరిబాబు గోనాపు అప్పలరాజు కె సత్తిబాబు శిడగం మాధవ ఎండి అధికార్ జిమ్ నిర్వాహకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయూ విద్యాభవన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆర్ఎంపీ డాక్టర్ల భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**

**ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.**



ఆలమూరు – భావి భారత పౌరుల్ని తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులకే ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆలమూరులో నూతనంగా నిర్మించిన ఎస్టీయూ విద్యా భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ సమాజానికి దిక్సూచి, సమాజానికి మార్గదర్శకులు ఉపాధ్యాయులే అన్నారు. ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉంటే వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ఆదర్శవంతులుగా తయారవుతారని, తద్వారా మంచి సమాజం నిర్మితమవుతుందన్నారు. 2019కి ముందు ఎస్టీయూ వారు తనను కలసి భవన నిర్మాణం కోసం స్థలం ఇవ్వాలని కోరారని అప్పట్లో స్థలం మంజూరు చేసి రూ.5లక్షల గ్రాంట్ కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే ప్రభుత్వం మారడంతో ఆ గ్రాంట్ బుట్టదాఖలా అయిందన్నారు. మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్టీయూ వారు కలిశారని స్థలాన్ని అద్భుతమైన భవనంగా మలిచిన ఎస్టీయూ వారిని అభినందిస్తున్నట్లు తెలిపారు. భవన నిర్మాణానికి రూ.1లక్ష విరాళం ఇచ్చిన ఆలమూరు శ్రీమంతుడు వంటిపల్లి పాపారావును ఎమ్మెల్యే అభినందించారు. అలాగే రూ. 3లక్షల ప్రభుత్వ గ్రాంటు మంజూరుకు కృషి చేస్తానన్నారు. బ్రాహ్మణ సంఘం నాయకులు సైతం భవన నిర్మాణానికి స్థలం మంజూరు కోరారని, ఇప్పుడే గ్రామ పెద్దలతోనూ, అధికారులతోనూ ఆ అంశంపై మాట్లాడటం జరిగిందన్నారు. ఎస్టీయూ జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ మాదే రాజగోపాల్ పదవీ విరమణ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆర్ఎంపీ డాక్టర్లు నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.

## ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక




**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**

తాళ్లపూడి మండల పైడిమెట్ట బేసిక్ ప్రాథమిక పాఠశాల లో ఏపీటీఎఫ్ తాళ్లపూడి మండల శాఖ జనరల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేసినట్లు ఎలక్షన్ అధికారిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు తెలిపారు. కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు దుర్గారావు తెలిపారు. నూతన కార్యవర్గం ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సమస్యలపై మరింతగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులచే ప్రమాణం చేయించారు. కమిటీ సభ్యులు రెండు సంవత్సరాలు పదవీ కాలంలో ఉంటారని దుర్గారావు తెలిపారు. ఎన్నిక పరిశీలకులుగా పూర్వ అధ్యక్షులు రఘువీర శాస్త్రి, నాని వ్యవహరించారు. తాళ్లపూడి మండల ఏ.పి.టి.ఎఫ్ శాఖ నూతన కార్యవర్గ గౌరవ అధ్యక్షులు గా వై శంకరం, అధ్యక్షులుగా కె.ప్రసాద రావు,ప్రధాన కార్యదర్శిగా ఎం శోభన్ బాబు, ఉపాధ్యక్షులుగా జి రాజారత్నం, పి.కనక దుర్గ, వి శాంత కుమారి, కార్యదర్శిలుగా జి వి కె రాజు, టి. రమాదేవి, కె మంజు, సి హెచ్ భాస్కర్,జిల్లా కౌన్సిలర్లు గా బి ఏ ఎన్ మూర్తి, కె రామ మోహన రావు, పి సుభాషిణి, జి కృష్ణ, హెచ్ పద్మ శ్రీమణి, ఆడిట్ కమిటీ సభ్యులుగా కె శేషాబాయమ్మ, ఎ ఎస్ మధులత లు ఎన్నికయ్యారు.

## మానవత్వం చూపిన పూర్వపు విద్యార్థి సంఘం

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



వేగేశ్వరపురం కే యస్ ఆర్ జి.హెచ్ స్కూల్ విద్యార్థినులపై బైక్ దూసుకెళ్లిన ఘటనలో తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్న ముగ్గురు విద్యార్థినులకు పూర్వ విద్యార్థిసంఘం తరపున బల్లిపాడు లో ఆదివారం ఆర్థిక సహాయాన్ని అందించారు. నిరుపేద కుటుంబాలకు చెందిన మేలిమి పోశమ్మ,గండి శ్రీ లక్ష్మి బోడపాటి ధరణి అనే విద్యార్థినులకు బలమైన గాయాలు తగిలి ఎముకలు విరగడంతో రెండు నెలలు మంచంమీదే గడపవలసి పరిస్థితి ఏర్పడింది.వారి ఆర్థిక పరిస్థితిని గమనించిన కే.ఎస్ ఆర్ జి హెచ్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం తరపున ఒక్కో కుటుంబానికి రూ పదివేల నగదు మూడువేలు ఖరీదు చేసే నిత్యావసరాలు అందించారు. పూర్వ విద్యార్థి సంఘం ప్రతినిధులు జయధ్వని ఎడిటర్ పరస రాధాకృష్ణ,అక్షర సిద్ధి స్కూల్ ప్రిన్సిపాల్ అడ్డాల డేవిడ్ రాజు,లెక్చరర్ మారిశెట్టి సత్యనారాయణ, శీర్ల ప్రసాద్ ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబానికి సాయాన్ని అందించారు.విద్యార్థినులకు ధైర్యాన్ని చెప్పారు. విద్యాసంస్థ ప్రాంగణంలో తరచుగా వాహన ప్రమాదాలు జరుగుతున్న విషయంపై దృష్టి సారించి నివారణా చర్యలు చేపట్టాలని పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ కైగాల సుబ్బారావు విజ్ఞప్తి చేసారు.

## రాష్ట్రీయ బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో వన్నె చింతలపూడి జడ్పి హైస్కూలు విద్యార్థుల ప్రతిభ

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి**



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తరపున 52వ రాష్ట్రీయ బాలల వైజ్ఞానిక ప్రదర్శనిలో ప్రదర్శించిన వన్నే చింతల పూడి ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రాజెక్టు విశేషమైన ప్రజాదరణను పొందింది ప్రేక్షకుల నుంచి అత్యధిక ప్రశంసలు అందుకుని,ఉత్తమ ప్రజా స్పందన ప్రాజెక్టుగా ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని జిల్లా విద్యాశాఖాధికారి.ఎస్ కె సలీం బాషా అన్నారు. ప్రతిభ కనుపర్చిన విద్యార్థులను ఆభినందించేకార్యక్రమంలో సలీం ముఖ్య అతిథిగా పాల్గొని విద్యా ర్థులను అభినందిచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకత శాస్త్రీయ అవగాహన గ్రామీణ అవసరాలకు అనుగు ణంగా రూపొందించిన నమూనా అన్నివర్గాల అభినందనలను అందు కుందన్నారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా తరపున జాతీయస్థాయిలో వచ్చిన ఈ విజయం జిల్లా విద్యా విభాగానికి మరింత ప్రతిష్టను తీసుకొచ్చింద న్నారు.సభకు అధ్యక్షత వహించిన పాటశాల ప్రధానోపాధ్యాయుడు గుబ్బల నాగ సత్యనారా యణ మాట్లాడుతూ మద్య ప్రదేశ్ లోని భోపాల్ నందు ఇటివల నిర్వ హించిన 52 వ రాష్ట్రీయ బాలల వైజ్ఞానిక ప్రదర్శన లో రాష్ట్రంనుండి ఆరు ప్రాజెక్టులు జాతీయ స్థాయి తుది ఎంపికకు పంపగా ఈ పాటశాలకు విద్యార్థులు ప్రదర్శించిన ఈజీ మిషన్ టూల్ ప్రాజెక్టుఅత్యధిక ప్రశంసలు అందుకుంద న్నారు.ఈ ప్రాజెక్టునుకేంద్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి సంజాయ్ కుమార్ ఎన్ సి ఇ ఆర్ టి డైరెక్టర్ (న్యూ ఢిల్లీ ) దినేష్ ప్రసాద్ సక్లాని మద్య ప్రధేశ్ మంత్రి వర్యులు విశ్వాస కైలాస్ సారంగ యువజన క్రీడల శాఖా మాత్యులు పరిశీలించారన్నారు..ఈ విజయంపట్ల అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సమగ్ర శిక్ష మరియు డిప్యూటీ కలెక్టర్ జిమమ్మ జిల్లా ఉప విద్యాశాఖ అధికారి, గుబ్బల సూర్యప్రకాశం అభినందించారన్నారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌కు గైడ్ ప్రదర్శించిన విద్యార్థినులు సోరపల్లి శశివదన మరియు ఉండ్రాజవరపు భవ్య శ్రీ జోష్ణ, ప్రాజెక్ట్ రూపకల్ప నలో విద్యార్థులతో పాటు కష్టించి కృషిచేసి ప్రతి స్థాయిలోను అనేక మార్పులు చేర్పులను చేసి ప్రస్తుత స్థాయికి తీసుకురావడానికి కృషి చేసిన సైన్స్ ఉపాధ్యా యులు టి.ఎన్ వి సుబ్రహ్మణ్యం బడుగు సత్యనారాయణ మరియు అడబాల శ్రీనివాసరావు లను వన్నెచింతలపూడి గ్రామ సర్పంచ్ నక్కారాజ రత్న నాగవాణి కృష్ణ మరియు సమనస గ్రామ సర్పంచ్ పరమట శ్యాం కుమార్, ఎంపీటీసీ సభ్యులు ఉడుము రామకృష్ణ పరమట నాగమణి విష్ణు ప్రసాద్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎలిపే ముత్యాల బాబు,వైస్ చైర్మన్ వింజరపు పావని రూప చూడామణి, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఉపాధ్యాయ,ఉపాధ్యా యేతర సిబ్బంది అభినందించారు.

## జనసేన కార్యకర్త కుటుంబానికి బీమా చెక్కు అందజేత

**మామిడికుదురు, ప్రజాభూమి ప్రతినిధి.**



మామిడికుదురు మండలం ఈదరాడ గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త ఐ. డి. వి. నాగ రామకృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించినాడు. అతనికి జనసేన శాశ్వత సభ్యత్వం ద్వారా ఐదు లక్షల బీమా చెక్కును మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ కె. నాగబాబు చేతుల మీదుగా భీమా పరిహారాన్ని అతని యొక్క భార్యకు అందజేసినారు. మరియు అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఈదరాడ జనసేన నాయకుడు యెరుబండి నాగేశ్వరరావు (చిన్ని ) మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్

**ప్రజాభూమి ప్రతినిధి. జగ్గంపేట**



సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ప్రశాంతి నిలయం వద్ద జరిగిన సత్యసాయి శత జయంతి ఉత్సవాలలో పాల్గొని స్వామివారి సమాది ని దర్శించుకున్న జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతు 'సత్యసాయి 1940లో తన 14వ ఏట 'అందిరినీ ప్రేమించు.. అందరినీ సేవించు' అనే సేవా మార్గాన్ని పుట్టపర్తిలో ప్రారంభించారు. ఆయనకు జన్మభూమి, కర్మభూమి పుట్టపర్తి. సత్యసాయి భక్తులు, విద్యార్థులు, సేవా దళ్ సహకారంతో సత్యసాయి శివైక్యం అయిన తరువాత 15 సంవత్సరాలుగా ఆయన చేపట్టిన సేవలను పారదర్శకంగా కొనసాగిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్, జనసేన స్టేట్ ప్రోగ్రామింగ్ కమిటీ కోఆర్డినేటర్ తుమ్మలపల్లి సాయి చందు, మాదారపు వీరబాబు,రేవూరి శ్రీను, వీరబాబు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి,తాళ్లపూడి**



శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవం సందర్భన్గా ఆదివారం సత్యసాయి కమీటీ అద్వర్యం లో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. తాళ్లపూడి మండలం నుండి 100 మందికి పైగా సత్య సాయి బాబా జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలకు పుటపర్తి వెళ్లారని కమిటీ సభ్యులు తెలిపారు. స్థానిక గీతమందిరం వద్ద సత్య సాయి బాబాకు పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పేద వారికి 100 మందికి అన్నదానం, వస్త్ర దానం చేశారు. సొలస రత్నాజీ అద్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులు మోపిదేవి సోమరాజు, బాణాల మూర్తి, అప్పన పంచాక్షరి, పలువురు మహిళలు అధిక సంఖ్య లొ పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు తప్పవు

**జగ్గంపేట ఎస్సై రఘునాథరావు**

**ప్రజాభూమి ప్రతినిధి జగ్గంపేట.**



జగ్గంపేట, మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు వాహనదారులను హెచ్చరించారు. ఆదివారం జగ్గంపేట గ్రామ శివారు గోకవరం వెళ్లే రోడ్డులో ఎస్సై రఘునాథరావు తన సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. ద్విచక్ర, ఆటోలు, కార్లు ఇతర వాహనాలను నిలుపుదల చేసి డ్రైవింగ్ చేస్తున్న వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేశారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని దీనివల్ల ప్రాణనష్టం సంభవిస్తుందని అవగాహన కల్పించారు. వాహనదారులు బాధ్యతగా మెలగాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రఘునాథరావు పేర్కొన్నారు.

## బాధితుడికి ఆర్థిక సాయం అందజేసిన రామారావు

**ఉప్పలగుప్తం ప్రజాభూమి ప్రతినిధి**



ఉప్పలగుప్తం మండలం గోపవరం కు చెందిన కుంచే బాలాజీరావు కాలికి గాయమై ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద చికిత్స పొందుతున్నాడు. బాధితుడు బాలాజీ రావును ఆదివారం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు పరామర్శించారు. బాధితుని వైద్యం నిమిత్తం రూ.10 వేలు చెక్కును బాలాజీకి రమణారావు అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రమణారావుకు బాలాజీ అతని కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సాధనాల శ్రీను,నక్కా సంపత్ కుమార్,నేరేడుమిల్లి శ్రీను,గంటా లక్ష్మీ ప్రసాద్,కుంచే బాబులు,విష్ణు,శేఖర్,చినబాబు,తాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి భక్తుల వైద్య సౌకర్యాలకు మరింత ముందడుగు

**వాడపల్లి వెంకన్న ఆలయంలో 24 గంటలు అంబులెన్స్ సౌకర్యం.**




**ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.**

ఆత్రేయపురం – కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయంలో మరిన్ని వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ప్రతి శనివారం సుమారు లక్ష మంది భక్తులు స్వామి వారి దర్శనానికి వస్తున్నారన్నారు. అలాగే మిగలిన రోజులలో కూడా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారని, వీరికి వైద్య సదుపాయం అందించడానికి 108 అధిరారులను కోరగా వారు తక్షణమే స్పందించి దేవస్థానం నందు 108 వాహనం డ్రైవరుతో సహా 24 గంటలు వుండేటట్లు అంబులెన్స్ ఏర్పాటు చేశారని తెలిపారు. వారికి దేవస్థానం తరుపున అడిషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ వారికి, వారి స్టాఫ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు దేవస్థానం తరుపున తెలుపుతున్నామన్నారు. అలాగే రానున్న రోజుల్లో భక్తుల సంఖ్య మరింత పెరుగుతుందని , ఆలయానికి ఎలాంటి ఏర్పాట్లు చేయాలో అన్ని విధాల చేయడానికి దేవాదాయ శాఖ అధికారులు ఆలోచన చేస్తున్నారని వివరించారు.

# కళత్తూరు ముంపు బాధితులకు రోటరీ క్లబ్ తిరుపతి,వేమన విజ్ఞాన కేంద్రం తిరుపతి వారు దాతల సహాయార్థంతో 55 కుటుంబాలకు వంట పాత్రలు పంపిణీ




ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం

తిరుపతిలోని రోటరీ క్లబ్బు ,వేమన విజ్ఞాన కేంద్రం తిరుపతి వారి ఆధ్వర్యంలో కేవీబి పురం మండలం కళత్తూరు ముంపు బాధితులకు ఒకటన్నర లక్షల రూపాయలు విలువ చేసే వంట పాత్రలను 55 కుటుంబాలకు కే వి బి పురం జడ్పీ హైస్కూల్లో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వేమన విజ్ఞాన కేంద్రం ట్రస్టు కార్యదర్శి మల్లారపు నాగార్జున, రోటరీ క్లబ్ తిరుపతి కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి పురుషోత్తం పటేల్, బాలోత్సవం నాయకులు నడ్డి నారాయణ, డాక్టర్ టి రవీంద్ర కుమార్, రోటరీ క్లబ్ రొటేరియన్స్ మార్కండేయ రెడ్డి సుందర రామ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నవంబర్ ఆరవ తేదీన రాయల చెరువు కట్ట తెగి సర్వస్వం కోల్పోయిన కళత్తూరు బాధిత దళితులకు తమ వంతు ఉడతా భక్తి గా సహాయం చేయాలని భావించిరోటరీ క్లబ్ తిరుపతి,వేమన విజ్ఞానకేంద్రం, రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ తదితర సంస్థలు కాలనీని గతంలో సందర్శించినందున వారి కష్టాలను దగ్గరుండి చూసి చలించి తమ వంతు చేతనైన సహాయం చేయాలని ఈ చిన్న పాటి వంట పాత్రలను అత్యంత పేద 55 కుటుంబాలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా తిరుపతి ప్రాంతంలో ఉన్న దాతలను సంప్రదించి అవకాశం ఉన్నంత మేరకు సహాయపడతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ సిఐటియు మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు వేమన విజ్ఞాన కేంద్రం సహాయకులు మోహన్ నాయుడు స్థానిక యూత్ నాయకులు జనసేన పార్టీ కేవీబీ పురం మండల అధ్యక్షులు థామస్, రావ్ కి , అంగన్వాడీ యూనియన్ నాయకురాలు,జ్ఞానమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు సరళ, లు వారికి గ్రామం తరపున దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ముంపు బాధితులు 55 కుటుంబాలు పాల్గొన్నారు .

# చెవిరెడ్డి ఇంట ఎర్రగొండపాళెం ఎమ్మెల్యే..!

## -సాదర స్వాగతం పలికిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

## -అక్రమ కేసులో చెవిరెడ్డి అరెస్టు అన్యాయం

## ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్




ప్రజాభూమి ప్రతినిధి,
తిరుపతి రూరల్

ప్రకాశం జిల్లా ఎర్రగొండపాళెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇంటికి ఆదివారం చేరుకున్నారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం



వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇంటిలోకి వెళ్లిన ఎమ్మెల్యే చంద్రశేఖర్ అక్రమ మద్యం కేసులో అరెస్టయిన చెవిరెడ్డి ఆరోగ్యం, బెయిల్ గురించి ఆరా తీశారు. కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షతో నిత్యం ప్రజలకుఏదో ఒకరకంగా మంచి చేసే ప్రజా నాయకుడు చెవిరెడ్డిని 159 రోజులుగా అక్రమ నిర్బంధంలో పెట్టడం అన్యాయమన్నారు. చెవిరెడ్డిని ఆదరించి అభిమానించే ప్రతి ఒక్కరికీ తెలుసని, అవకాశం వచ్చినపుడు ఈ ప్రభుత్వానికితగిన బుద్ధి చెబుతారన్నారు. చెవిరెడ్డి కుటుంబానికి పార్టీతో పాటు తాము అండగా ఉంటామని వెల్లడించారు. దేవుడి దయ, ప్రజల ఆశీస్సులతో కడిగిన ముత్యంలా చెవిరెడ్డి బయటకు వస్తారని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి ధైర్యం చెప్పారు.

# భగవాన్ శ్రీసత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాలు

## - మాజీ ట్రస్ట్ బోర్డు అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణం ముత్యాలమ్మ గుడి వీధిలో శ్రీసత్యసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీసత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొని శ్రీసత్య సాయి బాబాకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం టెస్ట్ సభ్యులు శేష వస్త్రం సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు.తారక శ్రీనివాసులు మాట్లాడుతూ.. భగవాన్ శ్రీసత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాలు సందర్భంగా బాబా భక్తులు అందరికీ కూడా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. భగవాన్ శ్రీసత్య సాయిబాబా 1926, నవంబర్ 23న జన్మించి ఈ నాటికిహోవంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. పుట్టపర్తి సాయిబాబా అనేక సేవా కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం జిల్లా మంచి నీటికి ఇబ్బంది పడుతూ..ఉంటే శ్రీసత్య సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా మంచి నీటికి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. పుట్టపర్తి సాయి బాబా హార్ట్ హాస్పిటల్ ప్రపంచ స్థాయి, గుండె ఇతర సంక్లిష్ట పరిస్థితుల్లో ఉచిత వైద్య సంరక్షణను అందించే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ బాబా ఏర్పాటు చేశారు. మరొకసారి పుట్టపర్తి సాయిబాబా భక్తులు అందరికీ కూడా 100వ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో మిద్దెల దామోదరం, డాక్టర్ మేలచూరు.చంద్రశేఖర్, పాండురంగయ్య, దామోదర్ నాయుడు, దామోదరం, బొచ్చు మధు, చెంగయ్య, పట్టణ ప్రముఖులు శ్రీవారి సురేష్, కంట ఉదయ్ కుమార్, మొగరాల.గణేష్, కొల్లూరు.హరినాథ్ నాయుడు, ఆవుల.శ్రీనివాసులు, బాల తదితరులు పాల్గొన్నారు...

# సూర్య ప్రభ వాహన సేవలో ప్రత్యేక ఆకర్షణగా బింస, పేరిణి, డోలు-పునిత నాట్యం

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు



తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం సూర్య ప్రభ వాహన సేవలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కళాబృందాల ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 15 కళాబృందాలు 250 మంది కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. పాండిచ్చేరి కరైకల్ కు చెందిన 20 మంది



కళాకారులు నెమలి డాన్స్, చెన్నై కళా నాట్యాలయానికి చెందిన 28 మంది కళాకారుల కేరళ ఫోక్ డాన్స్, విశాఖపట్నంకు చెందిన నారాయణమూర్తి బృందంలోని 24 మంది కళాకారుల అరకు బింస సాంప్రదాయ గిరిజన నృత్యం, తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ కు చెందిన



సతీష్ బృందం 22 మంది కళాకారుల పేరుని నాట్యం భక్తులను ఆకట్టుకుంది. తిరుపతికి చెందిన సాయినాథ్ బృందంలోని 24 మంది కళాకారుల దప్పు డాన్స్, రమ్య బృందం మోహిని అట్టం, సత్యనారాయణమూర్తి బృందం సమల్పూరి ఫోక్ డాన్స్, కేరళకు చెందిన సిద్దు పృధ్వీరాజ్ బృందం మహిషాసుర మర్దిని తమిళనాడుకు చెందిన వనజ ఉదయ్ బృందం దినకరా పరివారం భక్తులలో మరింత ఆధ్యాత్మిక ఆనందాన్ని పెంపొందించింది.ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ మూర్తుల వేషధారణలు, భరతనాట్యం, కూచిపూడి, కోలాటాలు ప్రదర్శించి భక్తులను ఆహ్లాదపరిచారు...

# సూర్యప్రభ వాహనం పై శ్రీ యోగ నారాయణ అలంకారంలో సిరుల తల్లి



ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు

తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆదివారం ఉదయం అమ్మవారు శ్రీశ్రీ యోగ నారాయణ అలంకారంలో సూర్య ప్రభ వాహనం పై భక్తులకు దర్శనమిచ్చారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళవాయిద్యాలు,



భక్తుల కోలాటాల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు వాహనసేవ సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు. లక్ష్మీ సమేతుడైన శ్రీమన్నారాయణుడు సూర్య మండలాంతర్గతుడై వెలుగొందుతున్నాడని ఉపనిషత్తులు పేర్కొంటున్నాయి. సూర్య భగవానుని కిరణస్పర్శతో పద్మాలు వికసిస్తాయి. అలాంటి పద్మాలే లక్ష్మికి నివాసస్థానాలు. సూర్య ప్రభ వాహనంలో అమ్మవారి దర్శనం ఆరోగ్యం, ఐశ్వర్యం, సత్సంతానం, సుజ్ఞానం మొదలైన ఫలాలను పరిపూర్ణంగా ప్రసాదిస్తుందని భక్తుల విశ్వాసం. వాహనసేవల్లో పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి.వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈఓ దేవరాజులు, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు బాబు స్వామి, శ్రీనివాసాచార్యులు, పలువురు అర్చకులు, అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు...

# సమాజ ప్రేమ తత్వమే సాయి బోధన

## -ఎస్.సి.వి నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి
- శ్రీకాళహస్తి టౌన్

సమాజ ప్రేమతత్వమే సత్య సాయిబాబా బోధన అని మనకు ఉన్నంతలో పది మందికి ఉపయోగపడుతూ ఆధ్యాత్మిక చింతనతో జీవించడమే అత్యున్నత మానవ జన్మకు సార్ధకమని మోక్ష కైవల్యానికి మార్గమని శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్.సి.వి నాయుడు అన్నారు. శ్రీకాళహస్తి ముత్యాలమ్మ గుడిలోని శ్రీసత్య సాయి బాబా మందిరంలో సత్య సాయిబాబా శత వార్షికోత్సవం పూజాది కార్యక్రమాలు అత్యంత వేడుకగా నిర్వహించారు. సత్య సాయి బాబా మందిరాన్ని ప్రత్యేక పుష్పాలు అరటి మామిడి తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. సత్యసాయి చిత్ర పటానికి ప్రత్యేక పుష్పాలంకరణలు చేసి శివపార్వతుల విగ్రహాలకు విశిష్ట అలంకారాలు చేశారు. ప్రత్యేక పుష్పాలతో సత్యసాయి జన్మదిన శుభాకాంక్షలు ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఆకర్షణీయంగా దీపాలను వెలిగించారు. శ్రీసత్య సాయి బాబా శత వార్షికోత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి మాజీ ఎమ్మెల్యే ఎస్.సి.వి నాయుడు ప్రారంభించారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సాయి సంకీర్తనాలతో విశేష భజనలు నిర్వహించారు. సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పేదలకు వస్త్రాలు పంపిణీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే ఎస్.సి.వి నాయుడు



ప్రారంభించి పేదలకు పంపిణీ చేశారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ఎస్.సి.వి నాయుడు ప్రసంగిస్తూ సత్య సాయి బాబా మానవ రూపంలోని దేవుడని అభివర్ణించారు. మనిషి రూపంలో భగవంతుడు సమాజ హితం కోసం మానవాళిని సన్మార్గంలో నడిపించేలా చేస్తారన్నారు. సత్య సాయి బాబా ఆధ్యాత్మిక చింతన పెంపొందించడంతోపాటు సాగునీరు, తాగునీరు, వైద్య సేవలు వంటి బహుత్కర సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. సమాజాన్ని ప్రేమించండి, పరుల హితం కోరుకుంటూ సేవా మార్గంలో సాగాలన్న సత్య సాయి బాబా బోధన ఆచరించాలని కోరారు. మనసులో దేవుడికి పూజలు చేసి, మనస్సు దేవుడిపై లగ్నం చేసి ఆధ్యాత్మిక చింతనతో సామాజి హితాన్ని కోరుకుంటూ సన్మార్గంలో సాగి జీవితాన్ని సార్ధకం చేసుకుంటూ మోక్షమార్గాన్ని పొందాలని ఎస్సివి నాయుడు సూచించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేశారు. ఈ పూజాది కార్యక్రమాల్లో డాక్టర్ చంద్రశేఖర్, సత్య సాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు...

# భగవాన్ శ్రీసత్యసాయి బాబా వారి 100వ జయంతి

## తహసిల్దార్ కార్యాలయంలో జయ జయ రావు ఆధ్వర్యంలో భగవాన్ శ్రీసత్యసాయి బాబా శత జయంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి - కోట

భగవాన్ శ్రీసత్యసాయి బాబా వారి 100వ జయంతి సందర్భంగా..తిరుపతి జిల్లా కోట మండలం తహసిల్దార్ కార్యాలయంలో జయ జయ రావు ఆధ్వర్యంలో భగవాన్ శ్రీసత్యసాయి బాబా శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాకాడు ఏఎంసీ చైర్మన్ మర్రి ప్రమీల చేతుల మీదగా భగవాన్ శ్రీసత్యసాయి బాబా చిత్ర పటానికి పూలమాల వేయడం జరిగింది. ఏఎంసి చైర్మన్ మర్రి ప్రమీల మాట్లాడుతూ.. ముఖ్యంగా ప్రతివారు చదువుకోవాలని ప్రభుత్వాలలో పోటీపడి కేజీ టు పీజీ వరకు పేదలకు ఉచిత విద్యను అందించి వారి జీవితాలు వెలుగులు నింపిన వ్యక్తి భగవాన్ శ్రీసత్య సాయి బాబా అని తెలియజేశారు. తహసిల్దార్ జయ జయ రావు మాట్లాడుతూ..ప్రేమ, అహింస, సత్యం, ధర్మం, శాంతి, ప్రతి మనిషికి జీవిత పరమార్ధం అని బోధించిన భగవాన్ శ్రీసత్య సాయి బాబాకి శత జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీటీసీ సభ్యులు శంషుద్దీన్, దార సురేష్, మాట్లాడుతూ.."మానవసేవ మాధవసేవ" అని బోధించడమే కాకుండా సంపూర్ణంగా నమ్మి విశ్వసించారు. ఈనాడు 140 దేశాల్లో బాబా భక్తులు ఉన్నడమే కాకుండా వారంతా వివిధ మార్గాల్లో సేవలు అందిస్తున్నారు. విద్య, వైద్య, తాగునీటి, సౌకర్యం కల్పించడంలో ఎంతో కృషి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జయ జయ రావు, ఏఎంసి చైర్మన్ మర్రి ప్రమీల, ఎంపీటీసీ సభ్యులు, శంషుద్దీన్, దారా.సురేష్, కోట మండలం సోషల్ మీడియా కో - కన్వీనర్ మీజూరు. మధు బాబు, నీలేష్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వోలు, మరియు తదితరులు పాల్గొన్నారు...

# స్విమ్స్ హాస్పిటల్లోని ల్యాబ్ లను పరిశీలించిన ఎన్.ఎ.బి.యల్. బృందం

### శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) హాస్పిటల్లోని ల్యాబ్‌లను ఎన్.ఎ.బి.యల్. బృందం పరిశీలన

### నవంబరు 22, 23వ తేదీలలో రెండు రోజులపాటు పరిశీలించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తురక అమరనాథ్ - తిరుపతి.




స్విమ్స్ హాస్పిటల్ రాయలసీమ జిల్లాలకే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం టిటిడి సహకారంతో వైద్య సేవలు అందిస్తోంది. ముఖ్యంగా ప్రభుత్వ రంగ ఆసుపత్రుల్లో భారతదేశంలోనే మొదటగా స్విమ్స్ హాస్పిటల్‌కు ఇదివరకే ఎన్.ఎ.బి.ఎచ్. మరియు నర్సింగ్ ఎక్సలెన్స్ గుర్తింపు లభించింది. ఇదేతరహాలో ప్రస్తుతం నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్. బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఎన్.ఎ.బి.ఎల్ బృందం హెమటాలజీ, బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, ఇతర లాబొరేటరీ విభాగాల్లో నాణ్యతా వ్యవస్థలు, టెక్నికల్ కాంపిటెన్స్, డాక్యుమెంటేషన్, క్వాలిటీ కంట్రోల్, పరికరాల కాలిబ్రేషన్, సిబ్బంది నైపుణ్యం మరియు పేషెంట్ సేఫ్టీ ప్రమాణాలను సమీక్షించింది. ఈ సందర్భంగా ఎన్.ఎ.బి.యల్ బృంద సభ్యులు మాట్లాడుతూ స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్. ఆర్ వి కుమార్ ఆధ్వర్యంలో అన్ని విభాగాల అధ్యాపకులు,క్వాలిటీ మేనేజ్మెంట్ సెక్షన్, టెక్నికల్ సిబ్బంది, నర్సింగ్ టీంలు, పరిపాలనా సిబ్బంది మరియు ఇతర సహాయక విభాగాలు తమ బృందానికి చక్కటి సహకారం అందించినట్టు తెలిపారు. ఎన్.ఎ.బి.యల్ వల్ల స్విమ్స్ పేషంట్ కేర్, డయగ్నస్టిక్ సేవల్లో ఉన్న నాణ్యతను మరింత బలోపేతం చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ ఎన్.ఎ.బి.యల్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ టీమ్ వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అకాడమీ సేవలను మరింత విస్తృత పరచాలి

## తెలుగు - సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్. డి. విల్సన్

## శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో శరత్ చంద్రకు సత్కారం



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి:తిరుపతి.

రాష్ట్రంలో తెలుగు, సంస్కృత అకాడమీ సేవలను మరింత విస్తృత పరచాలని శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షులు, ఏపీ రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు కోరారు. ఈమేరకు ఆదివారం తిరుపతికి వచ్చిన అకాడమీ చైర్మన్ ఆర్.డి. విల్సన్ శరత్ చంద్రను ప్రత్యేకంగా కలిసి చర్చించారు. తిరుపతి ప్రాంతీయ కార్యాలయంలో శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షులు, ఏపీ రాష్ట్ర అధ్యక్షులు, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ గుత్తా హరిసర్వోత్తమ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయంగా సత్కరించారు. కేంద్ర ప్రభుత్వ "రాజ్యమహిళా సమ్మాన్" అవార్డు గ్రహీత, ప్రముఖ రచయిత్రి, సామాజికవేత్త డాక్టర్



నల్లాని రాజేశ్వరి రచించిన వ్యాస సంపుటి "సాధికారత", కవితా సంపుటి "బంగారుతల్లి" పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ కార్యదర్శి వి. తాండవకృష్ణ, పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ తిరుపతి ఛాప్టర్ అధ్యక్షులు డా. జి.ఎస్. ప్రసాద్, సభ్యులు రవీంద్ర, అకాడమీ అసిస్టెంట్ మేనేజర్ రవి ప్రసాద్, ధనుంజయ రెడ్డి, ఇతర సిబ్బం ది పాల్గొన్నారు. తెలుగు సంస్కృత అకాడమీ కార్యక్రమాలను మరింత విస్తృత పరుస్తామని ఈ సందర్భంగా చైర్మన్ శరత్ చంద్ర హామీ ఇచ్చారు. త్వరలో కవులు, రచయితలు, విద్యావేత్తలు, విషయ నిపుణులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. అకాడమీ పుస్తకాల ముద్రణతో పాటు సదస్సుల నిర్వహణకు కృషి చేస్తానన్నారు. తెలుగు భాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని పిలుపునిచ్చారు.

# చారిత్రక ఆనవాళ్ల చలపర కోన

- కొండ గుహల్లో ఆదిమానవుడు గీసిన చిత్రాలు
- మహర్షులు తపస్సు చేసిన గురుతులు
- మెగాలిథిక్ కళకు సారూప్యత అంటున్న పురావస్తు అధ్యయనకారులు
- ముడిపల్లెలో ఏర్పాటుచేసిన రాతి శాసనానికి నేటితో 600 యేళ్లు

ఇక్కడి రాళ్లలో కొన్ని వేల ఏళ్ల చరిత్ర దాగుంది. ఆదిమానవుల జీవన శైలిని తెలిపే అనేక గుర్తులు ఇక్కడ దర్శనమిస్తున్నాయి. ప్రాచీన చరిత్రను తెలిపే ఆధారాలు ఇక్కడ అనేకం. ఆదిమ మానవుడి కాలంనాటి శిలా చిత్రలేఖనాలు, ఎరుపు వర్ణంలో మానవ చిత్రాలు, చక్రాల గుర్తులు దర్శనమిస్తాయి. ఖ్యాతిని పెంచే చరిత్ర ఈ గుహల్లో దాగుంది.









ప్రజాభూమి ప్రతినిధి – నగరి

మండలంలోని ముడిపల్లి గ్రామం నుండి 3 కి.మీ దూరంలో స్థానికంగా 'చలపరకోన' అని పిలువబడే కొండ ఉంది. చలపరమ్మ ఆనే దేవత కారణంగా ఈ ప్రాంతానికి చలపరకోన అనే పేరు వచ్చింది. స్థానిక ప్రజలు ఈ దేవతకు శుభ సందర్భాలలో పూజలు చేస్తారు. గ్రామదేవతగా కొలుస్తారు సమీపంగా ఉన్న గుహ లోపల చలపరమ్మ దేవత ఉండేదంటూ అక్కడ ప్రార్థనలు చేస్తారు. ఈ ప్రదేశానికి దగ్గరగా గతంలో పురాతన శిలాయుగం పనిముట్లు గుర్తించబడ్డాయి. పరిసరాల్లో 3వ శతాబ్దం నాటి చారిత్రక అవశేషాలు కనుగొన్నారు.

**రాతి కళ :** చలపరకోన గుహలో ఆదిమ మానవులు గీసిన చిత్రాలు దర్శనమిస్తున్నాయి. రాతి కళలో మానవ, జంతు, మత, రేఖాగణిత, ఇతర గుర్తించబడని డ్రాయింగ్‌లకు చెందిన అనేక చిత్రాలు కనుమరుగు అయ్యే స్థితిలో ఉన్నాయి. చిత్రాలను గీయడానికి ఆది మానవుడు ఎరుపు, ఎరుపు గోధుమ, తెలుపు వర్ణద్రవ్యాలను ఉపయోగించాడు. ఈ రాతి గుహలోని రాతి కళ వివిధ పురావస్తు కాలాల ద్వారా కళాత్మక వ్యక్తీకరణల కొనసాగింపును చూపుతుంది. ప్రస్తుతం చలపరకోన రాతి గుహలో రాతిపై చెక్కిన చక్రాలు, త్రిశూలాలు, వత్తాలు, ఒకరి చేతులు ఒకరు పట్టుకున్న మానవ వరుస, తల్లిదండ్రులు బిడ్డ చేయి పట్టుకుని నడుస్తున్న భంగిమగా గుర్తించబడ్డాయి. ఆర్కియాలజికల్ అధ్యయనాలు వెల్లడించిన మేరకు ఆది మానవులు సహజంగా లభించే ఖనిజాలు, మూలికలు, జంతు పదార్థాలను వాటి పరిసర వాతావరణంలో కలపడం ద్వారా రంగులు వేశారు. పలు చిత్రాలు మసకబారి ఉన్నాయి. ఈ బొమ్మల పరిశీలనల ఆధారంగా కొన్ని వేలయేళ్ల చరిత్ర ఇక్కడ దాగి ఉన్నట్లు స్పష్టమౌతుంది.

**మెగాలిథిక్ కళతో సారూప్యత**

ప్రాచీన చరిత్ర, పురావస్తు శాస్త్ర పరిశోధకులు కొండగుహలోని చిత్రాల ఆధారంగా చేసిన పరిశోధనల్లో చలపరకోనలో చెక్కివున్న చక్రాల బొమ్మలు మల్లయ్యపల్లి, సుండుపల్లి మెగాలిథిక్ సమాధులలో చిత్రించిన చక్రాలతో సారూప్యతలను కలిగి ఉన్నాయని, మానవ బొమ్మలు మల్లయ్యపల్లి మెగాలిథిక్ కళతో సారూప్యతలను కలిగి ఉన్నాయని వీటి ఆధారంగా చలపరకోన యొక్క రాతి కళ మెగాలిథిక్ కాలానికి చెందినదిగాను ఉండవచ్చని పురావస్తు అధ్యయనకారులు పేర్కొంటున్నారు.

**జైన సంస్కతిని చాటే రాతి చిత్రాలు**

కొండలపై జైన సంస్కతిని చాటే చిత్రాలు కూడా చెక్కబడి ఉన్నాయి. జైన సన్యాసులు సహజ గుహలు లేదా రాతి ఆశ్రయాలలో నివసించారు. అందువల్ల ఈ సహజ గుహలు జైన మతంతో ముడిపడి ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల నాగతీర్థం కొండరాతిపై చెక్కబడి ఉన్న ఆకారానికి రంగులు అద్దడం ద్వారా రాతిపై ఉన్న చిత్రం వర్ధమాన మహావీరునిగా అధ్యయన కారులచే గుర్తించబడింది. ఈ ఆధారాలతో జైన సంస్కతి కూడా ఈ ప్రాంతాల్లో ఆచరించినట్లు స్పష్టమౌతోంది. సప్తమాతుకల కాలి ముద్రలు చెక్కిఉండటంతో తరువాత వచ్చిన తరాలు సప్తమాతుకల ఆరాధన చేసినట్లు తెలుస్తోంది. ఆపై కొండగుహల్లో నివశించిన మహర్షులు కొండగుహలో శివలింగ ప్రతిష్ఠ చేసి సర్పాలు చెక్కారు. రాతిపై తమిళంలో చెక్కిన రచనల ఆధారంగా నాగదేవతకు ప్రతీకగా సర్పాలను 1894వ ఏడాది చెక్కినట్లు తెలుస్తోంది. నాగ ప్రతిమల ఆధారంగా ఈ ప్రాంతానిక నాగతీర్థం అనే పేరు స్థిరపడింది. ఈ ప్రదేశంలో వేర్వేరు వ్యక్తులు వేర్వేరు కాలాల్లో వేర్వేరు దేవుళ్లను పూజించారని ఆధారాలు చెబుతున్నాయి.

**మహర్షులు తపస్సుచేసిన గురుతులు**

ఇక్కడి కొండలపై మహర్షులు (మునీశ్వరులు) తపస్సుచేసిన గుర్తుగా వారు రాతిగుహల్లో నిర్మించుకున్న కుటీరాలు ఇక్కడ ఉన్నాయి. మునీశ్వరులు సంచరించిన ప్రాంతం కావడంతో కొండకు పక్కనే ఉన్న గ్రామాన్ని మునిపల్లి అని అనేవారని కాలక్రమేణా అది ముడిపల్లిగా మారిందని చరిత్రకారులు చెబుతారు.

**ముడిపల్లె రాతిశాసనానికి 600యేళ్లు**

చారిత్రక విశేషాలకు నెలవుగా చెప్పుకునే చలపరకోన, నాగతీర్థం కొండలకు సమీపంగా కరియమాణిక్య స్వామి ఆలయ సమీపం ఒక రాతి శాసనం ఏర్పాటుచేయబడింది. అందులో ప్రాచీన తమిళలిపిలో చెక్కబడివున్న సమాచారం పురావస్తుశాస్త్ర వేత్తలు అధ్యయనం చేసిన మేరకు ఈ శాసనం 1426 సెప్టెంబరు 8వ ఏర్పాటుచేశారు. నేటితో ఈ శాసనానికి 600 యేళ్లు పూర్తిచేసుకుంది.

# పాపా రెడ్డి మనోజ్ రెడ్డి జన్మదిన వేడుకలు

- నాయకుడి పుట్టినరోజు వేడుకలకు జనసందడి. అభిమానులతో కిక్కిరిసిన ప్రాంగణం
- చరణ్ రెడ్డి, సురేష్ ప్రత్యేక ఆతిథ్యం. భారీ గజ మలతో మనోజ్ రెడ్డికి ఘన ఘనాభినందనలు
- పూల వర్షంలో నాయకుడి రాక.. యువత నినాదాలతో మార్మోగిన గ్రామం
- వేలాది మంది హాజరు. ప్రాంతం అంతా పండుగలా మారిన జన్మదిన వేడుకలు
- ప్రజల ప్రేమే నా బలం. మనోజ్ రెడ్డి భావోద్వేగ వ్యాఖ్య
- భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు, శుభాకాంక్షలతో మెరిసిపోయిన గ్రామం







ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం గొల్లాపాలెం గ్రామంలో పాపా రెడ్డి మనోజ్ రెడ్డి పుట్టిన రోజు ఘనంగా చరణ్ రెడ్డి, సురేష్ ఆధ్వర్యంలో విశేష ఏర్పాట్లు చేశారు. భారీ గజ మాలతో ప్రధాన ఆకర్షణ వాకాడు పరిసర గ్రామాలలో ప్రజాదరణ గల నాయకుడు పాపా రెడ్డి మనోజ్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అతి పెద్ద స్థాయిలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. యవత, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు, అభిమానులు వేలాది మంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన నిర్వాహకులుగా చరణ్ రెడ్డి, సురేష్ ముందుండి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రత్యేకంగా తెప్పించిన అతి పెద్ద భారీ గజ మాల ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేదిక పై సందడి. మనోజ్ రెడ్డి రాగానే పూల వర్షం. వివిధ సంఘాల శుభాకాంక్షలు. యువత నినాదాలతో హోరెత్తిన ప్రాంగణం. మహిళల హారతితో సాంప్రదాయ స్వాగతం చరణ్ రెడ్డి మాట్లాడుతూ.. మనోజ్ రెడ్డి ప్రజలందరినీ సమానంగా ఆదరిస్తారు. ఆయన నాయకత్వం మా ప్రాంతానికి శక్తి అన్నారు. సురేష్ మాట్లాడుతూ..ఈ వేడుక వందలాది మంది ప్రేమను చూపిస్తోంది. మనోజ్ అన్నకు ప్రజల మద్దతు ఎంత ఉందో స్పష్టం అవుతోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువత దయాకర్, మాజీ జెడ్పిటిసి బత్తిని.ప్రమీల, టిడిపి యువత వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు...

# జనసేన పార్టీ జన సైనికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

## -చంద్రగిరి ఇంచార్జ్ దేవర మనోహర్

### పెనుగొండ లోకేష్ కుటుంబానికి ప్రమాద బీమా ఐదు లక్షల చెక్కును అందజేసిన పార్టీ ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు నాగబాబు





ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం రాయలచెరువు పంచాయతీ కి చెందిన క్రియాశీలక సభ్యుడు పెనుగొండ లోకేష్ క్రియాశీలక ప్రమాద భీమా చెక్ 5,00,000 లక్షల రూపాయలను వారి నామినీ,సతీమణి యామినికి ఆదివారం జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలను సారం పార్టీ ప్రధాన కార్యదర్శి, శాసన మండలి సభ్యులు నాగబాబు చేతుల మీదుగా చెక్ ను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఇంచార్జ్ దేవర మనోహర్ మాట్లాడుతూ జనసేన పార్టీ జనసైనికులకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. పార్టీలో క్రియాశీలక జనసైనికుడు పెనుగొండ లోకేష్ ప్రమాదవశాత్తు మరణించడంతో వారి కుటుంబానికి ఐదు లక్షలు ఆర్థిక సహాయం అందించిన మా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి, ప్రధాన కార్యదర్శి నాగబాబుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో క్రియా వాలంటీర్ మరియు రామచంద్రపురం మండల అధ్యక్షులు సంజీవి హరి ,మండల నాయకులు రఘు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నెల్లూరుపల్లి కొత్తపాళెంలో ముమ్మరంగా కోటి సంతకాల సేకరణ

ప్రజాభూమి ప్రతినిధి – కోట

రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు నేదురుమల్లి హరీష్ చంద్రా రెడ్డి ఆదేశాలతో ఆయన అనుచరులు కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాళెం గ్రామంలో ఆదివారం ముమ్మరంగా సంతకాలు సేకరించారు. గ్రామంలోని దుకాణాలు, ఇళ్ల వద్దకు వెళ్లి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఉద్దేశ్యాన్ని వివరించారు. పేద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించాలన్న సదుద్దేశంతో నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 వైద్య కళాశాలలను తీసుకువచ్చి వాటిలో ఏడు మెడికల్ కళాశాలలు పూర్తిచేసారని వీటిలో ఐదు కళాశాలలలో ప్రస్తుతం తరగతులు సైతం నిర్వహిస్తున్నారని ప్రజలకు తెలిపారు. మిగిలిన కళాశాలలు నిర్మాణదశలో ఉండగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఈ మెడికల్ కళాశాలల నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తెస్తే జగన్ మోహన్ రెడ్డికి మంచి పేరు వస్తుందనే రాజకీయ దురుద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం వాటిని పూర్తిచేయకుండా మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంతో ప్రైవేటుపరం చేసిందని ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా తమ అభిమాన నాయకుడు నేదురుమల్లి.హరీష్ చంద్రా రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణలో భాగంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రభుత్వ మెడికల్ కళాశాలల ఆవశ్యకతను వివరిస్తూ స్వచ్ఛంధంగా సంతకాలు సేకరిస్తున్నామని వారు తెలిపారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో నేదురుమల్లి హరీష్ రెడ్డి అనుచరులు మద్దెల.రమేష్, రవికిరణ్, హరీష్, శ్రీనివాసులు, కృష్ణ, హరి కృష్ణ, కోటయ్య తదితరులు పాల్గొన్నారు...



# నివాస ప్రాంతాల్లో అక్రమ కార్యాల అనుమతులు రద్దు చేయండి- సిపిఎం




ప్రజాభూమి ప్రతినిధి కెవిబి పురం

కెవిబిపురం మండలం ఎగువపూడి నివాస ప్రాంతాలకు దగ్గరగా అక్రమంగా క్వారీలకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆదివారం నాడు క్వారీ యాజమాన్యం గుట్టు చప్పుడు కాకుండా నివాస ప్రాంతాలకు అతి దగ్గరగా యంత్రాలను దించ దంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు దిగడంతో యంత్రాలు వెనక్కి వెళ్లారని జనార్ధన్ తెలిపారు. యాజమాన్యం గ్రామస్తుల అభిప్రాయాలకు భిన్నంగా క్వారీ నడపాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు.తక్షణమే అక్రమంగా మంజూరు చేసిన క్వారీ అనుమతులను అధికారులు రద్దు చేయాలని జనార్ధన్ డిమాండ్ చేశారు .లేనట్లయితే క్వారీ యాజమాన్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు.

# ఎస్సీ, ఎస్టీ యువతకు ఉచితంగా యూపీఎస్సి సివిల్స్ కోచింగ్

**దరఖాస్తుకి ఆఖరు తేది 26.11.2025**

**నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి**

**అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్, ఐ.ఏ.ఎస్. వి.ప్రసన్న వెంకటేష్**




ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి– తిరుపతి.

ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగ యువతకు యూపీఎస్సీ సివిల్స్ ఉచిత శిక్షణ ఇస్తున్నామని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఐఏఎస్ వి.ప్రసన్న వెంకటేష్ ఆదివారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని 340 మంది నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతకు యూపీఎస్సి సివిల్స్ ప్రిలిమినరీ ఎగ్జామ్ కి ఉచిత శిక్షణ ఇవ్వనున్నాం.విజయవాడ,విశాఖపట్నం, తిరుపతి డా.బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. 4 నెలల శిక్షణా కాలంలో (10.12.2025 నుంచి 10.04.2026 వరకు) అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తాం. ఈ నెల 13 నుంచి 26 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించబడతాయి. దరఖాస్తుకు మరో మూడు రోజులలే మిగిలి ఉన్నందున అభ్యర్థులు త్వరగా చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 30.11.2025 న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తాం. మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తాం. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి, మరిన్ని వివరాలకు వెబ్ సైట్ ని సంప్రదించాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వి.ప్రసన్న వెంకటేష్ తెలిపారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ

**తిరుపతి జిల్లా ఎస్.సి.సెల్ ఉప అధ్యక్షులు రమణయ్య**



ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు సత్యవేడు వైస్సార్సీపీ సామాన్యకర్త నూకతోటి.రాజేష్ సూచనలతో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రవేటికరణకు మద్దతుగా కోటి సంతకాల కార్యక్రమంను తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం తొండూరు పంచాయతీ పరిధిలో సొసైటీ శ్రీహరి కోట కాలని సిద్ధమాగ్రహారం చిన్నపూడి గ్రామాలలో సర్పంచ్ మరియు జిల్లా ఎస్.సి.సెల్ ఉప అధ్యక్షులు ఎలావురు.రమణయ్య ఆధ్వర్యంలో సుమారు 500 పైగా సంతకాల సేకరణ కార్యక్రమంను ప్రారంబిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమణయ్య మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం ప్రభుత్వం కాలేజీలను ప్రవేటికరణ ద్వారా ప్రజలను ప్రభుత్వ విద్యకు దూరం చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేయడం దుర్మార్గపు ఆలోచనగా అయన అన్నారు. ఈ రాష్ట్రంలో వైస్సార్సీపీ పార్టీ విద్యారులకు పేదలకు అండగా నిలిచే పార్టీ బలహీనవర్గాలకు మైనార్టీలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎలాంటి పోరాటలకు ప్రజల పక్షాన నిలబడుతుంది అని అయన సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమం కొమ్మలపూడి నాగరాజు. ఓబుళపురం ప్రభ, ఎలావురు.సుబ్బారామయ్య, తదితరులు పాల్గొన్నారు...

# శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు ట్రస్ట్ చైర్మన్ కొట్టె సాయిని కలిసిన స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యులు





ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు చైర్మన్ కొట్టె.సాయి ప్రసాద్, దేవస్థానం ఆఫీస్ నందు స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. స్వేచ్ఛ ఫౌండేషన్ ఫౌండర్ వంశీ యాదవ్ మాట్లాడుతూ..ఏర్పేడు మండలం కాందదు పంచాయతీ ఈ వర్ష కాలంలో స్వేచ్ఛ ఫౌండేషన్ వద్దకు వచ్చిన సమస్యలను అర్జీ రూపంలో కొట్టె.సాయి ప్రసాద్, అందజేశారు. సామాన్య జనసేన కార్యకర్త నుండి శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ గా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొట్టె. సాయి ప్రసాద్, మాట్లాడుతూ.. స్వేచ్ఛ ఫౌండేషన్ వంశీ చేస్తున్న సేవలు అమోగం అని ఒక పక్కన చిన్న పాటి ఉద్యోగం చేస్తూ సమాజ సేవా చేస్తున్న స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. వాళ్ళు తీసుకోచ్చిన సమస్యలను తొందర్లోనే పరిష్కారం చూబుతానని తెలిపారు. స్వేచ్ఛ ఫౌండేషన్ వంశీకి శాలువా మరియు శ్రీకాళహస్తి స్వామి అమ్మవార్ల ఫోటోతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ ఫౌండేషన్ ఫౌండర్ వంశీ యాదవ్, సభ్యులు, ఢిల్లీప్, పాల్గొన్నారు..

# అపోహాలు వీడి రక్తదానం చేయండి

## చెందోడులో రక్తదానం శిబిరాన్ని ప్రారంభించిన దువ్వూరు





ప్రజాభూమి ప్రతినిధి - కోట

గ్రామీణ ప్రాంతాల్లో యువత రక్తదానం పై ఉన్న అపోహాలు వీడి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని వైఎస్ఆర్ సీపీ నాయకులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఆదివారం కోట మండలం చెందోడు గ్రామంలో స్వర్గీయ విద్యా ప్రదాత ముప్పవరపు. వెంకటేశ్వరరావు, వారి శ్రీమతి ముప్పవరపు.ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం యం.వి.రావు ఫౌండేషన్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని దువ్వూరు శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారు. ముందుగా వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి, చిత్రపటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజల్వన చేసి వారి ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. శ్రీనివాసులు రెడ్డి ముందుగా రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ..పలు రక్తదాన కేంద్రాల వారు గ్రామీణ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్న నేటికీ యువతలో మార్పు రావడంలేదని స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆరోగ్యవంతులు కావడమే కాక మరొకరికి ప్రాణదాతగా నిలవాలని తాను 53 సార్లు రక్తదానం చేశానని తెలిపారు. అనంతరం గూడూరు పట్టణానికి చెందిన మేడి పల్స్ రక్తనిధి కేంద్రం ద్వారా పలు ప్రాంతాల నుంచి వచ్చిన రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు. రక్త దాతలకు ఎం.వి.రావు ఫౌండేషన్ నిర్వాహకులు మేడి పల్స్ రక్త నిధి కేంద్రం నిర్వాహకులు పండ్లు, శీతల పానీయం, సర్టిఫికెట్ తో పాటు ఒక ఫ్లాస్కోను కూడా అందజేశారు. ఈ సందర్భంగా మేడి పల్స్ రక్త నిధి కేంద్రంఇంచార్జ్ ఎం.సురేష్ మాట్లాడుతూ.. ఎం.వి.రావు ఫౌండేషన్ నిర్వాహకులు అనునిత్యం సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు అందుకుంటున్నారని ఈ క్రమంలో మా బ్లడ్ బ్యాంకు ద్వారా అనునిత్యం రక్త దాతలచే రక్తాన్ని అందించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకుంటూ..తల సేమియాతో బాధపడుతున్న చిన్నారులను ఆదుకునే నిమిత్తం రక్తదాన శిబిరాలు ద్వారా రక్తాన్ని అందిస్తూ మాకు పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. కోట పట్టణంలో ఎన్.సి. ఆర్. నివాసం సమీపంలోని సాయి సంస్థాన్ ట్రస్ట్ మందిరంలో కంటి వైద్య శిబిరంజరుగుతుందని కావున కంటి సమస్యలతో బాధపడేవారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి హాజరై కంటి ఆపరేషన్లు చేయించుకోవాలని ఎం.వి.రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు.లీలా మోహన్ కృష్ణ కోరారు. ఈ రక్తదాన శిబిరంలో హాజరై రక్తదానం చేసిన రక్త దాతలకు లీలామోహన్ కృష్ణ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వీ.రావు ఫౌండేషన్ నిర్వాహకులు ముప్పవరపు.లీలా మోహన్ కృష్ణ, ఎం.విజయలక్ష్మి, ఎం.ధరణి., చంద్రగిరి గోపి, బాలు మెడిపల్స్ టెక్నీషియన్లు రక్తదాతలు పలువురు పాల్గొన్నారు...

## నగరి సీఐగా మల్లికార్జున రావు



ప్రజాభూమి ప్రతినిధి - నగరి

నగరి సీఐగా మల్లికార్జునరావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరలో సీఐగా బాధ్యతలు నిర్వహించిన విక్రమ్ తిరుపతి స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీపై వెళ్లడంతో తిరుపతి ఇంటలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తూ వచ్చిన మల్లికార్జున రావు బదిలీపై నగరికి విచ్చేశారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నూతన సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రత్యేక దృష్టిసారిస్తానన్నారు.

## దివ్యాంగులకు అన్నదానం



ప్రజాభూమి ప్రతినిధి - నగరి

సత్యసాయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని షిరిడిసాయి సేవా కేంద్రం కన్వీనర్ లాయర్ మురళీధర్ దివ్యాంగులకు అన్నదానం చేశారు. ఆదివారం టీఆర్ కండ్రిగ వద్ద గల శిరీడ్స్ దివ్యాంగుల పాఠశాలకు సిబ్బందితో పాటు చేరుకున్న ఆయన వారికి అన్నదానం చేయడంతో పాటు వారికి అవసరమైన సబ్బులు, పేస్టులు అందించారు. ఈ కార్యక్రమంలో షిరిడిసాయి సేవా కేంద్రం సభ్యులు, శిరీడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం. చంద్రబాబు, ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ



ప్రజాభూమి ప్రతినిధి - సూళ్లూరుపేట

విజయవాడలో ఆదివారం జరిగిన సూళ్లూరుపేట నియోజకవర్గం దొరవారి సత్రం మండలం తనియాలి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త లోకాద్రి నాయుడు, లక్ష్మీ శ్యామలమ్మ కుమారుడి నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే డాక్టర్.నెలవల విజయశ్రీ లు నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ ఎంపీ నెలవల. సుబ్రహ్మణ్యం, సూళ్లూరుపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిరువూరు.సుధాకర్ రెడ్డి, సూళ్లూరుపేట అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుతోట.రమేష్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు పచ్చ మాధవ నాయుడు, సూళ్లూరుపేట వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు అడికుప్పం బాలచంద్ర, ఓజిలి, పెళ్లకూరు దొరవారిసత్రం మండలాల టిడిపి అధ్యక్షులు గుజ్జులపూడి.విజయ్ కుమార్ నాయుడు, సంచి కృష్ణయ్య, వేమసాని.శ్రీనివాసులు నాయుడు, చిల్లకూరు సొసైటీ డైరెక్టర్ పెళ్యాకూరు.గోపాల కృష్ణ, టిడిపి నాయకులు సెల్వం, పలణి, కొక్కు.శంకరయ్య, సంచి విజయ్, నాగేంద్ర నాయుడు, వేమసాని శోభన్ నాయుడు, సుదర్శన్ రావు, పాలవూరు నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు...

## పల్లమాల ఎంపీ.ఎస్ పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమిపూజ

### దాతలుగా ఆల్బాని ఆంధ్ర అసోసియేషన్ కేలిఫోర్నియా, ఇ.మొహన



ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని వల్లమాల ఎం.పి.ఎస్. పాఠశాల పరిధిలో కొత్త డైనింగ్ హాల్ నిర్మాణం కోసం ఆదివారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ నిర్మాణానికి ప్రధాన దాతలుగా ఆల్బాని ఆంధ్ర అసోసియేషన్ కాలిఫోర్నియా సభ్యులు ఈ. మొహన ముందుకు రావడంతో పాఠశాల అభివృద్ధికి దోహదం అవుతోంది. ఎంఈఓ - 1 రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించగా పాఠశాల సిబ్బంది, వల్లమాల గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. డైనింగ్ హాల్ నిర్మాణ వ్యయం సుమారు 1,48,000 లక్షలు రూపాయిలు దాతలు ఇవ్వడంతో ఈ సాయం వల్ల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శుభ్రమైన, సౌకర్యవంతమైన భోజన వసతి అందుబాటులోకి రానుంది. పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలకు నిర్వాహకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు...

## ఘనంగా సాయిబాబా శతజయంతి వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పుట్టపర్తి శ్రీసత్యసాయి బాబా 100వ జన్మదిన శతజయంతి సందర్భంగా ఆదివారం వైభవంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలతో వేడుకలకు శ్రీకారం చుట్టగా ప్రాంతాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపాయి. ఎంపీడీవో వెంకటరత్నమ్మ, తహసిల్దార్ శ్రీదేవి, ఎంఈఓ - 1 రవీంద్రనాథ్ ఎంఈఓ - 2 ముని సుబ్రహ్మణ్యం, ఆధ్వర్యంలో జరిగిన శతజయంతి సందర్భంగా సామూహిక అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయిబాబా సేవా సిద్ధాంతాలను గుర్తు చేస్తూ అధికారులు, పెద్దలు మాట్లాడుతూ..ఆయన బోధించిన మానవత, ప్రేమ, కరుణ విలువలను ప్రతి కుటుంబం ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు పుస్తకాలు, పండ్ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు...



# బెల్ట్ షాపుల బాహాట దందా.. పల్లె రాత్రి రగడ..

- అధికారులు వస్తే దాచేస్తారు వెళ్లగానే డబుల్ స్పీడ్‌లో అమ్మకాలు
- బెల్ట్ షాపుల మత్తులో పల్లె రాత్రులు అల్లకల్లోలం
- బెల్ట్ షాపులు మూసేంత వరకూ నిద్ర లేదు..పల్లె ప్రజల ఆవేదన గట్టిగా వినిపిస్తోంది
- అధికారుల చెక్‌కు ముందు డ్రామాలు..తరువాత మద్యం అమ్మకాలు డబుల్ స్పీడ్
- సమాజాన్ని చీల్చేస్తున్న బెల్ట్ షాపులు, కూలీల జీతం బాటిల్‌లోనే కరుగుతోంది
- దొరవారిసత్రం పల్లెల్లో మద్యం మయం..బెల్ట్ షాపుల పై చర్యలు ఎక్కడ?
- ప్రజాభూమి ప్రతినిధి - కోకొళ్ళ.సురేష్ దొరవారిసత్రం ప్రత్యేక కథనం

పల్లెటూర్లలో బెల్ట్ షాపుల రాజ్యం విస్తరించిపోతున్నది. నవంబర్ 2న ఈ విషయం మీద ప్రజాభూమిలో కథనం వచ్చినా..అధికారులు కళ్లుమెదపలేదు. చర్యలు ఏమీ లేవు. ఇంతలో బెల్ట్ షాప్ రాక్షసం మరింత పెరిగి పల్లెల్లో మద్యం మోత కరువయింది. రాత్రి 10 అయ్యాక పల్లె వీధుల్లో శాంతి కాదు, షాప్ తెరిచి ఉందా..అనే చర్చే ఎక్కువగా వినిపిస్తోంది. ఊరు మద్యం మయం అయ్యిపోయింది. ఎవరూ వినడం లేదు అని గ్రామస్థుల మాటలో వినిపిస్తుంది.

ప్రజాభూమి ప్రతినిధి -తిరుపతి

తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలంలోని పలు గ్రామాల్లో బెల్ట్ షాపులు అడ్డుకట్ట లేకుండా దుమ్మురేపుతున్నాయి. పగటిపూట మూసుకున్నట్టు రాత్రికి మాత్రం క్షణాల్లో తెరుచుకుంటున్నాయి. అధికారులు వచ్చారన్న సమాచారం పెడితే..వెంటనే బాటిళ్లు దాచేయడం. మూడు నిమిషాల్లో బిల్డింగ్ ఖాళీ ఇక్కడేమీ లేదు సార్ అంటూ డ్రామా చేస్తారు. అధికారుల బృందం వెళ్లగానే..మళ్లీ అదే స్పీడ్‌లో అమ్మకాలు ముందు కంటే రెట్టింపు రేటుతో మద్యం విక్రయం చేస్తారు. దొరకడం కష్టం..కొంచెం ఎక్కువే పడుతుంది. అంటూ యువతను బెంబేలెత్తింస్తోంది.

**ఇది గ్రామాల్లో ఇప్పుడు బహిరంగ రహస్యం**

గ్రామాల్లో మద్యం అందుబాటు ఎక్కువగా ఉండటంతో యువకులు అర్ధరాత్రి వరకూ అల్లరి చేస్తున్నారు. మధ్య వీధుల్లో గొడవలు, తాగుబోతుల అరుపులతో వాతావరణం కల్లోలం మహిళలు రాత్రి 7 తర్వాత బయటకీ రావడానికి భయపడే స్థితి అసభ్య ప్రవర్తన, బెదిరింపులు రోజువారీ ఆగడాలు ఎక్కువవుతుంది. మా పిల్లలు స్కూల్‌కి వెళ్లాల్సిన దారే రాత్రిళ్లు మద్యం కేంద్రంగా మారింది..అని మహిళలు విరుచుకుపడుతున్నారు.

**కష్టపడి సంపాదించిన డబ్బంతా బాటిల్‌కి..**

రోజు వారీ కూలీలు, రైతులు కష్టపడి సంపాదించిన డబ్బు బెల్ట్ షాపుల్లో కరుగుతోంది. ఇంట్లో పిల్లలకు పాలు లేకున్నా..భార్యకు కూరగాయలు కొనలేకున్నా ఓడిపోయేది మాత్రం కుటుంబమే. మా వాళ్లంతా బాటిల్ కోసం సంపాదిస్తున్నారు. కుటుంబం నాశనం అవుతోంది అని పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నవంబర్ 2 కథనంకి స్పందనే లేదు..**

నవంబర్ 2న దీని పై కథనం ప్రచురితమైంది. గ్రామాల ఆవేదన, మద్యం దందా ఎలా




సాగుతోందో పూర్తిగా తెలియజేశారు. కానీ.. పోలీసులు స్పందించలేదు రెవెన్యూ శాఖ పరిశీలించలేదు. మద్యం వ్యాపారులు భయం పడలేదు అందుకే ఇప్పుడు పరిస్థితి మరింత దిగజారిపోయింది.

**గ్రామస్థుల డిమాండ్ ఇలా..**

ఒక్క సారి చెక్ చేసి వెళ్లిపోవడం సరి కాదు రాత్రి పూట కూడా పోలీసులు రౌండ్స్ వేయాలి. బెల్ట్ షాపులు మూయించే వరకు పర్యవేక్షణ ఆగరాదు. అని అంటున్నారు. మా పిల్లల భవిష్యత్తు మేం రిస్క్ చెయ్యలేం. అని మహిళలు ఒక్కటే అంటున్నారు. దొరవారిసత్రం పాలకులు కళ్ళు తెరవాలి. అని లేని పక్షంలో పల్లెల్లో శాంతి దొరకదు. అని స్పష్టం చేస్తున్నారు.

**కఠిన చర్యలే దారి.. లేకపోతే పల్లె జీవనం నాశనం**

గ్రామాల్లో బెల్ట్ షాపులను కట్టడి చేయకపోతే కుటుంబాలు చీలిపోతాయి పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది, పల్లె వాతావరణం చెడిపోతుంది, మద్యం వ్యసనం మరింత అనేక సమస్యలు తెస్తుంది, అధికారులు తనిఖీలు చేస్తున్నాం, అని చెప్పడం సరిపోదు. అమలు కావాలి. స్థానిక ప్రజలు కోరుతున్నారు...

# లేబర్ కోడ్‌ల ఆర్డినెన్స్‌ను ఉపసంహరించాలి

### ఏఐటీయూసీ తీర్మానం - 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను విజయవంతం చేయండి

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు






తిరుపతి బైరాగిపట్టెడలో ఎస్టీయూ కార్యాలయంలో జరిగిన ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశంలో లేబర్ కోడ్‌ల ఆర్డినెన్స్‌ను వెంటనే ఉపసంహరించాలని తీర్మానించారు. ఈ సమావేశాన్ని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వెంకటసుబ్బయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తున్నాయని మోడీ ప్రభుత్వ అధికార అహంకారాన్ని కార్మిక వర్గ ఐక్యతతో తలదన్నాలని పిలుపునిచ్చారు. బిహార్‌లో నితీష్ కుమార్ ప్రభుత్వంతో కోడ్‌లను అమల్లోకి తెప్పించే కుట్రను ఖండించారు. కార్మిక, రైతు, ప్రజా సంఘాలు కలిసి దేశ వ్యాప్తంగా ఈ నెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టాలని నిర్ణయించగా తిరుపతి ధర్నాను భారీగా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ..వచ్చే ఏడాది ఏప్రిల్‌లో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలకు జిల్లా సిద్ధం కావాలని సూచించారు. కౌన్సిల్ సమావేశంలో అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కే.రాధాకృష్ణ, జిల్లా నాయకులు నాగసుబ్బారెడ్డి, రవి, శ్రీరాములు, రాజా, శివకుమార్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు...

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి - నెల్లూరు టౌన్

దేశి రెడ్డి భాస్కర్ రెడ్డి, విజేత,ల కుమారుడు నిఖిల్ రెడ్డి వివాహం నెల్లూరు వి.పి.ఆర్ కన్వెన్షన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను శోభాయమానం చేశారు. ఈ సందర్భంగా వివాహ వేడుకకు విచ్చేసిన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, నూతన వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో సాగాలని ఆకాంక్షించారు. వివాహ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య వైభవంగా జరిగింది...

## భారత రాజ్యాంగ దినోత్సవ రాష్ట్ర స్థాయి భారీ బహిరంగ సభ



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలంలో ఆదివారం సాయంత్రం జరిగిన రాజ్యాంగ దినోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి బహిరంగ సభను ప్రారంభిస్తున్న కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్, రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్, ఎస్సీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కవి, గాయకుడు రాజేష్, అశోక్ బాబు, దాసరి.చెన్నకేశవులు, స్వర్ణ వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు...

## బూదవాడ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



ప్రజాభూమి ప్రతినిధి - మర్రిపాడు

నేషనల్ హైవే - 565 పై బూదవాడ గ్రామం సమీపంలో జరిగిన హిట్ అండ్ రన్ రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. మర్రిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనలో తెలియని వాహనం ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని 108 అంబులెన్స్ ద్వారా ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రమాద స్థలంలో మృతుడి వద్ద ఏవిధమైన వ్యక్తిగత వస్తువులు లేదా గుర్తింపు వివరాలు లభించకపోవడంతో పోలీసులు ఆయనను గుర్తించడానికి ప్రజలకు సహాయం కోరుతున్నారు. మృతుడి వయస్సు సుమారు 30 - 50 సంవత్సరాల మధ్య ఉండి ఎత్తు 5 అడుగులు 8 అంగుళాలు, శరీర నిర్మాణం మధ్యస్థగా ఉండే వ్యక్తి. ప్రమాద సమయంలో ఆయన నేవీ బ్లూ రంగులో రిబాక్ కంపెనీ షార్ట్ ధరించి ఉన్నట్లు సమాచారం. అలాగే కుడి చేతి పై భాగంలో నల్ల టాటూ గుర్తు మరియు ఎడమ చేతి ముందుభాగంలో స్వీయగాయాల మచ్చలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన పై ఐపీసీ సెక్షన్ 304.ఎ. నిర్లక్ష్యంగా వ్యవహరించి మరణానికి కారణం కావడం కింద కేసు నమోదు చేసి మర్రిపాడు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి సాక్షులుగా ఉన్నవారు, డాష్‌క్యామ్ ఫుటేజ్ కలిగినవారు లేదా వాహనం వివరాలు తెలిసినవారు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇవ్వవలసిన ఫోన్ నంబర్లు: 100, 112, 9440627746 - ఉదయగిరి పోలీస్ స్టేషన్, మృతుడి వివరాలు తెలిసిన వారు లేదా కుటుంబ సభ్యులు కనిపించకుండా పోయిన వారిని వెతుకుతున్న వారు వెంటనే పోలీసులను సంప్రదించాలని అధికారులు కోరారు...

# 25వ తేదీ పంచమీ తీర్థానికి పటిష్ట ఏర్పాట్లు

**తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన నవంబరు 25వ తేదీ మంగళవారం జరుగనున్న పంచమీ తీర్థానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం టిటిడి పటిష్ట ఏర్పాట్లు చేపట్టింది.**

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి– తిరుపతి.

**ఇంజినీరింగ్**

పంచమీ తీర్థం నిర్వహణకు అవసరమైన క్యూలైన్లు, బ్యారీకేడ్లు, పద్మపుష్కరిణిలోనికి ప్రవేశ, నిష్క్రమణ గేట్లు, సూచిక బోర్డులు తదితర ఇంజినీరింగ్ పనులు పూర్తయ్యాయి.

**భద్రత**

తిరుచానూరుకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం టిటిడి భద్రత, నిఘా విభాగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా టిటిడి భద్రతా సిబ్బంది 600 మంది, స్కౌట్స్ అండ్ గైడ్స్ 200, ఎన్.సి.సి.విద్యార్థులు 200, శ్రీవారి సేవకులు 900, పోలీస్ సిబ్బంది 1600 మందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టింది.









**అన్నప్రసాదం కౌంటర్లు**

భక్తుల సౌకర్యార్థం దాదాపు 150 అన్నప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేశారు. తోళ్ళప్ప గార్డన్స్‌లో 50, ఎస్వీ హైస్కూల్ వద్ద -15, శ్రీ అయ్యప్పస్వామివారి (నవజీవన్ ఆసుపత్రి)ఆలయం వద్ద - 45, పూడి ఏరియాలో - 25., గేట్ - 4లో ఎమర్జెన్సీ - 15 అన్నప్రసాదం కౌంటర్లలో పంపిణీ చేస్తారు. అదేవిధంగా క్యూలైన్లలోని భక్తులకు అవసరమైన త్రాగునీరు, అల్పాహారం, అన్నప్రసాదాలు, మజ్జిగ పంపిణీ చేస్తారు.

**మరుగుదొడ్లు**

ఇందులో భాగంగా 284 శాశ్వత, తాత్కాలికం, మొబైల్ మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. ఇందుకు అవసరమైన అదనపు పారిశుధ్య సిబ్బందిని నియమించారు.

**సూచిక బోర్డులు -**

అమ్మవారి దర్శన సమయం, అన్నప్రసాదాలు, మరుగుదొడ్లు, పార్కింగ్ తదితర ప్రాంతాలను భక్తులు సులభంగా గుర్తించేందుకు వీలుగా వివిధ ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు.

**వైద్యం -**

వైద్య, పారా మెడికల్ సిబ్బంది, 3 ప్రాంతాలలో ప్రథమచికిత్స కేంద్రాలు, 5 అంబులెన్స్‌లు, అవసరమైన మందులను అందుబాటులో ఉంచారు. స్విమ్స్, రుయా ఆసుపత్రులకు చెందిన వైద్యులు, ఆయుర్వేద వైద్యులు భక్తులకు సేవలందిస్తారు. అదేవిధంగా ఫైర్, జాతీయ విపత్తు నివారణ సిబ్బందిని అందుబాటులో ఉంచారు.

**పార్కింగ్**

పంచమి తీర్థానికి విచ్చేసే భక్తులకు శిల్పారామం, తనపల్లి క్రాస్, మార్కెట్‌యార్డు, రామానాయుడు కల్యాణ మండపం, పూడి జంక్షన్, తిరుచానూరు దళిత వాడ వద్ద పార్కింగ్ ఏర్పాటు చేశారు. ప్రముఖులకు తిరుచానూరు పంచాయతీ కార్యాలయం ఎదురుగా పార్కింగ్ ఏర్పాటు చేశారు.

**63 ఎల్ ఈ డీ స్క్రీన్ లు ఏర్పాటు**

శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు వీలుగా తిరుచానూరు, తిరుపతి పరిసర ప్రాంతాలతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి ఆలయాల్లో ఇప్పటికే 25 ఎల్ ఈ డీ స్క్రీన్ లు ఏర్పాటు చేయగా, పంచమీ తీర్థం రోజున హోల్డింగ్ పాయింట్లు వద్ద అదనంగా 34 స్క్రీన్ లు, పద్మసరోవరం వద్ద - 4 స్క్రీన్ లను ఏర్పాటు చేశారు.

**హోల్డింగ్ పాయింట్లు నుండి మాత్రమే వద్మసరోవరంకి :**

భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన హోల్డింగ్ పాయింట్లు నుండి తిరుచానూరు పద్మాసరోవరానికి చేరుకోవాల్సి ఉంటుంది. భక్తుల కోసం 1.జడ్పీ హైస్కూల్ 2. పూడి ఏరియా 3. నవజీవన్ ఆసుపత్రి సమీపంలో ఏర్పాటు చేసిన హోల్డింగ్ పాయింట్లు నుండి మాత్రమే భక్తులు పద్మసరోవరంకి చేరుకోవాల్సి ఉంటుంది.

**శ్రీవారి సేవకులు**

పంచమి తీర్థంలో భక్తులకు సేవలందించేందుకు దాదాపు 900 మంది శ్రీవారి సేవకులు టిటిడిలోని వివిధ విభాగాలలో సేవలందిస్తారు.

**ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం**

శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పంచమీ తీర్థం కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందిస్తారు. పద్మపుష్కరిణిలో మధ్యాహ్నం 12.10 గంటలకు కుంభలగ్నంలో చక్రస్నానం కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. పంచమీ తీర్థం ప్రభావం రోజంతా ఉంటుందని, భక్తులు సంయమనంతో వ్యవహరించి పుణ్యస్నానాలు ఆచరించాలని టిటిడి విజ్ఞప్తి చేస్తుంది.

# ఓజిలి తెలుగు తమ్ముళ్లలో విభేధాలు.. సమన్వయం ఎక్కడ...?

**● మండల అధ్యక్షుడు పిలుపుని పట్టించుకోని రెడ్ల వర్గం ● టిడిపిలో పెరుగుతున్న అసంతృప్తి**

**● వెళ్లాల్సిన చోట రెడ్లు రాకపోవడంతో మండలంలో రెండు వర్గాల మధ్య సమన్వయ లోపం**

ప్రజా భూమి ప్రతినిధి – ఓజిలి :

ఓజిలి మండలంలో తెలుగు తమ్ముళ్ల మధ్య సమన్వయం లోపం బహిర్గతమైంది. రెడ్డి వర్గం నాయుడు వర్గం రెండు సంక్షిప్త గుంపులుగా మారి ఒకరు మరొకరు విమర్శించుకునే పరిస్థితి ఏర్పడిందని పలు పంచాయతీల నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలకు వెళ్తే%ొ% శనివారం ఓజిలి టిడిపి కార్యాలయంలో మండల అనుబంధ సంఘాల నూతన కమిటీలను ఏర్పాటు చేయుటకు మండల అధ్యక్షుడు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు కీలక సమావేశం ఏర్పాటు చేశారు. మండల స్థాయి కమిటీలు, అనుబంధ సంఘాల పూర్వపు బాధ్యతలపై చర్చించేందుకు ఈ సమావేశం పెట్టగా%ొ% అరాకొర రెడ్లు మాత్రమే హాజరయ్యారు. గతంలో మండల స్థాయిలో కీలక నాయకత్వం వహించిన రెడ్లు మాత్రం అందులో కనిపించలేదు. ఈ పరిస్థితి వల్ల తెలుగు తమ్ముళ్లలో తీవ్ర మనోవేదన నెలకొంది. ఇలా రాకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రెడ్డి వర్గం పూర్తిగా దూరం కావచ్చు%ొ% అది జరిగితే టిడిపి వేసవిలో మంచం కట్టుకోవాల్సిందే అని గ్రామ స్థాయి కార్యర్తలు వాపోతున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, జిల్లా బీసీ నాయకుడు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, కురుగొండ పి.ఎస్.సి.ఎస్. అధ్యక్షుడు డాక్టర్ దారా అంకయ్య, జిల్లా మైనారిటీ నాయకుడు షేక్ ఖలీల్ ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇతర నాయకులు పాల్గొన్నారు

**రెండు వర్గాలుగా విడిపోయిన తెలుగు తమ్ముళ్లు...**

ఓజిలి మండలంలో కొంతకాలంగా రెడ్డి వర్గం నాయుడు వర్గం రెండు వైపులుగా స్పష్టంగా



విడిపోయినట్లు పార్టీ అనుచరులు చెబుతున్నారు. విభేధాలు పక్కనపెడితే, కనీసం కమిటీ ఎంపిక సమావేశానికి కూడా రావడంలో నిర్లక్ష్యం చూపడం మండల టిడిపిలో ఆవేశాలు రేకెత్తిస్తోంది. ఈ సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు విజయ్ కుమార్ మాట్లాడుతూ అందరి టిడిపి మండల అందరి అభిప్రాయాలను సేకరించి నూతన అనుబంధ సంఘాల కమిటీలను ఏర్పాటు చేస్తాం. అభ్యంతరాలు ఉంటే ఇప్పుడే చెప్పాలి. కమిటీలు పార్టీ అభివృద్ధి కోసం యాక్టివ్‌గా పనిచేయాలి అని సూచించారు.

**ఓజిలి టిడిపికి ప్రమాద ఘంటికలు?**

ఈ విభేధాలు కొనసాగితే ఓజిలి మండలంలో టిడిపి బలహీనపడే ప్రమాదం ఉందని అడుగడుగునా చర్చ జరుగుతోంది. నియోజకవర్గ నాయకత్వం వెంటనే జోక్యం చేసుకుని, రెండు వర్గాలను దగ్గర చేసుకోకపోతే పార్టీకి ఒత్తిడి తప్పదు అని గ్రామస్థాయి నాయకులు హెచ్చరిస్తున్నారు.

## మెహరా అనాధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు



తిరుపతి జిల్లా చిట్టమూరు మండలంలోని మొలకలపూడి గ్రామంలో ఉన్న మెహర అనాధ ఆశ్రమంలో నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య ఆధ్వర్యంలో డాక్టర్.నీలిమ ప్రియదర్శిని పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మెహర అనాధ ఆశ్రమంలో సుమారు 50 మందికి వైద్య పరీక్షలూ నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య మాట్లాడుతూ..మెహర అనాధ ఆశ్రమంలో ఉన్నవారందరూ మానసిక వికలాంగులు వారికి ఆరోగ్యం పై ఎటువంటి అవగాహన ఉండదని వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దీనికి పూర్తిగా సహకరించిన డాక్టర్ నీలిమా ప్రియదర్శినికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ నీలిమ మాట్లాడుతూ..ఇలాంటి వారికి సేవ చేయటం నాకు ఎంతో సంతోషం ఇచ్చిందని ఇలాంటి మంచి అవకాశం తనకు కలిగించిన రోటరీ క్లబ్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రస్తుతం ఇక్కడ వైద్య పరీక్షలు మాత్రమే చేస్తూ ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పెద్ద సమస్యలున్నా.. మా క్లినిక్ తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేసి వారికి పూర్తిగా నయమయ్యేంత వరకు ఖర్చు మొత్తము ఆసుపత్రి భరిస్తుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమంలో మేము రోటరీ క్లబ్ వారికి నిరంతరం సహాయ సహకారాలు అందిస్తామని డాక్టర్.నీలిమ తెలియజేశారు. రోటరీ కోస్టల్ జోన్ అసిస్టెంట్ గవర్నర్ వాసు గౌడ్ మాట్లాడుతూ..ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కలిగినందుకు రోటరీ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మూడు జిల్లాల్లో నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రత్యేక స్థానం తెచ్చుకుందని తెలిపారు. ప్రతి కార్యక్రమంలోనూ రోటరీ క్లబ్ సభ్యులందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేస్తున్నారని అలాగే మరింత కృషి చేసి రాష్ట్రస్థాయిలో మంచి పేరు వచ్చే విధంగా కార్యక్రమాలు చేస్తారని నాయుడుపేట రోటరీ క్లబ్ వారిని కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ నాగురయ్య, సెక్రటరీ బట్టా.సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్, రామమోహన్, హరిబాబు, శంకర్ లాల్, కె.వి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు...

## వాకాడులో ఘనంగా పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, టిడిపి నాయకులు, మాజీ ఏఎంసీ చైర్మన్, ఎన్.ఎం.యు.ఏ అధ్యక్షులు పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్.ఎం.యు.ఏ యూనియన్ వారు ఘనంగా మనోజ్ కుమార్ రెడ్డికి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ వాకాడు డిపో అధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ..ప్రజల కోసం నిరంతర



శ్రమించే నాయకుడని ప్రజల హృదయాలను సేవతో గెలుచుకున్న ప్రజల మనిషికి, మా అధ్యక్షులు పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ.. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అని ఆయన అన్నారు. డిపో కార్యదర్శి సంపత్ మాట్లాడుతూ..వాకాడు ప్రాంత అభివృద్ధి పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న నాయకుడని సాధారణ ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించే యువ నాయకుడు, మా ఎన్.ఎం.యు.ఏ అధ్యక్షులు పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ వాకాడు డిపో అధ్యక్షులు ప్రశాంత్, కార్యదర్శి సంపత్, సిసిఎస్ డెలిగేట్ భాస్కర్, కమిటీ సభ్యులు మునిస్వామి, అనిల్, పురుషోత్తం, ప్రభాకర్, భాస్కర్, కృష్ణ, మరియు కమిటీ సభ్యులు ఆయన స్వగ్రామంకు వెళ్లి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ అధ్యక్షులుగా నేనుండటం ఎంతో సంతోషమని ప్రతి కార్మికుడికి నా వంతు సహాయం చేస్తానని మన అందరం కలిసి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ బలపరచుకుంటామని అని ఆయన అన్నారు. నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు అని అన్నారు...

# అన్నమయ్య కీర్తనలతో అలరించిన భక్తి గానామృతం

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు



తిరుపతి జిల్లా తిరుచానూరులోని శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల సందర్భంగా శిల్పారామం, తిరుపతిలో భక్తి వాతావరణం మరింత ముద్ర వేసింది. సంప్రదాయ భక్తి సాహిత్యాన్ని మరింత దగ్గర చేసేందుకు అన్నమాచార్య కళా కార్యక్రమాల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం విశిష్టమైన భక్తి సంగీత కార్యక్రమాలు సమర్పించబడ్డాయి. శిల్పా రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై సంగీతసుధలతో కళాకారులు భక్తుల్ని మంత్ర ముగ్ధలను చేశారు. సాయంత్రం 6:30 గంటలకు మొదలైన కార్యక్రమంలో యస్.సుగుణమ్మ బృందం తమ మధురమైన గానంతో ప్రారంభం నుంచే శ్రోతలను ఆకట్టుకుంది. 'అన్నమయ్య' కీర్తనలను స్వచ్ఛమైన శైలిలో అందిస్తూ ఆధ్యాత్మిక వాతావరణం అలుముకునేలా చేసింది. ఒక్క గంటపాటు సాగిన ఈ కార్యక్రమంలో ప్రేక్షకులు ప్రతి పాటకు చప్పట్లు కొడుతూ స్పందించారు. 7:30 గంటలకు హైదరాబాద్‌కు చెందిన కే.వెంకటేశ్వర్లు బృందం వేదిక పైకి వచ్చి తమ ప్రత్యేక భక్తి సంగీత కార్యక్రమాన్ని ప్రారంభించింది. శారదా సాగి..గాన నైపుణ్యంతో వెంకటేశ్వర్లు బృందం అందించిన కీర్తనలు భక్తులను మరింత భక్తిరసంలో ముంచెత్తాయి. సాహిత్యం, స్వరం, లయల సమన్వయంలో సాగిన ఈ సంగీత ప్రయాణం ప్రేక్షకులను మైమరపించింది. ఈ రెండు కార్యక్రమాలకు హాజరైన భక్తులు, సంగీతాభిమానులు ఘనంగా చప్పట్లతో స్పందించారు. శిల్పారామం అంతా భక్తిరస గానామృతంతో మార్మోగిపోయింది. ఈ కార్యక్రమాలకు పరిపాలన అధికారి సుధాకర్, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ వెంకటేశ్వర రెడ్డి, ఫీల్డ్ సూపర్వైజర్‌లు సూర్య తేజా, పప్పి తదితరులు హాజరయ్యారు. తిరుచానూరులో జరుగుతున్న కార్తీక బ్రహ్మోత్సవాల సాంస్కృతిక విశిష్టతకు ఈ సంగీత కార్యక్రమాలు మరొక మణిహారంగా నిలిచాయి...

## విజయపురం మండలం టిడిపి నాయకులు మురళీమోహన్ ఘనసత్కారం

ప్రజాభూమి ప్రతినిధి –విజయపురం



ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి, పరిశ్రమల అభివృద్ధి కమిటీ సభ్యులుగా నియమితులైన ఎన్.మురళీమోహన్ చినబాబు ను విజయపురం మండలం సురికాపురం టిడిపి నాయకులు ఆదివారం తిరుపతిలో ఘనంగా సత్కరించారు. చినబాబు నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో,టిడిపి నాయకులు గజేంద్ర నాయుడు, సర్పంచ్ శేఖర్, బాలాజీ, సుధా నాయుడు కలిసి సన్మానించడం జరిగింది

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నలపరెడ్డి వినోద్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – కోట



ఉమ్మడి నెల్లూరు జిల్లా కోట గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ విలేకరి పురిణి మురళి, సుజాత, దంపతుల కనిష్ట కుమార్తె జాహ్నవి లక్ష్మి, సాఫ్ట్వేర్ ఇంజనీర్, దిలీప్ కుమార్, సాఫ్ట్వేర్ ఇంజనీర్,ల వివాహం నెల్లూరు కె.వి.ఆర్ పెట్రోల్ బంక్ వద్దగల స్వర్ణ వేదిక కళ్యాణ మండపంలో వివాహం జరిగింది. ఈ సందర్భంగా కోట మాజీ ఎంపీపీ, సీనియర్ టిడిపి నాయకులు నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు కోట వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ మాజీ చైర్మన్ ఆర్యవైశ్య సంఘం నాయకులు గునుపూడి నందకుమార్, కోట గ్రామ ఉప సర్పంచ్ గాది.విజయ్ భాస్కర్, నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు..

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ముఖ్యమంత్రి సహాయ నిధి రు. 6 లక్షల మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

ప్రజాభూమి ప్రతినిధి – నగరి



మున్సిపాలిటీ పరిధిలోని నెత్తం కండ్రికకు చెందిన గంగాధర్ బాబుకు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ముఖ్యమంత్రి సహాయ నిధి రు. 6 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ రెఫరల్ తో అప్లై చేసిన 24 గంటల్లో ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యాలయం మంజూరు చేసింది.చెన్నైలో ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న ఆయనకు ఈ ఆరు లక్షలను నేరుగా వైద్యశాలకు అందేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకున్నారు.వారి కుటుంబ సభ్యులు ఆపదలో ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పెంచలకోనలో ఆది లక్ష్మమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన

ప్రజాభూమి ప్రతినిధి – రాపూరు



నెల్లూరు జిల్లా రాపూరు మండలం నందు ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన పెంచలకోనలో ఆదిలక్ష్మి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన లో మంత్రి ఆనం, రామనారాయణరెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల.రామకృష్ణ ఆలయ మాజీ చైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, రాపూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీని ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ గా మార్చేందుకు కృషి చేస్తామని దేవాదయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు, శ్రీశ్రీ ఆదిలక్ష్మి అమ్మవారు టెంపుల్ పునర్ నిర్మాణము ముఖ్య కారకులు పెంచలకోన దేవస్థానం మాజీ చైర్మన్ తిరుపాల్ రెడ్డి అని తెలియజేశారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ..రాబోయే రోజుల్లో కూడా శ్రీపెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాపూర్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్ను అశోక్ రెడ్డి, ఆలయ డీసీ, మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు...

## భరత్ నాట్య ప్రదర్శనతో అలరించిన చిన్నారులు భక్తులకు విశేషంగా ఆకట్టుకున్నాయి

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు



తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం సూర్యప్రభ వాహన సేవలో టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో తిరుచానూరుకు చెందిన శ్రీ శివ శాంభవి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నాట్య చారిని శశికళ విజయ్ గురువుగారి ఆధ్వర్యంలో అమ్మవారి బ్రహ్మోత్సవాలు భాగంగా ఆదివారం ఉదయం సూర్యప్రభ వాహన సేవలో సంస్కృతి కార్యక్రమంలో శివ శాంభవి అకాడమీలోని చిన్నారులు తమ భరతనాట్యంతో భక్తులకు కనువిందు చేశారు శంభో శివ శంభో స్వయంభు భరత వేదముగా భావంలోని బాహ్యమునందున తదితర నృత్యాలకు చిన్నారులు పల్లవి గీతాంజలి అనిషిత హేమ శ్రీ హర్షవర్ధన్ మోక్ష వారి నృత్యాలకు ప్రదర్శన భక్తులను ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో అకాడమీ గురువులు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు...



# వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ షఫీకి ఘన సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



శ్రీకాళహస్తి పి ఆర్ గెస్ట్ హౌస్‌లో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో నూతన వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్గా నియమితులైన మహమ్మద్ షఫీకి ఘనంగా శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం స్వీట్లు తినిపిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ముస్లిం సోదరులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రాంతంలో ముస్లింలకు ఇంతటి ప్రత్యేక స్థానం కల్పించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పట్ల కృతజ్ఞతలు తెలిపారు. మైనారిటీలకు ఎల్లప్పుడూ అండగా నిలిచే నాయకత్వం తమకు ధైర్యం, భరోసా ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ, టౌన్ బ్యాంక్ చైర్మన్ ఖాదర్ భాష, ఖలీల్ భాషా, జహీర్ అహ్మద్, మీర్జా, సి ఎస్ మస్తాన్, ఐ టిడిపి ఖాదర్, షఫీ, మహమ్మద్ రఫీ, అల్లబక్షు, సాజిద్, ఫుజైల్, సోహైల్, అఫ్రిది, ఫకృద్దీన్, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి.. నిత్య సేవా స్ఫూర్తి..



. శ్రీ సత్యసాయి చూపిన మార్గం యువత భవితకు వెలుగు పథం
. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు శ్రీ సత్యసాయి చూపిన మార్గం ముఖ్యం
. విద్యార్థులు విలువలతో కూడిన విద్యను సముపార్జించాలి
. అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు మార్గంలో పయనించాలి
– జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా అందించిన స్ఫూర్తి.. తరతరాలకు సేవా దీప్తి అని, ఆయన నడచిన మార్గం, ప్రేమ తత్వానికి, సేవా భావనకు వారధి అని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు ఆదివారం నగరంలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, వివిధ శాఖల అధికారులు, శ్రీ సత్యసాయి సేవా సమితుల సభ్యులు తదితరులతో కలిసి శ్రీ సత్యసాయిబాబా చిత్రపటానికి పూల మాలలు అలంకరించారు.



విశ్వశాంతి, సౌభాగ్యం, మానవాళి సుఖసంతోషాల కోసం పరితపించిన భగవాన్ సేవలను స్మరించుకున్నారు. శ్రీ సత్యసాయి సేవా సమితి సారథ్యంలోని ఆధ్యాత్మిక. సేవా, విద్యా విభాగాల ద్వారా అందిస్తున్న సేవలను విజయవాడ సమితి కన్వీనర్ ఎన్వీఎల్ నరసింహారావు వివరించారు. భజనల కార్యక్రమాల ఆధ్యాత్మిక పరిమళాలతో ప్రాంగణం శోభిల్లగా శ్రీ సత్యసాయి వాక్కులను వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వారి మార్గనిర్దేశనంతో శ్రీ సత్యసాయిబాబా శతజయంతిని పండగలా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఇదో గొప్ప కార్యక్రమమని.. సమాజంలోని సమస్యలను అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి శ్రీ సత్యసాయి గొప్ప ఆలోచనలు చేసి అందరికీ ఆదర్శవంతంగా నిలిచారన్నారు. ఆయన సేవా స్ఫూర్తి తరంగాలు నేడు లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయన్నారు. అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు అనే గొప్ప భావనలు ముఖ్యంగా ఈ తరానికి చాలా కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు విలువలను పెంపొందించుకుంటూ ముందడుగు వేయాలని.. శ్రీ సత్యసాయి వాక్కులను సమగ్ర అభివృద్ధికి మార్గాలుగా చేసుకోవాలన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు శ్రీ సత్యసాయి చూపిన విలువల మార్గం, ఆశయాలు, ఆదర్శాలు, ఆలోచనలు కీలకమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు సీహెచ్ సాయిగీత, ఝాన్సీ, విజయలక్ష్మి, తులసీరాం తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి రామానాయుడు పై దాడి సంఘటనపై సిఐడి విచారణ

**గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన కుట్ర.**
**అప్పట్లో గత కేసు నమోదు చేయని పోలీసులు...**
**నేడు కేసు నమోదు.. లోతుగా దర్యాప్తు.**



**ప్రజాభూమి,పాలకొల్లు.**

గత వైసిపి ప్రభుత్వ హయాంలో మంత్రి రామానాయుడు పై జరిగిన దాడి సంఘటనపై పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆదివారం సిఐడి బృందం విచారణ జరిపారు.రాజమండ్రి సిఐడి ఏ ఎస్ పి ఆస్మ ఫర్హీన్ నేతృత్వంలో జరిగిన ఈ విచారణలో సంఘటన జరిగిన ప్రాంతమైన టిడ్కో గృహాల కాలనీలో లబ్ధిదారులను, సాక్షులను విచారించారు. అప్పట్లో దాడిపై పాలకొల్లు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కేసు నమోదు చేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అప్పటి ఫిర్యాదును కేసుగా నమోదు చేశారు. ఈ కేసు కు సంబంధించి విచారణలో 2022 లో వైసీపీ ప్రభుత్వంలో పాలకొల్లు పట్టణ టిడ్కో గృహాల కాలనీ వద్ద జరిగిన గృహాల పంపిణీ కార్యక్రమ సభా వేదిక పైకి వైసీపీ నాయకుల పెద్దల కుట్రపూరిత పథకం ప్రకారం అధ్యక్షత వహించవలసిన అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న మంత్రి రామానాయుడు తో పాటు అప్పటి ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ తదితరులు వేదిక ఎక్కుతుండగా కిరాయి మూకలను స్టేజి పైకి ఎక్కించి రామానాయుడు ను హతమార్చాలని ఉద్దేశంతో దాడికి పాల్పడుతూ నైఫ్ కత్తి వంటివి సైతం ఉపయోగించారని, తీవ్ర పదజాలంతో దూషిస్తూ గింటేయడంతో కిందకు పడిపోయారని తెలిపినట్లు తెలిసింది. దాడికి పాల్పడిన వ్యక్తి నుంచి అప్పట్లో లైఫ్ కత్తిని స్వాధీనపరుచుకున్నారని తెలిపారు.ఈ ఘట్నపై అప్పట్లో తాడి శశిధర్ పాలకొల్లు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వైసీపీ నాయకులు ఒత్తిడితో పోలీసులు కేసు నమోదు చేయకు పోగా పట్టించుకోలేదని తెలిపారు తెలిపినట్లు సమాచారం. వైసిపి హయాంలో తెదేపా ఎమ్మెల్యేగా ఉన్న రామానాయుడు ఆ ప్రభుత్వ పనితీరుని ఎప్పటికప్పుడు ఎండగట్టేవారు. అసెంబ్లీలో అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి అవినీతిని, అరాచక పాలనను ప్రశ్నించేవారు. నిలదీసేవారు. ఈ నేపథ్యంలో ఆయనపై కక్ష పెంచుకున్న వైకాపా ప్రభుత్వం, ఇన్చార్జిగా ఉన్న మిథున్ రెడ్డి వంటి నాయకులు ఏ విధంగా రామానాయుడు తిరుగుతున్నారని, ఆయనను అణిచివేయాలని, అవమానపరచాలని అనునిత్యం ప్రయత్నించేవారని, అందులో భాగంగా ప్రోటోకాల్ కూడా పాటించకుండా ఇబ్బంది పెట్టేవారని,చివరకు హత్యాయత్న కుట్రకు పాల్పడి ఉంటారని విచారణలో కొందరు తెలిపినట్లు తెలిసింది. అందులో భాగంగానే పాలకొల్లు. ఇళ్ల కార్యక్రమానికి కూడా స్థానిక ఎమ్మెల్యే రామానాయుడుని పిలవకుండా ఉండటమే కాకుండా ఆయన వస్తే నిలువరించాలని నేతలు ప్రయత్నించారు. అంతేకాకుండా భౌతిక దాడికి పాల్పడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రామానాయుడు ఎమ్మెల్యేగా మూడోసారి గెలవడం, మంత్రి అవటం కూడా తెలిసిందే. తనకు జరిగిన అన్యాయాన్ని, తనపై జరిగిన దాడిని మంత్రి రామానాయుడు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కూటమి ప్రభుత్వంలో కేసు నమోదు చేసి నరసాపురం డి.ఎస్.పి శ్రీ వేద దర్యాప్తు జరిపారు.సిఐడి బృంద విచారణలో నరసాపురం డి.ఎస్.పి శ్రీ వేద, పాలకొల్లు పట్టణ సీఐ రజనీ కుమార్ తదితరులు ఉన్నారు.

## మ్యాచ్ లో కరుణ కుమారి చూపిన ప్రతిభ రాష్ట్రానికే గర్వకారణం

**కరుణ కుమారికి మనస్ఫూర్తిగా ప్రత్యేక అభినందనలు**
**మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**
**ప్రజాభూమి,అమరావతి**



అంధుల మహిళా టీ20 వరల్డ్ కప్‌లో భారత జట్టు గెలుపుపై రాష్ట్ర దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఫైనల్‌లో నేపాల్‌పై అద్భుత విజయం సాధించిన భారత జట్టుకు శుభాకాంక్షలు. జట్టు సభ్యుల సమిష్టి కృషి, అకుంఠిత దీక్ష, పట్టుదలతో విజయం సాధించారు.ఈ మ్యాచ్ లో 42 పరుగులతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన విశాఖలోని ప్రభుత్వ బాలికల అంధుల రెసిడెన్షియల్ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని పంగి కరుణ కుమారికి మనస్ఫూర్తిగా ప్రత్యేక అభినందనలు. కరుణ కుమారికి సహకరించిన పాఠశాల సిబ్బందికి అభినందనలు. కరుణ కుమారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున క్రికెట్లో ప్రత్యేక శిక్షణ ఇప్పించి అన్ని విధాల ప్రోత్సహించాం. ఈ మ్యాచ్ లో కరుణకుమారి చూపిన ప్రతిభ రాష్ట్రానికే గర్వకారణం. విభిన్న ప్రతిభావంతుల ప్రతిభను గుర్తించి వారికి అన్ని విధాల కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందనేదానికి ఇదే నిదర్శమని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## ఈ స్థానిక ఎన్నికల నుంచే మార్పు మొదలవ్వాలి

**దశాబ్దాల దోపిడీలకు చరమగీతం పాడాలి**
**అధికార పార్టీ దౌర్జన్యాలను అడ్డుకుని నిలబడతాం**
**బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాడతా**
**భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్**
**ప్రజాభూమి,గుంటూరు**



రాష్ట్రంలో ఉన్న దోపిడీ శక్తులను, రాష్ట్రానికి పట్టిన గ్రహణాలను వదిలించి, బహుజనులకు రాజ్యాధికారాన్ని అందించడమే తన లక్ష్యమని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. అఖిల భారత యాదవ మహాసంఘమ్ ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో ఆదివారం నిర్వహించిన యాదవ కార్తీక వన సమారాధన మహోత్సవంలో రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. బహుజనులకు రాజ్యాధికారం దక్కేంత వరకు పోరాడాలనేదే తన లక్ష్యమని స్పష్టం చేశారు. వాతావరణం అనుకూలించకపోయినా, భగవంతుడి ఆశీస్సులతో ఇక్కడకు చేరుకున్నానన్నారు. రాష్ట్రంలో అనేక కార్తీక వన సమారాధనలు జరుగుతున్నాయని, ఇప్పుడు యాదవ సంఘం నిర్వహిస్తున్న సమారాధనకు వెళితే ఒక వర్గం ముద్ర పడుతుందని చాలామంది అన్నారని పేర్కొన్నారు. అయితే అన్ని వర్గాలను కలుపుకొని పోవాలంటే సొంత వర్గానికి విలువ ఇవ్వకుండా అన్ని వర్గాలక ఎలా న్యాయం చేయగలనని సమాధానం ఇచ్చానని గుర్తు చేశారు. యాదవులకు సంబంధించిన కార్యక్రమం ఎక్కడ జరిగినా పాల్గొంటానని, దానివల్ల రాజకీయంగా నష్టం జరిగినా పట్టించుకోనని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీలు, యాదవులు, బహుజనులు, మహిళలు, యువతలో వస్తున్న చైతన్యం చూస్తుంటే రాష్ట్రాన్ని 79 ఏళ్లుగా పట్టి పీడిస్తున్న గ్రహణాన్ని వదిలించడానికి మొదలైన మహాయజ్ఞమని పేర్కొన్నారు. అన్ని వర్గాలు చైతన్యంతో మార్పు కోరుకుంటున్నారని, ఈ మార్పు కొనసాగితే దశాబ్దాల పోరాటాలు, ఉద్యమాలు, కలలు నెరవేరుతాయని, ఆ రోజు త్వరలోనే వస్తుందని ఉత్సాహపరిచారు. మన అభివృద్ధి, హక్కులు, అధికారం కోసం ఎంతోమంది పెద్దలు పోరాటం చేస్తున్నారని, అధికారంలో ఉన్నవారిపై ఉద్యమాలు చేస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉన్న 80– 85 శాతం మంది బహుజనులను ఓటు బ్యాంకు రాజకీయాలకు ఉపయోగించుకుంటూ, కేవలం ఉత్సవ విగ్రహాలలాంటి పదవులను ఎర వేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర సంపదను, వృత్తులను అందినకాడికి దోచుకుని, అన్ని వర్గాలను అణగదొక్కుతున్న వారిని ఎదుర్కొనే మార్పు మొదలవ్వాలనే ఆలోచనతోనే భారత చైతన్య యువజన పార్టీని స్థాపించుకున్నామని రామచంద్ర యాదవ్ వివరించారు. కేవలం ఎన్నికల కోసమో, పదవి కోసమో ఆలోచించలేదన్నారు. దాని కోసమే అయితే ఇన్ని అవమానాలు, కేసులు, అడ్డంకులు ఎదుర్కోవాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో దశాబ్దాలుగా బహుజన వర్గాలకు జరుగుతున్న అన్యాయంపై పోరాడేందుకే, మనం కోరుకుంటున్న అధికారాన్ని సాధించాలనే పోరాడుతున్నానని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ ప్రజా రాజకీయం కోసం దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాలను ఏకం చేసే దిశగా ప్రయాణం కొనసాగిస్తున్నామని తెలిపారు. బీసీలు, దళితులు, అన్ని వర్గాల కోసం రాజీలేని పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బహుజనులకు రాజ్యాధికారం వచ్చే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని, తన మార్గంలో వచ్చే ఎలాంటి అడ్డంకులు, కష్టాలనైనా ఎదుర్కొంటానని రామచంద్ర యాదవ్ నినదించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో రిజర్వుడ్ స్థానాలు మినహా అన్ని స్థానాల్లో బీసీలు ముందుకొచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు. మనమంతా ఐక్యంగా అడుగులు వేస్తే, మన విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని పేర్కొన్నారు. తప్పు చేసేవాడు భయపడాలి కానీ, అధికారాన్ని అడ్డుపెట్టుకుని భయపడాలే కానీ, సమాజం కోసం పోరాడే మనం భయపడనక్కర్లేదని, బీసీలు, బహుజనులందరికీ తాను అండగా నిలబడతానని రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. ఈ మార్పు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల నుంచే మొదలు కావాలని ఆకాంక్షించారు. యాదవ సమారాధన పేరయ్య అధ్యక్షతన నిర్వహించగా, బాలయ్య యాదవ్, తాళ్ల నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ యువతకు ఉచితంగా యూపీఎస్సి సివిల్స్ కోచింగ్

**దరఖాస్తు కి ఆఖరు తేది 26.11.2025**
**నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి**
**అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్, వి.ప్రసన్న వెంకటేష్**
**ప్రజాభూమి,అమరావతి:**



ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగ యువతకు యూపీఎస్సీ సివిల్స్ ఉచిత శిక్షణ ఇస్తున్నామని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఐఏఎస్ వి.ప్రసన్న వెంకటేష్ ఆదివారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని 340 మంది నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతకు యూపీఎస్సి సివిల్స్ ప్రిలిమినరీ ఎగ్జామ్ కి ఉచిత శిక్షణ ఇవ్వనున్నాం.విజయవాడ,విశాఖపట్నం, తిరుపతి డా.బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. 4 నెలల శిక్షణా కాలంలో (10.12.2025 నుంచి 10.04.2026 వరకు) అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తాం. ఈ నెల 13 నుంచి 26 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించబడతాయి. దరఖాస్తుకు మరో మూడు రోజులలే మిగిలి ఉన్నందున అభ్యర్థులు త్వరగా చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 30.11.2025 న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తాం. మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తాం. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి, మరిన్ని వివరాలకు https://apstudycircle.apcfss.in వెబ్ సైట్ ని సంప్రదించాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వి.ప్రసన్న వెంకటేష్ తెలిపారు.

## సత్యసాయి బాబా బోధనలు, సేవలు అనుసరణీయం..

**మంత్రి కొల్లు రవీంద్ర**
**నగరంలో ఘనంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి జిల్లా స్థాయి వేడుకలు**
**కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు తదితరులు..**
**ప్రజాభూమి,మచిలీపట్నం**



కారణజన్ముడు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనలు ప్రపంచానికే అనుసరణీయమని, ఆయన సమాజానికి చేసిన సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్న ఆదేశాల మేరకు నగరంలో ఈడేపల్లిలోని సత్యసాయి సేవా మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సత్యసాయి బాబా శత జయంతి జిల్లా స్థాయి వేడుకలను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు ముఖ్య అతిథిలుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సత్య సాయిబాబా చిత్రపటానికి పుష్పమాలలు సమర్పించారు. అనంతరం అతిథులు జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సత్యసాయి బాబా ప్రత్యక్ష దైవం అని పేర్కొంటూ, తన ఆధ్యాత్మిక బోధనలతో ప్రపంచానికి సత్య సందేశాన్ని అందించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. సాటి మనిషికి సేవ చేయడమే జీవిత పరమావధి అని చాటి చెప్పి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. నీటి ఒనరులు లేని అనంతపురం జిల్లాలో తాగునీటి వసతి కల్పించి ప్రజల దాహార్తిని తీర్చారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మచిలీపట్నం సాయి సేవా మందిరం సమాజానికి అనేక సేవలు అందిస్తోందని అభినందించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహించడం గొప్ప నిర్ణయం అని సంతోషం వ్యక్తం చేశారు. బాబా తన ఆధ్యాత్మిక బోధనల ద్వారా సమాజానికి శాంతి సందేశాన్ని అందించి ప్రపంచశాంతికి కృషి చేశారని కొనియాడారు. అనంతపురం జిల్లాలో సత్య సాయి బాబా ట్రస్టు ద్వారా సమాజానికి ఎన్నో గొప్ప సేవలు అందించి ఆదర్శంగా నిలిచారని, నేటి తరానికి అవి ఆదర్శనీయమన్నారు. మనిషి ఎంత సంపాదించిన ప్రశాంతత అనేది ఎంతో అవసరమని, అది సమాజ సేవ చేయడం ద్వారా సిద్ధిస్తుందని అన్నారు. మచిలీపట్నం సాయి సేవా సమితి ఎన్నో సేవలు అందించటం హర్షించదగ్గ విషయం అన్నారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మాట్లాడుతూ సత్యసాయి బాబా అంటే సాటి వారికి సేవ చేయడం అని చాటి చెప్పారని, విద్యకి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి విద్యను ప్రోత్సహించిన మహనీయుడని కొనియాడారు.కార్యక్రమంలో లహరి, వర్షిత, జాహ్నవి, హరిణి తదితర చిన్నారులు తమ నృత్య ప్రదర్శనలతో భక్తుల్లో ఆధ్యాత్మిక ఆనందాన్ని, మంత్రముగ్ధులను చేశారు. తొలుత కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి బృందం భజనలు, భక్తి కీర్తనలు గానం చేశారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి కన్వీనర్ పి ఆంజనేయులు బాబా జీవిత విశేషాలు, మచిలీపట్నం సేవా సమితి సమాజానికి అందిస్తున్న వివిధ సేవలను సభికులకు వివరించారు.

## డప్పు కళాకారుల మహాసభలను విజయవంతం చేయండి

**–కరపత్రాల విడుదల**
**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



శ్రీ సత్యసాయి జిల్లా డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 15వ తేదీన నిర్వహిస్తున్న డప్పు కళాకారుల సంఘం మహాసభలను జయప్రదం చేయాలని సంబంధిత ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ఆదివారం అందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అన్నమయ్య, జిల్లా కార్యదర్శి రమణ, జిల్లా కమిటీ సభ్యులు మారుతి మాట్లాడుతూ, 2012 సంవత్సరంలో డప్పు కళాకారులను గుర్తించాలని, డప్పు కళాకారులు అందరికీ పెన్షన్ ఇవ్వాలని ఉద్యమం ప్రారంభించడం జరిగిందన్నారు. 2013లో అప్పటి చంద్రబాబు తమ ఉద్యమాలకు స్పందించి రూ.3 వేల పెన్షన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం పెన్షన్ రూ.4 వేలకు పెంచడం జరిగిందన్నారు. అందరితో సమానంగా ఇస్తున్న పెన్షన్ రూ.4 వేల నుండి రూ.7 వేలకు పెంచాలని, కొత్త పెన్షన్లకు ఆన్ లైన్ సౌకర్యం కల్పించాలని, కొత్త గుర్తింపు కార్డులు వెంటనే ఇవ్వాలని, ఇళ్లు , ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరారు. అలాగే డప్పు కళాకారులకు రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఇవ్వాలని, ప్రమాద బీమా కల్పించాలని తదితర డిమాండ్లపై మహాసభలో తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు జిల్లాలోని డప్పు కళాకారులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాంజప్ప, మల్లయ్య, గంగమ్మ, చంద్రమ్మ, సరస్వతి, లక్ష్మీదేవి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్య సాయి శత జయంతి వేడుకలు

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం పట్టణంలోని పాండురంగనగర్ సత్య సాయి నిలయంలో భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పాల్గొని మాట్లాడారు. సత్యసాయి బాబా ప్రేమ, సేవ, నైతికత, ఆధ్యాత్మికతను భక్తులకు బోధించారని తెలిపారు. ఆయన ప్రారంభించిన సత్య సాయి బాలవికాస్ వంటి కార్యక్రమాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా అనేక మందికి సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. ఆధ్యాత్మిక బోధనలు, మహిమలు, ప్రపంచవ్యాప్త సేవా కార్యక్రమాల ద్వారా అసంఖ్యాక భక్తులను సంపాదించుకున్నారని కొనియాడారు. రాయలసీమలో కరువు ప్రాంతాలకు నీటి దాహార్తిని తీర్చిన ప్రేమమూర్తని, ప్రజలందరూ సత్యసాయి బాబా చూపిన మార్గంలో నడవాలని, శాంతి భావంతో మెలగాలని తెలియజేశారు. అనంతరం భక్తులందరికీ సత్య సాయి శత జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి బాబా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం కోసం సోమవారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ క్యాంప్ కార్యాలయం వద్ద ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు ప్రకటన చేశాయి. ఎమ్మెల్యే బాలకృష్ణ సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు హిందూపురం మండలం ప్రజా సమస్యలపై గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుందన్నారు. హిందూపురం మండలం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

## శుద్ధ జల ప్లాంట్ల ఏర్పాటుకు రూ.30 లక్షలు మంజూరు

**–స్వచ్ఛంద సంస్థకు చెక్కు అందజేత**
**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ఆరు ప్రాంతాల్లో శుద్ధ జల ప్లాంట్ల ఏర్పాటుకు శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ రూ.30 లక్షలు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ప్రజలందరికీ శుద్ధ జలాలు అందించాలన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే బాలకృష్ణ ఏపీ టెక్నాలజీస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ మేరకు సంబంధిత సంస్థ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ అసిస్ట్ ఎన్జీవో సంస్థ ప్రతినిధికి చెక్కును అందజేశారు. అసిస్టు సంస్థ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని ఆరు ప్రాంతాల్లో శుద్ధ జల ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. హిందూపురం పట్టణంలోని మోతుకపల్లి, ముద్దిరెడ్డిపల్లి, చౌడేశ్వరి కాలనీ, పట్టణంలోని రహమత్ పురంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో, చిలమత్తూరు మండల పరిధిలోని మదిరేపల్లి, హిందూపురం రూరల్ మండల పరిధిలోని అప్పులకుంట శుద్ధ చల ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శ్రమదానం

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం రూరల్ మండల పరిధిలోని సుబ్బిరెడ్డిపల్లిలో సప్తగిరి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా రెండవ రోజు ఆదివారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ –1 ఆధ్వర్యంలో పరిశుభ్రత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సప్తగిరి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.మంజునాథ్, కళాశాల ఏఓ బి.గంగిరెడ్డి మాట్లాడుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమల బెడద తగ్గుతుందని తెలిపారు. తద్వారా వ్యాధులు నుండి రక్షించుకోవచ్చని తెలియజేశారు. ఇందులో భాగంగా వాలంటీర్లు దేవాలయం పరిసరాలను శుభ్రం చేసి పిచ్చి మొక్కలు తొలగించారు. అదే విధంగా పాఠశాల ఆవరణ కూడా శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జి.ప్రకాష్, నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677